www.andhrajyothy.com srikakulam

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

శ్రీకాకుళం

16

ఆదివారం 20 ఆగస్టు 2017






- సీఎం చెప్పిన సమయానికి ప్రాజెక్టు పూర్తి
- ఇప్పటివరకు రూ.342 కోట్లు పరిహారం చెల్లించాం
- పనుల్లో వేగం పెంచడానికి నెలనెలా సమీక్షలు
- ప్రాజెక్టు పూర్తయితే జిల్లాకు బహుళ ప్రయోజనాలు
- నిర్వాసితులు సామరస్యంగా సహకరించాలి
- వంశధార ఇన్‌చార్జి ఎస్‌ఈ నాగేశ్వరరావు

జనవరికి.. వంశధార

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ



జిల్లా సమగ్రాభివృద్ధిలో వంశధార ప్రాజెక్టు కీలకం. బహుళార్థక సాధక ప్రాజెక్టుగా భావించి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోంది. సీఎం నిరంతర సమీక్షల ద్వారా సలహాలు, సూచనలు అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎన్ని అవాంతరాలు ఎదురైనా జనవరి నాటికి పనులు పూర్తిచేసి.. సాగునీటిని అందించాలన్న కృతనిశ్చయంతో ఉన్నట్టు వంశధార ఇన్‌చార్జి ఎస్‌ఈ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో వివిధ విషయాలను వెల్లడించారు.

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, శ్రీకాకుళం)

ప్రశ్న: 2018 జనవరి 5కి వంశధార పూర్తి చేయాలని సీఎం గడువు విధించారు కదా? సమయం సరిపోతుందా?

జ: సీఎం చంద్రబాబు ఇచ్చిన గడువులోగా వంశధార - మిగతా 14లో

ఎస్‌ఈ నాగేశ్వరరావు



కలెక్టర్ ధనుంజయరెడ్డి

వంశధారకు 2006లోనే భూసేకరణ

- యుద్ధప్రాతిపదికన ప్రాజెక్టు పూర్తిచేయాలన్నదే లక్ష్యం
- ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదు చేయలేదు
- నిర్వాసితులకు రూ. 306 కోట్లు చెల్లింపు
- మీడియా వాస్తవాల్ని గ్రహించాలి
- కలెక్టర్ ధనుంజయరెడ్డి

16లో



పోర్టు వద్దంటూ ఆర్డీవోకు వినతిపత్రం ఇస్తున్న సంతబొమ్మాళి మండల నేతలు (ఫైల్)

- భావనపాడు పోర్టు ఏర్పాటుపై మరోసారి వ్యతిరేకత
- హైకోర్టును ఆశ్రయించిన 160 మంది రైతులు
- ఇప్పటికే నాలుగు రిట్ పిటిషన్లు..
- అధికారుల్లో కలవరం



సీన్.. రిపీట్!

(టెక్కలి)

భావనపాడు పరిధిలో గ్రీన్‌ఫీల్డ్ పోర్టు నిర్మాణం వద్దంటూ రైతులు మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. గతంలో ఇక్కడ పోర్టు ఏర్పాటుకు 2,050 ఎకరాలు అవసరమని రెవెన్యూ అధికారులు గుర్తించి.. నోటిఫికేషన్ జారీచేశారు. పనులకు సంబంధించి అదానీ కంపెనీకి టెండర్లు ఖరారు చేశారు. రెవెన్యూ యంత్రాంగం నోటిఫికేషన్‌తో ఈ ప్రాంత భూముల క్రయవిక్రయాలు, ఇతర లావాదేవీలకు అవకాశం లేకపోయింది. ఇది ఈ ప్రాంత రైతులకు, - మిగతా 14లో

- 2015లో భావనపాడుకు చెందిన మత్స్యకారులు, రైతులు తెప్ప కామయ్య, గురుమూర్తి, సత్యం తదితరులు 372 మంది.. తమ భూముల్లో పోర్టు నిర్మించవద్దంటూ 34005/2015 నెంబర్ కింద రిట్‌పిటిషన్ దాఖలు చేశారు.
- తామాడపేట, కొమరల్తాడకు చెందిన మత్స్యకారులు, రైతులు చింత ఆదినారాయణ, పి.దానేసు నేతృత్వంలో 165మంది.. పోర్టును వ్యతిరేకిస్తూ మరోసారి రిట్‌పిటిషన్ నెం.35945/2015 కింద హైకోర్టును ఆశ్రయించారు.
- దేవునల్తాడకు చెందిన గాలి శ్రీనివాసరావు, సీహెచ్.దానేసు ఆధ్వర్యంలో 129మంది రైతులు ఇంకోసారి రిట్‌పిటిషన్ 35875/2015 కింద పోర్టు వద్దంటూ కోర్టు మెట్లెక్కారు.
- తాజాగా ఇదే సీన్ రిపీట్ అయింది. సంతబొమ్మాళి మండలం శలగపేట గ్రామానికి చెందిన 160 మంది రైతులు పోర్టును వ్యతిరేకిస్తూ.. రిట్ పిటీషన్ నెం.22261/2017 పేరిట హైకోర్టును ఆశ్రయించారు.

ఇలా.. భావనపాడు పోర్టు ఏర్పాటుపై ఎప్పటికప్పుడు కొందరు మత్స్యకారులు, రైతుల్లో వ్యతిరేకత కనిపిస్తూనే ఉంది. ఇప్పటికే హైకోర్టులో నాలుగుసార్లు రిట్‌పిటిషన్లు నమోదయ్యాయి. ఫిర్యాదుదారుల సంఖ్య 826కు చేరుకోవడంతో పనులపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. ఈ పిటిషన్లు అధికారులను కలవరపాటుకు గురి చేస్తున్నాయి.

తప్పెవరిది?

- చెబుతున్నది ఒకటి.. జరుగుతున్నది మరొకటి
- 'కొవ్వాడ' భూసేకరణ పరిహారం పంపిణీలో అవకతవకలు 6లో





బుజ్జాయిల చేతుల్లో.. బొజ్జ గణపయ్య

- 23న 'ఆంధ్రజ్యోతి లిటిల్స్', ఎస్ఆర్ షాపింగ్‌మాల్ సంయుక్తంగా నిర్వహణ
- చిన్నారులతో మట్టి విగ్రహాల రూపకల్పన
- వేదిక : వైఎస్సార్ కల్యాణ మండపం

(శ్రీకాకుళం, ఆంధ్రజ్యోతి)

వినాయకచవితి ఉత్సవాలకు ఊరూవాడా సిద్ధమవుతున్నాయి. చిన్నారులు ఎప్పుడెప్పుడా అని ఉత్సాహంగా ఎదురుచూసే పండుగల్లో వినాయక చవితి ఒకటి. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని.. పర్యావరణానికి ముప్పు వాటిల్లకుండా 'ఆంధ్రజ్యోతి లిటిల్స్, ఎస్ఆర్ షాపింగ్‌మాల్' సంయుక్తంగా చిన్నారులను భాగస్వామ్యం చేస్తూ.. సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. ఇందులో భాగంగా ఈనెల 23న (బుధవారం) శ్రీకాకుళంలోని వైఎస్సార్ కళ్యాణ మండపంలో 'బుజ్జాయిల చేతుల్లో బొజ్జగణపయ్య' పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించనున్నాయి. ఉదయం 9.30 నుంచి 11.30గంటల వరకు - మిగతా 14లో



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న జేసీ-2, డీఈవో

15 ఏళ్ల నిరీక్షణకు తెర

- 2002 డీఎస్సీ హిందీ పండితులకు మోక్షం
- ఉద్యోగ నియామక పత్రాలు అందజేత

(శ్రీకాకుళం సిటీ)

సుమారు పదిహేను సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ ఎట్టకేలకు ఫలించింది. ఉద్యోగం సాధించి కూడా విధుల్లో చేరలేక.. ప్రభుత్వంతో పోరాడి... పోరాడి.. విసిగి వేసారిపోయిన - మిగతా 14లో


మార్చ్‌పాస్ట్ చేస్తున్న గురుకులం బాలికలు (ఫైల్ ఫొటో)

చదువుల్లో పోటీ.. ఆటల్లో మేటి

● చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తున్న వమరవెల్లి గురుకుల పాఠశాల బాలికలు

● రాష్ట్ర జాతీయ స్థాయిలో గుర్తింపు

వమరవెల్లి (గార)

ఈ గురుకుల పాఠశాల ప్రభుత్వం అందిస్తున్న అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటోంది. ప్రతి ఏటా పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధిస్తోంది. అలాగే వివిధ క్రీడాంశాల్లో రాణిస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతోంది. ఈ పాఠశాలలో చదువుతున్న బాలికల ప్రతిభపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం ఇలా..

చదువుతోపాటు క్రీడల్లోనూ ముందడుగు

1983లో ప్రారంభమైన ఈ గురుకుల పాఠశాల నేటి వరకు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధిస్తూనే ఉంది. అలాగే క్రీడల్లో కూడా ఇక్కడ బాలికలు తమ ప్రతిభను కనబరుస్తూ గుర్తింపు పొందుతున్నారు. ఐదో తరగతి నుంచి పదో తరగతి వరకు 480 మంది బాలికలు ఇక్కడ చదవుతున్నారు. గురుకులం ప్రధానాచార్యుడు ఎం.మోహనరావు, వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం.కామయ్య, ఇతర ఉపాధ్యాయులు వీరిలో ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి మెరుగుపరుస్తున్నారు. ఫలితంగా కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, చదరంగం, అథ్లెటిక్స్ మొదలైన క్రీడాంశాల్లో విశేష ప్రతిభను చూపుతూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో గురుకులానికి, జిల్లాకు మంచి గుర్తింపు తీసుకువస్తున్నారు. ఆంగ్లమాధ్యమంలో గత ఐదేళ్లుగా పదో తరగతిలో శతశాతం ఫలితాలు సాధిస్తూనే ఇటు క్రీడల్లోనూ అదే స్ఫూర్తి కనబరుస్తూ పెద్దల ప్రశంశలు, పురస్కారాలు అందుకుంటున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన బాలికలు ప్రవేశ పరీక్ష, లాటరీ ద్వారా ఎంపికై ఇక్కడ ప్రవేశం పొందారు. తమకు ప్రభుత్వం మరింత ప్రోత్సాహం అందిస్తే జాతీయ స్థాయిలో పాల్గొని జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేస్తామని బాలికలు పేర్కొనడం విశేషం..

ఐపీఎస్ కావాలన్నదే ఆకాంక్ష...



నాకు పీవీ సింధు ఆదర్శం. ఆమె లాగే షటిల్‌లో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని నా ఆకాంక్ష. నాది వమరవెల్లి గ్రామం. మాది రైతు కుటుంబం. తల్లిదండ్రుల ప్రోత్సాహంతోపాటు గురుకులం ప్రిన్సిపాల్, పీడీ, ఉపాధ్యాయులు ప్రోత్సాహం మరువలేనిది. శ్రీకాకుళం తెనాలి, కొడగనహల్లి, ముసునూరులలో జరిగే జిల్లా, రాష్ట్ర స్థాయి షటిల్, వాలీబాల్ పోటీల్లో పాల్గొని పలు పురస్కారాలను అందుకున్నాను. చదువు పూర్తి చేసి ఐపీఎస్ కావాలన్నదే నా ఆకాంక్ష...

అమితారాణి (పదో తరగతి విద్యార్థిని)

జాతీయ స్థాయిలో ఆడాలని ఉంది..



నాది పోలాకి మండలం కొండకొత్తపేట గ్రామం. మాది రైతు కుటుంబం. నాకు వాలీబాల్, షటిల్ క్రీడల్లో ప్రవేశం ఉంది. తల్లిదండ్రుల ప్రోత్సాహంతోపాటు గురుకులంలో అందిస్తున్న ప్రోత్సాహంతో శ్రీకాకుళంలో జరిగే స్కూల్ గేమ్స్, కృష్ణా జిల్లా ముసునూరు, కడప, జాతీయ స్థాయిలో తెలంగాణా రాష్ట్రం మహబూబ్‌నగర్‌లో జరిగే పోటీల్లో పాల్గొన్నాను. అలాగే రాష్ట్ర స్థాయి క్రీడాపోటీల్లో పాల్గొని ప్రతిభ కనబర్చాము. గురుకులం ప్రిన్సిపాల్, పీడీ, ఇతర ఉపాధ్యాయుల ప్రోత్సాహం మరువలేనిది.

బి.ప్రమీల (పదో తరగతి, విద్యార్థిని)


క్రీడా విజేతలతో ప్రిన్సిపాల్, పీడీ తదితరులు (ఫైల్‌ఫోటో)

● సమష్టి కృషి ఫలితంగా..



గురుకులంలో పీడీ, ఉపాధ్యాయులు, సిబ్బంది సమష్టి కృషి ఫలితంగా చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థినులు రాణిస్తున్నారు. చదువుతోపాటు వివిధ క్రీడాంశాల్లో రాష్ట్ర, జాతీయస్థాయిలో ప్రతిభ కనబరుస్తూ జిల్లాకు గురకులానికి మంచి పేరును తీసుకువస్తున్నారు.

ఎం.మోహనరావు (ప్రధానాచార్యులు)

● పోలీసు ఆఫీసర్ కావాలి..



పొందూరు మండలం తోలాపి గ్రామానికి చెందిన రైతుకుటుంబం మాది. చిన్ననాటి నుంచే చదువుతో పాటు ఆటలంటే ఇష్టం.. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతోపాటు గురకులంలో కూడా అందిస్తున్న ప్రోత్సాహంతో షటిల్, వాలీబాల్ క్రీడల్లో జిల్లా రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొని పలు బహుమతులను కైవసం చేసుకున్నాను. చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తూ పోలీసు ఆఫీసర్ కావాలనేది నా లక్ష్యం.

హసీనా బేగం (పదో తరగతి విద్యార్థిని)

● శ్రద్ధగా నేర్చుకుంటున్నారు..



గురుకులం విద్యార్థినులు చదువుతోపాటు వివిధ క్రీడాంశాల్లో ఎంతో శ్రద్ధగా క్రీడలను నేర్చుకుంటున్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొంటూ ప్రతిభ చూపుతున్నారు. భవిష్యత్‌లో కూడా విద్యార్థినులకు మరింత తర్ఫీదునిచ్చి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా ప్రోత్సహిస్తున్నాం..

ఎం.కామయ్య (వ్యాయామ ఉపాధ్యాయులు)

● ఏరోనాటికల్ ఇంజనీర్ కావాలని..

శ్రీకాకుళానికి చెందిన నాకు చదువుతోపాటు క్రీడలంటే ఇష్టం. గురుకులంలో ప్రిన్సిపాల్, పీడీ , ఇతర ఉపాధ్యాయులు ప్రోత్సాహంతో అనంతపురం, కడప, పశ్చిమ గోదావరి జిల్లా నారాయణగూడెం, కొడగన్నహల్లి, ముసునూరు, భీమిలి మొదలైన ప్రాంతాల్లో రాష్ట్ర స్థాయిలో జరిగే క్రీడాపోటీల్లో పాల్గొని పలు బహుమతులను అందుకున్నాను. చదరంగం, వాలీబాల్ క్రీడలంటే ఇష్టం. ఉన్నత చదువులు చదువుకుని ఏరోనాటికల్ ఇంజనీర్ కావాలన్నదే నా లక్ష్యం..

బి.హరిత (పదో తరగతి విద్యార్థిని)


యోగా శిక్షణలో గురుకుల విద్యార్థినులు (ఫైల్‌ఫొటో)


రాష్ట్ర స్థాయి పరుగు పందెంలో.. (ఫైల్ ఫొటో)


క్రీడల్లో పాల్గొన్న బాలికలు (ఫైల్‌ఫొటో)

దేశ సేవలో పాల్గొని ఆదర్శంగా నిలవండి

● యువతకు కలెక్టర్ ధనుంజయరెడ్డి పిలుపు

నరసన్నపేట: అత్యవసర సమయాల్లో యువత పొల్గొని ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ ధనుంజయరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక డిగ్రీ కళాశాలలో యువజన సర్వీసుశాఖ, రెడెక్రాస్ సంయుక్తంగా శనివారం నిర్వహించిన విపత్తుల నిర్వహణ శిక్షణ ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యువతకు సమస్యలను ఎదుర్కొనే ధైర్యం ఉండాలన్నారు. బిచ్చగాడిదైన, కలెక్టర్‌దైనా, చివరికి ముఖ్యమంత్రిదైనా ప్రాణం విలువ ఒక్కటేనని .. అందుకు ప్రకృతి విపత్తుల నుంచి ప్రతి ఒక్కరూ రక్షించాలన్నారు. వీటిపై ప్రజలకు అవగాహన కల్పించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని చెప్పారు. విపత్తుల నుంచి ప్రజలను కాపాడేందుకు 47 తీర ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించామని తెలిపారు. ప్రతి తుఫాన్ రిలీఫ్ కేంద్రాల్లో రూ.10లక్షల విలువ చేసే


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ధనుంజయరెడ్డి

మౌలిక వసతులు అందుబాటులో ఉంచుతామని చెప్పారు. జిల్లా జనాభాలో ఒక శాతం ప్రజలకు విపత్తుల నిర్వహణపై ఇండియన్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపడుతుందన్నారు. అనంతరం శిక్షణ పొందిన విద్యార్థులకు గుర్తింపు పత్రాలు అందజేశారు. విపత్తు నిర్వహణపై మాట్లడిన దుర్గాబాయ్, రమేష్ విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. ఈకార్యక్రమంలో సెట్‌శ్రీ సీఈవో బీవీ ప్రసాదరావు, రెడెక్రాస్ జిల్లా కార్యదర్శి పి.జగన్మోహనరావు, తహసీల్దార్ జల్లేపల్లి రామారావు, ఎంపీడీవో విద్యాసాగర్, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ దుర్యోధనరావు తదితరులు పాల్గొన్నారు.

ఛాయాచిత్రం సమాజ దర్పణం

కలెక్టర్ ధనుంజయరెడ్డి

డేఅండ్‌నైట్‌జంక్షన్: ఛాయాచిత్రం సమాజ దర్పణమని, రాతలద్వారా చెప్పే భావాన్ని ఒక్క ఫొటో చాలా అర్థవంతంగా చెప్పగలదని కలెక్టర్ కె.ధనుంజయరెడ్డి అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా జిల్లా ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ వైఎస్సార్ ఫంక్షన్‌హాల్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని, ఎప్పుడూ పనిఒత్తిడిలో ఉండే ఫొటోగ్రాఫర్లు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. మరో అతిథి ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి మాట్లాడుతూ


జ్యోతిప్రజ్వలన చేస్తున్న కలెక్టర్

విధినిర్వహణలో నిత్యం తిరిగే ఫొటోగ్రాఫర్లు తలకు హెల్మెట్ ధరించాలని సూచించారు. జెడ్పీ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి మాట్లాడారు. ఈ సందర్భంగా జెమ్స్ వైద్య బృందం ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో తాపీమేస్త్రి మృతి


ప్రమాదంలో మృతిచెందిన లింగరాజు

బిన్నల (హరిపురం): మందస మండలం బిన్నల గ్రామం వద్ద జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తాపీమేస్త్రి కార్జి లింగరాజు (36) శనివారం మృతి చెందాడు. సరియాపల్లి పంచాయతీ జగన్నాథపురం గ్రామానికి చెందిన లింగరాజు తాపీ మేస్త్రిగా పనిచేస్తున్నాడు. సిమెంటు పని చేసేందుకు సోంపేట మండలం కర్తలిపాలెం వెళ్తుండగా.. మార్గమధ్యంలో బిన్నల బంకులో పెట్రోలు పోయించేందుకు పక్కకు తిరగడంతో ఎదురుగా వస్తున్న లారీ బలంగా ఢీకొనడంతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. మృతునికి భార్య పార్వతి, కుమార్తె శిరీష, కుమారుడు మనోజ్ ఉన్నారు. సంఘటన స్థలాన్ని సోంపేట ఎస్‌ఐ భాస్కరరావు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పలాస ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

గ్రామంలో విషాదఛాయలు

కార్జి లింగరాజు రోడ్డు ప్రమాదంలో మృతిచెందటంతో జగన్నాథపురంలో విషాదఛాయలు అలముకున్నాయి. భార్య, పిల్లలు, కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. వినాయకచవితి పందిరి ఏర్పాట్లకు సిద్ధం చేస్తున్న యువతకు సాయం చేసేవాడని ఇంతలోనే మృత్యువు కాటేసిందని గ్రామస్థులంతా ఆవేదన వ్యక్తం చేశారు.

ఇంటిదొంగ చిక్కేనా?

తప్పుడు రేషన్‌కార్డు తీసుకున్న రెవెన్యూ ఉద్యోగి

తప్పుదారి పడుతున్న విచారణ


తప్పుడు రేషన్‌కార్డు పొందిన ఉద్యోగిని విచారిస్తున్న అధికారులు

కలెక్టరేట్: తప్పుడు రేషన్‌కార్డు తీసుకున్న రెవెన్యూ ఉద్యోగిపై విచారణ గంటకో మలుపు తిరుగుతోంది. ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్న ఆమె తెలుపు రేషన్ కార్డు గత కొంతకాలం నుంచి వాడుతున్నారు. ఈ కార్డుకు సంబంధించి రేషన్ సరుకులతో పాటు తన కుమారుడు చదువు కు సంబంధించి ప్రభుత్వ రాయి తీ కూడా పొందినట్టు ఆరోపణలు ఉన్నాయి. తన కుమారుడు విద్యా రాయితీ కొరకే తెలుపు రేషన్‌కార్డు పొందరని కొందరు రెవెన్యూ ఉద్యోగులే చెబుతున్నారు. వివరాల్లోకి వెలితే ..

రణస్థలం మండలం రెవెన్యూ కార్యాలయంలో ఎన్నికల సహాయకురాలుగా పనిచేస్తున్న కృష్ణవేణమ్మ కొంతకాలంగా తెలుపు రేషన్ కార్డు వాడుతున్నారు. తన కుమారుడి విద్యా కోసం ప్రభుత్వం అందించే రాయితీ పొందేందుకు తెలుపు రేషన్‌కార్డు తీసుకున్నారని ముఖ్యమంత్రి కార్యాలయానికి, కలెక్టర్‌కు ఫిర్యాదు అందింది. ముఖ్యమంత్రి విడియో కాన్ఫరేన్‌లో ఈ విషయాన్ని ప్రస్తావించటంతో జిల్లా అధికారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అదే శాఖకు చెందిన ఉద్యోగి కావటంతో విషయాన్ని దాచిపెట్టేందుకు ప్రయత్నించారు. కాని ముఖ్యమంత్రి అదేశించటంతో జిల్లా అధికారులు కృష్ణవేణమ్మను విచారించేందుకు కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారిని నియమించారు. తప్పుచేసిన వారికే తాళాలు ఇచ్చిన చందంగా అదే శాఖకు చెందిన అధికారులకే విచారణ బాధ్యతలు అప్పగించడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రధానంగా ఏదైనా ఒక వ్యక్తి రేషన్ కార్డు కొత్తగా పొందాలంటే దరఖాస్తు చేసుకున్న వ్యక్తి వివరాలను ఆ గ్రామానికి చెందిన రెవెన్యూ అధికారి లేదా గ్రామ వీఆర్వో దరఖాస్తుదారుని పూర్తి సమాచారం సేకరించి పరిశీలించాల్సి ఉంది. అనంతరం అర్హులైతే ధ్రువీకరించి నివేదన అధికారులకు అందజేస్తారు. అయితే ఎన్నిక సహాయకురాలు కృష్ణవేణమ్మ అదే శాఖకు చెందిన వ్యక్తి కావటంతో తెలుపు రేషన్ కార్డుకు రెవెన్యూ సిబ్బంది పచ్చజెండా ఊపారు. అయితే శనివారం ఆమెను మాత్రమే విచారించేందుకు అధికారులు నిర్ణయించారు. అయితే ఆ దిశగా ప్రయత్నాలేవీ కనిపించటంలేదు. తన కుమారుడు విద్యా రాయితీ పొందటమే కాకుండా తెలుపు రేషన్‌కార్డుకు సంబంధించి సరుకులు కూడా పొందే అవకాశం కూడా లేకపోలేదు. ఒక ప్రభుత్వ ఉద్యోగిగా తన కుమారుడుకు సంబంధించిన విద్యా రాయితీతో పాటు రేషన్ సరుకులకు సంబంధించి ప్రభుత్వ ధనం స్వాహా చేసినట్టే అవుతుంది. అయితే అధికారులు మాత్రం తూతూ మంత్రంగా విచారణ చేసి పక్కదారి పట్టించే దిశగా ప్రయత్నం చేస్తున్నారనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి ప్రభుత్వ ఉద్యోగిగా తెలుపు రేషన్ కార్డు పొందిన వ్యక్తితో పాటు ఈమె రేషన్ కార్డు మంజూరు చేసినవారు కూడా బాధ్యులుగా అధికారులు గుర్తించాల్సి ఉంది. అయితే ఇందులో ఎటువంటి విషయాలు బయటపెడతారో ఎంతమందిపై చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే

గుండె నొప్పి తాళలేక వ్యక్తి ఆత్మహత్య

కొయ్యాం (ఎచ్చెర్ల): మండలం కొయ్యాం పంచాయతీ నిమ్మవానిపేట గ్రామానికి చెందిన నిమ్మ సీతయ్య (65) గుండె నొప్పి తాళలేక చీమల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొంతకాలంగా గుండె జబ్బుతో బాధపడుతున్న సీతయ్య మనస్థాపానికి గురై ఈ నెల 16న వ్యవసాయ కల్లంలో చీమల మందు తీసుకున్నాడు. దీన్ని గమనించిన కుటుంబ సభ్యులు శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి ఆసుపత్రిలోనే మృతి చెందాడు. గుండె నొప్పితో బాధపడుతున్న సీతయ్య ఇంటి వద్దనే ఉండడంతో, ఇంటిని నడిపేందుకు తన భార్య అసిరమ్మ వ్యవసాయ పనులకు వెళ్లడాన్ని తప్పుగా భావించాడు. వ్యవసాయ పనులకు వెళ్లేందుకు ఆరోగ్యం సహకరించకపోవడంతో తీవ్ర మనస్థానికి గురయ్యాడని, ఈ దశలో ఆత్మహత్యకు పాల్పడ్డాడని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతుని కుమారుడు అసిరినాయుడు ఫిర్యాదు మేరకు ఏఎస్‌ఐ వై.రామారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శనివారం పోస్టు మార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

అనారోగ్యంతో సీసీ మృతి


మృతి చెందిన రమామూర్తి (ఫైల్)

వంగర: మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో పని చేస్తున్న సీసీ వి.రమామూర్తి(42) అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. శుక్రవారం విధులలో ఉంటున్న సమయంలో ఒక్కసారిగా ఛాతినొప్పి రావడంతో హుటాహుటిన రాజాం ఆసుపత్రికి వెళ్లారు. అయితే అక్కడ కూడా పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. అయినప్పటికీ ఆరోగ్యం మెరుగుపడక పోవడంతో శనివారం సాయంత్రం మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న డీఆర్‌డీఏ పీడీ కిషోర్‌కుమార్, ఏపీఎం, సిబ్బంది మృతుని గ్రామమైన సంతకవిటి మండలం గోళ్లవలస వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తక్షణ సాయం రూ.5 వేలు అందజేసి ప్రభుత్వపరంగా రావాల్సిన పరిహారం అందజేయడానికి కృషి చేస్తానని పీడీ హామీ ఇచ్చారు.

వర్సిటీలో ఇద్దరికి షోకాజ్ జారీకి చర్యలు

ఆలస్యంగా హాజరైనందుకు

ఎచ్చెర్ల: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో బయోమెట్రిక్ హాజరు పక్కాగా అమలు చేస్తున్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు బోధనా సిబ్బంది తప్పనిసరిగా ఉండాలన్న నిబంధన విధించారు. 5 నిమషాలు ఆలస్యమైనా తప్పుగా పరిగణిస్తున్నారు. దీంతో బోధనా సిబ్బంది సకాలంలో క్యాంపస్‌కు చేరేందుకు పరుగెడుతున్నారు. ఇన్‌ఛార్జ్ వీసీగా ఏయూ వీసీ ప్రొఫెసర్ జి.నాగేశ్వర రావు బాధ్యతలు స్వీకరించిన తర్వాత హాజరుపై పూర్తి స్థాయిలో దృష్టిపెట్టారు. క్యాంపస్‌కు ఆలస్యంగా హాజరైన బోధనా సిబ్బందికి ఇప్పటికే కొంత మందికి మెమోలు జారీ చేశారు. ఇదే పనిగా తరచుగా ఆలస్యంగా క్యాంపస్‌కు హాజరవుతున్నవారిపై ఇన్‌ఛార్జ్ వీసీ సీరియస్‌గా ఉన్నారు. వీరికి షోకాజ్ నోటీసులు జారీ చేసి, అవసరమైతే క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు వెనుకాడేదిలేదని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ఇద్దరు కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. సమయపాలన తప్పని సరిగా ఉండాలనే నేపథ్యంలో ఇన్‌చార్జ్ వీసీ ఇటువంటి నిర్ణయం తీసుకున్నారని వర్సిటీ సిబ్బంది నుంచి వినిపిస్తోంది. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో మెలిగిననాడే కార్యనిర్వహణ సక్రమంగా జరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

వంశధార నీరు అందక రైతుల దిగాలు

వజ్రపుకొత్తూరు : మండలం శివారు గ్రామాలైన దేవ నల్తాడ, సూర్యమణిపురం గ్రామాలకు వంశధార (60 ఆర్ఆర్) కాలువకు నీరు అందకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నేటికీ వరినాట్లు పడక గొర్రెలు, మేకలు సంచారానికి వరిపొలాలు ఉపయోగపడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 600 ఎకరాలకు నీరు అందాల్సి ఉన్నప్పటికీ నేటి వరకూ పొలాలకు నీరు అందకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఆగస్టు నెల పూర్తి కావస్తున్నప్పటికీ ఇప్పటివరకూ వరి నాట్లు పడకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వంశధార నీరు అందించాలని రైతులు కోరుతున్నారు.

అన్ని పాఠశాలలకు తాగునీటి సౌకర్యం

● ఎమ్మెల్యే గౌతు శ్యామసుందర శివాజీ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివాజీ

ఎంపీడీవో కార్యాలయం(మందస): మండలంలోని అన్ని పాఠశాలలకు తాగునీటి సౌకర్యం కల్పించనున్నట్లు పలాస ఎమ్మెల్యే గౌతు శ్యామసుందర శివాజీ అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం 88 పాఠశాలల్లో పనిచేసిన స్వచ్ఛ దూత్‌లకు నెలసరి జీతాలకు సంబంధించి రూ.23లక్షలు 71వేల 500 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఇటీవల జడ్పీ సమావేశంలో పాఠశాలలకు తాగునీటి కొరతపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని, నివేదిక అందజేస్తే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి జయలక్ష్మి, తహసీల్దార్ పీవీ శ్యామసుందరరావు, ఎంపీపీ పి.చంద్రకుమారి, ఎంఈవో సీహెచ్. శ్రీనివాసరావు, ఏపీఎం ఎ.లలిత, ఈవోపీఆర్‌డీ బి.రాజేశ్వరరావు ఉన్నారు.

మత్స్యకార గ్రామాలభివృద్ధే ధ్యేయం



భూమిపూజ చేస్తున్న ఎంపీపీ వసంతరావు

కొత్తపేట(పూండి): మత్స్యకార గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా టీడీపీ ప్రభుత్వం పనిచేస్తోందని వజ్రపుకొత్తూరు ఎంపీపీ గొరకల వసంతరావు అన్నారు. శనివారం కొత్తపేటలో సీసీ రోడ్డు, ప్లాట్‌ఫారంనకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మూడేళ్ల పదవీ కాలంలో పార్టీలకతీతంగా మండలంలో అన్ని మత్స్యకార గ్రామాలకు రహదారులు, కనీస మౌళిక సదుపాయాలు కల్పించామని తెలిపారు. ఎమ్మెల్యే శివాజీ సహకారంతో మరో రెండేళ్లలో పక్కా రహదారులు, కమ్యూనిటీ హాల్స్, ప్లాట్‌ఫారాలు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అంతకు ముందు పాఠశాల ఆవరణలో, గ్రామరహదారుల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ గోవిందు పాపారావు, మాజీ ఎంపీటీసీ గర్తం దానేసు, గీత బాలకృష్ణ, కుమార్, డ్వాక్రా సంఘాలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

1న సీపీఎస్ ఉద్యోగుల మిలియన్ మార్చ్

హరిపురం: సీపీఎస్ ఉద్యోగుల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ సెప్టెంబరు 1న విజయవాడలో నిర్వహించు మిలియన్ మార్చ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఎస్ సంఘ అధ్యక్షుడు బి.రాజేశ్వరరావు కోరారు. ఈ సందర్భంగా మందస మండల కార్యాలయంలో శనివారం ఎంపీపీ దాసరి జయలక్ష్మి చేతుల మీదుగా గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ సీపీఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలుతోపాటు పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సవరకుమారిలఖ్యి, దాసరి తాతారావు, పీఏసీఎస్ అధ్యక్షులు బమ్మిడి కర్రయ్య, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు డొంకూరు తిరుపతిరావు, సీపీఎస్ సంఘ ప్రతినిధులు శ్రీనివాసరావు, సార భాస్కరరావు, పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ దాసరి జయలక్ష్మీ

రైతులకు అందని ద్రాక్షగా రైతుబంధు!



నిర్మాణం కొనసాగుతున్న గొడౌన్

● నత్తనడకన మార్కెట్ కమిటీ గొడౌన్ నిర్మాణం ● ప్రారంభించి నాలుగేళ్లు.. పూర్తయ్యేదెన్నడో..? ● నిర్మాణంలో లోపించిన నాణ్యత!

హరిపురం: రైతుల సౌకర్యార్థం రైతు బంధు పథకంలో భాగంగా పలాస మార్కెట్‌కమిటీ ఆధ్వర్యంలో మందస దరి రాధాకృష్ణపురం సమీపంలో సుమారు రూ.1.18లక్షలతో గొడౌన్ నిర్మాణాన్ని చేపట్టింది. ఈ గొడౌన్ ప్రారంభించి నాలుగేళ్లు కావస్తున్నా నేటికీ పూర్తికాలేదు. ప్రభుత్వాలు మారుతున్నా నిర్మాణం మాత్రం పూర్తికాక సాగుతూనే ఉంది. దీంతో నిర్మాణం వ్యయం పెరుగుతుందే తప్ప ప్రయోజనం శూన్యమని అన్నదాతలు వాపోతున్నారు. రైతుబంధు పథకానికి అర్హులైన రైతుల కోసం ఎంతో ఉన్నతాశయంతో నిర్మించిన దీన్ని అధికారుల నిర్లక్ష్యం పుణ్యమా అని నత్తనడకన సాగుతోంది. ప్రస్తుతం నిర్మాణ పనులు తుది దశకు చేరకున్నాయి. ఉన్న అరకొర పనులు పూర్తిచేయక నెలలుగా నాన్చుతున్నారు.

● నిర్మాణంలో నాణ్యత కరువు

గొడౌన్ నిర్మాణంలో నాణ్యతపై పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. సుదీర్ఘంగా నిర్మాణపనులు కొనసాగుతుండడంతోపాటు నాసిరకం సిమెంట్ వాడుతున్నారని ఇప్పటికే పలువురు పైఅధికారులకు ఫిర్యాదు చేశారు. కాగా అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో నిర్మాణంలో నాణ్యత లోపించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే గొడౌన్ నిర్మాణం పూర్తిచేసి రైతులకు రైతుబంధు పథకాన్ని వర్తించేలా చేయాలని స్థానికులు కోరుతున్నారు.

● రైతులకు ఎంతో ఉపయోగకరం



మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న గొడౌన్ రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. కాగా నిర్మాణంలో గత కొంతకాలంగా కాలయాపన జరుగుతోంది. రైతుల ప్రయోజనమే పరమావధిగా టీడీపీ ప్రభుత్వం పనిచేస్తోంది. పనులను పూర్తిచేయాలి.

– కొర్రాయి అప్పలమ్మ, సర్పంచ్, జిల్లుండ

● అధికారుల నిర్లక్ష్యమే..



గొడౌన్ నిర్మాణం గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిలిచిపోయినా.. ప్రస్తుతం సాగుతోంది. కానీ అధికారుల పరిశీలన కొరవడడంతో జాప్యం జరుగుతుంది. స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి నిర్మాణాల పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తిచేసేలా చూడాలి. ఈ విషయం ఎమ్మెల్యే శివాజీ దృష్టికి తీసుకెళ్తాం.

– సవర శీలమ్మ, ఎంపీటీసీ

● ప్రారంభోత్సవం చేయాలి



అధికారులు స్పందించి వెంటనే భవనం నిర్మాణ పనులు పూర్తిచేసి ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలి. దీంతో సంబంధిత కాంట్రాక్టర్లలో కదలిక వస్తుంది. లక్షల రూపాయలు బిల్లులు చేసుకొని నిర్మాణాలపై శ్రద్ధ చూపడంలేదు. అంతిమంగా నష్టపోయేది రైతులే. ఈ ప్రాంత రైతులకు దీనితో ఎంతో ప్రయోజనం లభిస్తుంది.

– ఎస్.బాలకృష్ణ, రైతు సంఘ ప్రతినిధి, కొండలోగాం

సమాచారం

గిరిజన యువతకు క్రీడాపోటీలు

హరిపురం: జిల్లాలోని గిరిజన గ్రామాల్లోని 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఐటీడీఏ ఆధ్వర్యంలో ఈనెల 26, 27 తేదీల్లో క్రీడాపోటీలు నిర్వహించ నున్నట్లు ఏటీడబ్ల్యూవో బల్ల అప్పారావు తెలిపారు. వాలీబాల్, కబడ్డీ, ఆర్చరీ, షటిల్, 100, 400, 800, 100 రిలే షాట్‌పుట్ వంటి అంశాలలో సీతంపేట ఆశ్రమపాఠశాల మైదానంలో ఈ పోటీలు జరగనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే యువత 9441054409 నెంబరుకు ఫోన్‌చేసి వాసుదేవాచారి వద్ద తమ వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులతోపాటు ప్రశంసా పత్రాలు, నగదు బహుమతులు అందించనున్నట్లు చెప్పారు.

● కిల్లోయిలో ఆశ్రమ విద్యార్థుల క్రీడాపోటీలు

హరిపురం: మందస మండలం కిల్లోయి ఆశ్రమపాఠశాల మైదానంలో ఆదివారం నుంచి రెండు రోజుల పాటు ఐటీడీఏ పరిధిలోని క్లష్టర్ స్థాయి క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు ఏటీడబ్ల్యూవో బల్ల అప్పారావు, పీఈటీ ఆర్‌సీ రెడ్డి తెలిపారు. 14ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు పాల్గొనే ఈ క్రీడల్లో వాలీబాల్, కబడ్డీ, ఆర్చరీ, షటిల్, 100, 400, 800, 100 రిలే షాట్‌పుట్ వంటి అంశాలు ఉన్నాయి. వీటిల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులు ఈనెల 23, 24 తేదీల్లో సీతంపేటలో నిర్వహించే ఫైనల్స్‌లో పాల్గొంటారని తెలియజేశారు. జిల్లాలో సీతంపేట, మెళియాపుట్టిలో క్లష్టర్‌స్థాయి క్రీడా పోటీలు జరుగుతున్నట్టు చెప్పారు. గెలుపొందివారికి షీల్డులు, ప్రశంసా పత్రాలతోపాటు నగదు బహుమతులను అందించనున్నట్లు చెప్పారు. ఈనెల 28న విజేతలకు బహుమతి ప్రదానం చేయనున్నట్లు చెప్పారు.

నేడు కిడ్నీ వ్యాధులపై సమావేశం

హరిపురం: మందస మండలం హరిపురం మార్పు ట్రస్ట్ భవనంలో కిడ్నీవ్యాధులతో బాధపడుతున్న ఉద్దానం గ్రామాలపై అఖిలభారత రైతు కూలీసంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంకల మాధవరావు ఒక ప్రకటనలో తెలిపారు. కిడ్నీ ప్రభావిత గ్రామాల్లో 14 ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వే, స్థితిగతులపై ఈ సమవేశంలో ప్రధానంగా చర్చించనున్నట్లు తెలిపారు. దీనికిగాను అన్ని సంఘాల నాయకులు, రైతులు, కిడ్నీ వ్యాధి ప్రభావిత గ్రామాల ప్రజలు పాల్గొనాలని కోరారు.

గిరిపుత్రులకు వరం 'అనురాగ హస్తం'

● ఏటీడబ్ల్యూవో అప్పారావు



మాట్లాడుతున్న ఏటీడబ్ల్యూవో అప్పారావు

కిల్లోయి(హరిపురం): తల్లిదండ్రులను కోల్పోయిన, తల్లిలేదా తండ్రి లేని చిన్నారులకు, తల్లిదండ్రులు ఎయిడ్స్ వ్యాధికి గురైన చిన్నారులకు గిరి అనురాగ హస్తం పథకం వరం లాంటిదని అసిస్టెంట్ గిరిజన సంక్షేమశాఖ అధికారి బల్ల అప్పారావు తెలిపారు. మందస మండలం కిల్లోయి ఆశ్రమ పాఠశాలలో నిర్వ హించనున్న క్రీడలను పరిశీలించిన అనం తరం శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఐటీడీఏ పీవో ఎల్ శివశంకర్ ప్రత్యేకంగా అనురాగ హస్తం పథకంతో నిరాదరణ కోల్పోయిన పిల్లల పూర్తి బాధ్యత తీసుకొని వారి చదువు, ఆర్థిక చేయూతతోపాటు ఇతర అవసరాలు తీర్చి ఉన్నత వ్యక్తులుగా తీర్చేదిద్దడమే పథకం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. దీంతోపాటు జిల్లాలోని 50 ఆశ్రమ పాఠశాలలకు మరమ్మతులకోసం రూ. కోటి నిధులును మంజూరు చేసినట్లు చెప్పారు. ఆశ్రమ పాఠశాలల్లో నాణ్యమైన విద్య కోసం సబ్జెక్టు నిపుణులతో ప్రతి నెలా తనిఖీలు నిర్వహించనున్నట్లు చెప్పా రు. ఉపాధ్యాయులకు 100 శాతం బయోమెట్రిక్ హాజరు నిర్వహిస్తున్నామన్నారు. కిచెన్ గార్డెన్‌లతోపాటు పదో తరగతి విద్యార్థులకు రూ.550లతో చేతి గడియారాల పంపిణీ, పౌష్టకాహారం కోసం ప్రతి ఆదివారం కోడికూర పెడుతున్నట్లు తెలిపారు. జిల్లాలో మంచి ఫలితాలు సాధిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు సూపర్ 50పేరుతో 50మంది అమ్మాయిలను, అబ్బాయిలను గుర్తించి సీతంపేట, శ్రీకాకుళం ఆశ్రమపాఠశాల్లో ప్రత్యేక తర్ఫీదుతో ఐఐటీ, మెడికల్ విద్యకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు.

పీవో స్వీయ పర్యవేక్షణలో అమలుచేస్తున్న ఆయా పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు.

సందీప్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శివాజీ

నువ్వలరేవు(వజ్రపుకొత్తూరు): నువ్వలరేవు ఉప్పుటేరులో స్నానానికి వెళ్లి మృతిచెందిన ముర్వల సందీప్ కుటుంబానికి పలాస ఎమ్మెల్యే గౌతు శివాజీ శనివారం పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుని కుటుంబ వివరాలను అడిగి తెలుసుకున్నారు. సందీప్‌కు 18ఏళ్లు నిండని కారణంగా చంద్రన్నబీమా వర్తించదని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. పరామర్శలో ఎంపీపీ వ సంతరావు, మండల టీడీపీ అధ్యక్షుడు గోవిందు పాపారావు, కోఆప్షన్ మెంబరు సూర్యానారాయణ, స్థానిక సర్పంచ్ బెహరా ధర్మారావు, ఎంపీటీసీ సభ్యులు వెంకటేష్, ఆనంద్ ఉన్నారు.

పోలీసు బలగాలను వెనక్కు రప్పించండి

సూదికొండకాలనీ(పలాస): వంశధార నిర్వాసితు లపై పోలీసు దమనకాండ సరైనది కాదని, అక్కడున్న పోలీసు బలగాలను వెంటనే వెనక్కు రప్పించాలని ప్రభుత్వానికి సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి పైల చంద్రమ్మ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. శత్రు దేశంపై దండయాత్ర చేసినట్లు నిర్వాసితులపై పోలీసులు చేసారని, రైతుల పంటలను ధ్వంసం చేయడం అన్యాయమన్నారు. వచ్చే ఖరీఫ్ సీజను వరకు రైతులకు అవకాశం ఉన్నా ప్రభుత్వం ఈ దుర్మార్గానికి పాల్పడిందని ఆరోపించారు. వంశధార ప్యాకేజీ సక్రమంగా అందించాలని, నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో రైతు కూలీసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంకల మాధవరావు, కె.సోమేశ్వరరావు ఉన్నారు.

మరుగుదొడ్ల బిల్లులు చెల్లించేదెప్పుడు..?

● ఎమ్మెల్యేకు ప్రజాప్రతినిధుల ఫిర్యాదు ● ఎన్ఆర్ఈజీఎస్ అధికారులతో సమీక్ష

పలాస: మరుగుదొడ్లు నిర్మించాలని, స్వచ్ఛభారత్ లక్ష్యాలు సాధించాలని ప్రచారం చేయగానే తామంతా లబ్ధిదారులతో మరుగుదొడ్లు నిర్మించామని, తీరా ఆరు నెలలైనా బిల్లులు చెల్లించ లేదని పలాస నియోజకవర్గ ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే గౌతు శ్యామసుందరశివాజీకి ఫిర్యాదు చేశారు. శనివారం నియోజకవర్గ ఎన్ఆర్ఈజీఎస్ అధికారులతో ఎమ్మెల్యే తన చాంబర్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు దాసరి తాతారావు, వజ్రపుకొత్తూరు ఎంపీపీ జి.వసంతస్వామి మాట్లాడుతూ అనేక గ్రామాల్లో మరుగుదొడ్లు నిర్మించినా బిల్లులు ఇవ్వలేదని, నిబంధనల పేరుతో కాలయాపన చేయడం వలన ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని ఎమ్మెల్యేకు తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే గ్రామాల వారీగా వివరాలు ఇవ్వాలని అధికారులను కోరారు. బిల్లులు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మరుగుదొడ్ల వ్యవహారంలో అనేక ఫిర్యాదులు వస్తున్నాయని, దీనిని సరి చేయకపోతే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని ఎమ్మెల్యే హెచ్చరించారు. లొహరిబంద, బాహడపల్లి, సువర్ణపురం, నువ్వలరేవు గ్రామాలను అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి సర్వే చేసి వాస్తవంగా ఎన్ని మరుగుదొడ్లు నిర్మించారు, ఎంత మేరకు బిల్లులు చెల్లించారు స్పష్టంగా పరిశీలించాలని తెలిపారు. బిల్లుల చెల్లింపులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మండలాల వారీగా మరుగుదొడ్ల వ్యవహారాన్ని అడిగి తెలుసుకున్నారు. లక్ష్యాలకనుగుణంగా మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయడమే కాకుండా సకాలంలో బిల్లులు చెల్లించాలని కోరారు. అదే విధంగా రక్షిత మంచినీటి పథకం, ఫారంపాండ్స్, ఉపాధి హామీ పనులు, పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, శ్మశానాలపై సమీక్ష జరిపారు. శ్మశానాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నా ఎందుకు జాప్యం జరుగుతుందని ప్రశ్నించడంతో పలాస ఎంపీడీవో పి.సూర్యనారాయణ మాట్లాడుతూ గ్రామాల్లో చిన్న చిన్న లోపాలు ఉన్నాయని, స్థలాలు ఇవ్వాలని, పంచాయతీ సర్పంచ్‌తో పాటు రెవెన్యూ అధికారులకు కూడా నివేదిక అందించామని స్పష్టం చేశారు. ఇందులో ఉన్న లోపాలను సవరించి శ్మశానాలను త్వరితగతిన నిర్మించేందుకు చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామాల వారీగా ప్రజాప్రతినిధుల నుంచి నివేదిక అడిగి అధికారులకు సమర్పించారు. ఈ సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గౌతు శిరీష, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పీరుకట్ల విఠల్‌రావు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు లొడగల కామేశ్వరరావు యాదవ్, వైస్ చైర్మన్ గురిటి సూర్యనారాయణ, పీహెచ్‌సీ చైర్మన్ తమ్మినాన గంగారామ్, సీహెచ్‌సీ చైర్మన్ గాలి కృష్ణారావు, డీఈఈ రామకృష్ణ, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీడీ స్వరూపరాణి, ఇచ్ఛాపురం ఏపీడీ బి.లవరాజు, ఎంపీడీవోలు తిరుపతిరావు, చంద్రకుమారి, మందస జెడ్పీటీసీ సభ్యురాలు సవరకుమారితో పాటు ఏపీవో బి.హరిక్రిష్ణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.


అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శివాజీ

నదులను సంరక్షించుకుందాం


విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

మందస/హరిపురం: నదులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మందస ఏపీఎస్‌డబ్ల్యుఆర్ఎస్ ప్రిన్సిపాల్ వై.యశోదలక్ష్మి అన్నారు. మండలం రాధాక్రిష్ణపురం గ్రామంలోని శనివారం విద్యార్థినిలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. నదులు కాలుష్యం కాకుండా వాటిని కాపాడుకోవాలని, మన సంస్కృతికి, సంప్రదాయాలకు నిలువుటద్దంగా నదీప్రవాహాలు నిలుస్తాయన్నారు. నవనాగరికతలు నదుల ఒడ్డునుంచే ఉద్భవించాయనే అంశాన్ని మరువకూడదన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనంపై పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ ఎంవీఆర్.శేషాద్రి, ఉపాధ్యాయులు మన్మథరావు, ప్రమీల తదితరులు పాల్గొన్నారు

23 మందికి కళ్లద్దాలు పంపిణీ

మందస: బుడార్సింగి గ్రామంలో శనివారం కంటి ఆపరేషన్ చేయించుకున్న 23మందికి కళ్లద్దాలు శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి క్యాంపు కోఆర్డినేటర్ టి.రామారావు అందజేశారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో విశాఖపట్నం శంకర్‌ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత నెలలో ఉచిత నేత్రవైద్యశిబిరంలో 23మందికి విశాఖపట్నంలో క్యాటరాక్ట్ ఆపరేషన్ చేశారు. ఆపరేషన్ చేయించుకున్న వారికి ఉచితంగా అద్దాలు పంపిణీ చేశారు.

ప్రభుత్వ ప్రకటనపై ఎన్ఎంయూ హర్షం

శివాజీనగర్(పలాస): సమైక్యాంధ్ర ఉద్యమకాలంలో సమ్మె చేసిన ఆర్టీసీ ఉద్యోగులకు వాటిని ప్రభుత్వం ప్రత్యేక సెలవుగా గుర్తించి ప్రకటించడం పట్ల ఎన్ఎంయూ నాయకులు పి.వాలి, ఎం వీవీఎస్. నాగేశ్వరరావు, ఎల్.దుర్గారావు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. 2013లో సమైక్యాంధ్ర ఉద్యమంలో ఆర్టీసీ కార్మికులు మొత్తం 60 రోజుల పాటు సమ్మె నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ఆర్టీసీ కార్మికులకు కూడా తమ నాయకుల చేసిన విన్నపం మేరకు గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రవాణా శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఈ నిర్ణయం ప్రకటించి కార్మికులకు న్యాయం చేసారన్నారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో డీసీహెచ్.రావు, పి.మురళీ, ఎల్.రాములు, టిసిహెచ్.రావు, ఎల్.దుర్యోధన, శంకరాచార్యులు ఉన్నారు.

ట్రిపుల్ ఐటీకి విద్యార్థిని ఎంపిక


విద్యార్థిని అభినందిస్తున్న వజ్జ భవానీ

శివాజీనగర్(పలాస): స్థానిక మదర్‌థెరిసా హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని గాయత్రీపాత్రో ట్రిపుల్‌ఐటీకి ఎంపికైంది. పలాస మండలం కేశపురం గ్రామానికి చెందిన గాయత్రీ పదో తరగతి ఫలితాల్లో 10 పాయింట్లు సాధించింది. ఈమెకు స్కూల్ తరుపున రూ.24వేలు నగదు బహుమతి అందించారు. ఈ సందర్భంగా సంస్థ కరస్పాండెంట్ వజ్జ భవాని శనివారం విద్యార్థినిని అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా సొమ్ము అందజేత

హరిజనవీధి(పలాస): స్థానిక హరిజనవీధిలో ఇటీవల మృతి చెందిన కె.బైరాగి కుటుంబ సభ్యులకు చంద్రన్న బీమా నగదు రూ.5వేలు మున్సిపల్ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు శనివారం అందించారు. కార్యక్రమంలో బల్లయ్య, బల్ల శ్రీను, లక్ష్మణ్, టీఎంసీ భాస్కరరావు, స్వప్న, తులసి పాల్గొన్నారు.

కిడ్నీ బాధితులకు ప్రభుత్వ సాయం కంటితుడుపు చర్యే

సామాజిక అంశంగా పరిగణించాలని వైసీపీ డిమాండ్

పలాస: ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ వ్యాధులపై తీవ్ర అలజడి రేగుతున్నా ప్రభుత్వ సాయం కంటితుడుపు చర్యేనని వైసీపీ పలాస నియోజకవర్గ ఇన్‌చార్జి సీదిరి అప్పలరాజు ఎద్దేవా చేశారు. శనివారం సాయంత్రం ఓ కళ్యాణ మండపంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో ఉన్న ఉద్దానం ప్రాంతంలో 30 వేలకు పైగా కిడ్నీ రోగులు ఉన్నారని, వారిలో 3వేల మందికి పైగా డయాలసిస్ పొందుతున్నా కేవలం 300 మందిని మాత్రమే గుర్తించి వారికే పింఛన్లు ప్రభుత్వం ఇస్తామని ఆర్భాట ప్రకటనలు చేయడం భావ్యం కాదని, ఈ సహాయం ఎందుకు పనికిరాదని అసహనం వ్యక్తం చేశారు. కిడ్నీ వ్యాధులు వైద్యపరమైన అంశంగా కాకుండా సామాజిక అంశంగా పరిగణించాలన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న కిడ్నీ రోగులను గుర్తించి వారి స్థాయి, ఆర్థిక స్తోమత బట్టి పింఛన్లు అందించాలని డిమాండ్ చేశారు. వేలాది కుటుంబాలు రోగాలబారిన పడి రోడ్డున పడితే ప్రభుత్వం నామమాత్రపు చర్యలు తీసుకోవడం తగదన్నారు. పలాస, సోంపేట ప్రాంతాల్లో నెఫ్రాలజిస్ట్‌లను నియమించి ఇక్కడే రీసెర్చ్‌సెంటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. వైసీపీ అధికారంలోకి వస్తే కిడ్నీ వ్యాధిగ్రస్తులందరికీ పింఛన్లు అందించి, శాశ్వత నివారణ చర్యలు చేపడతామని స్పష్టం చేసారు. సమావేశంలో ఆ పార్టీ నాయకులు బళ్ల గిరిబాబు, దువ్వాడ మధుకేశ్వరరావు, పైల వెంకటరమణ, మరడ భాస్కరరెడ్డి, బతకల పులిరాజు, డబ్బీరు భవానిశంకర్, యవ్వారి మోహనరావు, డి.దానయ్య, బాడ జగన్నాయకులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ అప్పలరాజు

పలాస ఎంఈవోగా కృష్ణప్రసాద్‌కు అదనపు బాధ్యతలు

(శ్రీకాకుళం సిటీ): పలాస మండల విద్యాశాఖాధికారిగా వజ్రపుకొత్తూరు ఎంఈవో పైల కృష్ణప్రసాద్‌కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు శనివారం పాఠశాల విద్యాశాఖ కాకినాడ ఆర్జేడీ డి.దేవానందరెడ్డి ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ విషయాన్ని డీఈవో డా. ఎ.ప్ర భాకరరావు ఆంధ్రజ్యోతికి తెలిపారు.

హైస్కూల్‌కు రూ.లక్ష పరికరాల వితరణ

పలాస: కాశీబుగ్గ జడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి వరకు విద్యను అభ్యసించి అమెరికాలో స్థిరపడిన పలాస-కాశీబుగ్గ జంటపట్టణాలకు చెందిన ఎస్.రజని శనివారం హైస్కూల్‌కు రూ.లక్ష విలువైన సీలింగ్ ఫ్యాన్లు, ఎల్ఈడీ దీపాలు, ప్రయోగశాలకు చెందిన పరికరాలు, గ్రంథాలయానికి పుస్తకాలు, కంప్యూటర్ ల్యాబ్‌కు కుర్చీలు, డిజిటల్ పరికరాలు అందించారు. స్కూల్ ప్రార్థనా సమయంలో విద్యార్థుల సమక్షంలో వీటిని హెచ్ఎం ఆర్.అనంతరావుకు అందజేశారు. ఈ సందర్భంగా రజని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇక్కడ చదువుకున్న విద్యార్థులు దేశవిదేశాల్లో స్థిరపడి ఉన్నారన్నారు. ఈ సందర్భంగా రజని, ఆమె భర్త గంగరాజుకు ఘనంగా సత్కరించారు. స్కూల్ అభివృద్ధికి తమ సహకారం అందిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. కార్యక్రమంలో పీడీ హరిబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


సామగ్రి అందజేస్తున్న ఎన్ఆర్ఐ దంపతులు

ప్రమాదకరంగా గోతులు..

పలాస: స్థానిక సాయికాలనీకి వెళ్ల రహదారిలో కేటిరోడ్డు వద్ద పునాదులు తీసేందుకు పది అడుగుల మేరకు తీసిన గొయ్యిలో ఎటువంటి నిర్మాణాలు చేయకపోవడంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అందులో నీరు చేరింది. ప్రస్తుతం ఆ ప్రాంతంలో నీటిమడుగుగా మారడంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. రోడ్డుప్రక్కనే ఈ ప్రాంతం ఉండడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. కనీసం రక్షణ కవచం ఏర్పాటు చేసి ఉంటే బాగుండేదన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. దీనిపై మున్సిపల్ అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.


తవ్విన గోతిలో నీరుచేరి మడుగుగా మారిన దృశ్యం


సాయం అందజేస్తున్న రెవెన్యూ సిబ్బంది

చినవంక వీఆర్ఏ మృతి

పల్లిసారథి(వజ్రపుకొత్తూరు): చినవంక పంచాయతీ వీఆర్ఏగా పని చేస్తున్న బూరగాన తులసమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. తహసీల్దార్ ఎన్.రమణయ్య, డిప్యూటీ తహసీల్దార్ బి.అప్పలస్వామి, ఆర్ఐ రామకృష్ణలు సంతాపం ప్రకటించి దహన సంస్కారాల కోసం రూ.10వేలు ఆర్థికసాయం అందించారు.

ఒడిశా

కుండపోత


రోడ్లపై ప్రవహిస్తున్న వరద నీరు

రాయగడ: రాయగడలో శనివారం మధ్యాహ్నం కుండపోత వర్షం కురిసింది. దీంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. సుమారు గంటపాటు కురిసిన ఈ వర్షంతో కాలువలు పొంగి మురుగునీరు రోడ్లపై ప్రవహించింది. ఈ దుర్గంధం ఇండ్లలోనికి వ్యాపించడంతో ప్రజలు ముక్కు మూసుకోవల్సిన పరిస్థితి ఏర్పడింది. స్థానిక స్టేట్‌బ్యాంకువద్ద రోడ్డుపైకి నీరు చేరడంతో ఆ ప్రాంతమంతా చెరువును తలపించింది. దీంతో వాహనచోదకులు, ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు.

బీజేపీ నాయకుల రాస్తారోకో


రాస్తారోకో చేస్తున్న బీజేపీ నాయకులు

పర్లాకిమిడి : వంటగ్యాస్‌ను అధిక ధరకు విక్రయిస్తున్నారని బీజేపీ నాయకులు శనివారం పాతఫైర్‌స్టేషన్ జంక్షన్‌లో ఆందోళన చేపట్టి రాస్తారోకో నిర్వహించారు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వంటగ్యాస్‌పై రూ.30 నుంచి రూ.50 వరకూ ఎంఆర్‌పీ ధరపై అదనంగా తీసుకుంటున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు జి.వెంకటరమణ ఆరోపించారు. కార్యక్రమంలో బిజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం


ఆర్ఎంసీ ప్రాంగణంలో ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

పర్లాకిమిడి : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా పర్లాకిమిడి ఆర్ఎంసీ ప్రాంగణంలో ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలను జిల్లా ఫొటోగ్రఫీ సభ్యులు శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఫొటోగ్రఫీ అధ్యక్షుడు విశ్వనాథ్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టారు. పాతపట్నం, మెళియాపుట్టి, సారవకోట, కొత్తూరు మండలాలతో పాటు గజపతి జిల్లాకు చెందిన పలువురు ఫొటోగ్రాఫర్లు వారి వారి ఛాయాచిత్రాలను ప్రదర్శించారు. అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం పర్లాకిమిడి మీదుగా పాతపట్నంలో కూడా ర్యాలీ జరిపారు.

రాయగడ సిగలో ప్లానిటోరియం

కనుల ముందే సౌర మండలం

రాయగడ: అంతరిక్షంలోని గ్రహాల గమనం, సౌరమండల స్థితిగతులను కనుల ముందు సాక్షాత్కరింపజేసే ప్లానిటోరియం రాష్ట్ర రాజధాని భువనేశ్వర్ తర్వాత రాయగడలో ఏర్పాటు కావడం చాలా గర్వకారణమని రాజ్యసభ సభ్యులు నెక్కంటి భాస్కరరావు అన్నారు. శనివారం స్థానిక పురపాలక కార్యాలయ ఆవరణలో ఉన్న పాత కేంద్రీయ విద్యాలయ భవనంలో ఏర్పాటుచేసిన ప్లానిటోరియాన్ని ఎంపీ జిన్నుహిక్కాకతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పురపాలక టౌన్‌హాలులో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఈ ప్లానిటోరియం ఏర్పాటుతో విద్యార్థులు వైజ్ఞానికపరంగా సౌరమండలంలోని గ్రహాలు, నక్షత్రాలు స్థితిగతులను తెలుసుకోగలరన్నారు. నవీన్ సర్కారు రాయగడ జిల్లాను అన్ని విధాలా ప్రగతిపథంలో నడిపేందుకు దృఢ నిశ్చయంతో ఉందన్నారు. జిల్లాను పర్యాటకరంగంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. త్వరలో పట్టణాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రచిస్తున్నామని తెలిపారు. జిల్లా పాలనాధికారిణి పూనంగుహతపాస్‌కుమార్ మాట్లాడుతూ పెద్ద, పెద్ద నగరాల్లో ఉండే ప్లానిటోరియం మన పట్టణంలో ఏర్పాటు కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్లానటోరియంలో సోమవారం తప్ప మిగతారోజుల్లో ప్రతిరోజు 7 షోలు ప్రదర్శింపబడతాయన్నారు. ఈ ప్రదర్శనలు ఇంగ్లీషు, హిందీ ,ఒడియా భాషల్లో ఉంటాయన్నారు. కార్యక్రమంలో బిసంకటక్ ఎమ్మెల్యే జగన్నాధసారక, పురపాలక అధ్యక్షురాలు వి.గౌరిజయంతి, ఉపాధ్యక్షుడు డాక్టర్ నిరంజన్ బక్షిపాత్ర వివిధ విభాగాల అధికారులు, కౌన్సిలర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.


ప్లానిటోరియం ప్రారంభిస్తున్న జిన్ను, భాస్కరరావు తదితరులు

వేడిగంజి పడి విద్యార్థినికి గాయాలు

పర్లాకిమిడి : కాశీనగర్ కస్తూరిబా గాంధీ బాలికల వసతి గృహంలో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థిని సరోజిని శబర అనే బాలిక మోకాలిపై వేడి గంజి పడడంతో గాయాలపాలైంది. ఈ సంఘటన జరిగి నాలుగురోజులైనా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వసతి గృహ సిబ్బంది విద్యార్థినిచే అన్నం వండించి వార్చుతుండగా ఈ సంఘటన జరిగింది. దీంతో దగ్గరున్న ఆసుపత్రిలో విద్యార్థినికి చికిత్స జరిపించి వసతిగృహంలోకి తీసుకొచ్చారు. ఈ విషయం బయటకు తెలియడంతో విలేకరులు వసతిగృహానికి వెళ్లి విద్యార్థిని ప్రశ్నించారు. ఈ విషయం తెలుసుకున్న బీడీవో మనోరంజ్‌సాహు అక్కడకు వెళ్లి విద్యార్థిని ప్రశ్నించి బాలికను తిరిగి ఆసుపత్రికి తరలించారు. జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ అనంచరణ్‌పాత్రో బాలికను పరిశీలించి ఆమె పరిస్థితిపై వైద్యులు గోలక్‌మిశ్రోతో మాట్లాడారు. బాలిక కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరి వసతిగృహ సిబ్బంది తమకు తెలియజేయలేదని, ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని, లేదంటే ఆందోళన చేపడతానని అధికారులను హెచ్చరించారు.

అనారోగ్యంతో చిన్నారి మృతి

పర్లాకిమిడి : ప్రభుత్వ ఆసుపత్రిలో మూడురోజుల చిన్నారి శనివారం మృతిచెందింది. ఈ నెల 17వతేదీన గజపతి జిల్లా సైలాడకు చెందిన పద్మ అనే మహిళ ప్రభుత్వ ఆసుపత్రిలో బిడ్డకు జన్మనిచ్చింది. శుక్రవారం నుంచి పసిపాప అనారోగ్యంతో బాధపడుతున్నా వైద్యులు పట్టించుకోలేదని, ఈ కారణంగానే బిడ్డ మృతి చెందిందని బాధితురాలు బంధువులు ఆరోపిస్తున్నారు. దీనిపై జిల్లా ముఖ్య వైద్యాధికారిని ప్రశ్నించగా, ఈ విషయంపై దర్యాప్తు జరుపుతున్నామని, వివరాలు సేకరించి అధికారికి తెలియజేస్తామని తెలిపారు.

30 శాతం రాయితీపై వస్త్రాలు

రాయగడ: పట్టణంలో కో-ఆప్టెక్స్ 38 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 30 శాతం రాయితీపై వస్త్రాలు అందిస్తున్నామని కో-ఆప్టెక్స్ ప్రాంతీయ మేనేజర్ కె.అరుల్‌రాజన్ అన్నారు. వచ్చేనెల 14 వరకు రాయితీ అందిస్తున్నామన్నారు. ఈ రాయితీ కార్యక్రమాన్ని స్థానిక జీబీఎం ఉన్నతపాఠశాల తాత్కాలిక హెచ్ఎం బాబురావు మహంతి ప్రారంభించారు. కార్యక్రమంలో, రాజన్, ఉత్పత్తుల మేనేజర్ డి.రమణ, రాయగడ శాఖ మేనేజర్ బి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

పసిపాపను కాపాడిన చైల్డ్‌లైన్

పర్లాకిమిడి : మతిస్థిమితం లేని ఓ మహిళ బిడ్డను చేతపట్టుకొని గజపతి జిల్లా రామగిరి ప్రాంతంలో తిరుగుతుండగా గ్రామస్థులు గమనించి జిల్లా చైల్డ్‌లైన్ అధికారులకు సమాచారం అందించారు. జిల్లా చైల్డ్‌లైన్ అధికారి ప్రదీప్‌కుమార్ తన సిబ్బందితో ఆ గ్రామానికి చేరుకొని ఆ పాపను తీసుకున్నారు.

తప్పెవరిది?

● చెబుతున్నది ఒకటి.. జరుగుతున్నది మరొకటి ● 'కొవ్వాడ' భూసేకరణ పరిహారం పంపిణీలో అవకతవకలు

(రణస్థలం)

కొవ్వాడ అణుపార్కు భూసేకరణ పరిహారం పంపిణీ పారదర్శకంగా జరుగుతోంది. ఈ విషయంలో ఎవరికీ అనుమానాలు వద్దు. ఇది స్థానిక శాసనసభ్యుడు, రాష్ట్ర ఇంధనశాఖ మంత్రి కిమిడి కళావెంకటరావు పలుమార్లు చెప్పిన మాట.

రైతుల భూములకు సంబంధించి పక్కా జాబితా తయారు చేసి నష్టపరిహారం చెల్లిస్తున్నాం. ఎటువంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. రణస్థలం తహసీల్దార్ కె.శ్రీరాములు, కొవ్వాడ భూసేకరణ అధికారి సీతారామారావు పలుమార్లు చెప్పిన మాటలు.

అయితే, వాస్తవ పరిస్థితి వేరేలా ఉంది. దీనికి నిదర్శనమే కొవ్వాడ నష్టపరిహారం పంపిణీలో ఇద్దరు గ్రామ రెవెన్యూ అధికారులు సస్పెండ్ కావడం. కొవ్వాడ భూసేకరణకు సంబంధించి ప్రభుత్వం మంజూరు చేస్తున్న నష్టపరిహారంలో అవకతవకలు జరుగుతున్నాయని, పత్రికలు, ప్రతిపక్షనాయకులు గోలపెడుతున్నా పాలకులు, అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. వాస్తవంగా నష్టపరిహారం పంపిణీ విషయంలో స్థానిక రెవెన్యూ సిబ్బంది అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. తొలుత జిరాయితీ భూములకు పరిహారం ఇవ్వకుండా ఆక్రమణదారులు, డి-పట్టాదారులకు పంపిణీ చేశారు. ఇదే అక్రమాలకు బీజం వేసింది. రూ.లక్ష కోట్లతో నిర్మించనున్న అణుపార్కుకు 2,450 ఎకరాల భూమి అవసరం ఉంది. ఇందులో ప్రభుత్వ భూమి 1,474 ఎకరాలు, డి-పట్టా భూములు 650, జిరాయితీ భూములు 599 ఎకరాలు ఉన్నాయి. మిగతా భూమి ఆక్రమణలే. ఇప్పటి వరకు అధికారికంగా 432 ఎకరాల డి-పట్టా, ఆక్రమణ భూములకు సంబంధించి తొలివిడతగా రూ 39.6కోట్లు పరిహారం విడుదలైంది. ఇందులో 135 ఎకరాలకు రూ.10 కోట్లు చెల్లించారు. అయితే, కోటపాలెం, రామచంద్రాపురం, జీరుకొవ్వాడ, టెక్కలి రెవెన్యూ గ్రామాల పరిధిలో అసలు డి-పట్టాదారులకు బదులు వేరేవారు పరిహారం పొందారు. ఆ తరువాత నిజమైన డి-పట్టాదారులు రెవెన్యూ అధికారులను కలిసి దరఖాస్తు చేసుకున్నా పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు. వాస్తవానికి రెవెన్యూ పరిశీలకులు, తహసీల్దార్, భూసేకరణ అధికారులు ఆమోదం తెలిపిన తరువాత పరిహారం ఇవ్వాల్సి ఉంది. అయితే వీరందరికీ తెలియకుండా కోటపాలెం వీఆర్‌వో వై.జగన్నాథం, పిషిని వీఆర్‌వో వెంకటేశ్వరరావు నష్టపరిహారం పంపిణీలో అక్రమాలకు పాల్పడడం చర్చనీయాంశమైంది.దీంతో నిజమైన లబ్ధిదారులు కోర్టును ఆశ్రయించే ఆలోచనలో ఉన్నారు. ఇప్పటికైనా పంపిణీలో అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



కొవ్వాడ ప్రభుత్వ భూముల్లో ఎన్‌పీసీఐఎల్ బోర్డు పాతి, పూజలు చేస్తున్న దృశ్యం

నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి 23న లోక్ అదాలత్

కలెక్టరేట్ : వంశధార నిర్వాసితుల సమస్యలు పరిష్కరించేందుకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 23న లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ కె. ధనంజయరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కోర్టులో జరిగే ఈ అదాలత్‌లో నిర్వాసితులు తమ సమస్యలు విన్నవించుకోవచ్చునని తెలిపారు. కోర్టు తీర్పు నకనుగుణంగా నిర్వాసితులకు పరిహారం చెల్లిస్తామన్నారు.

పనుల వివరాలను మినిట్ బుక్‌లో నమోదు చేయండి

పాలకొండ టౌన్: మండలంలో చేపడుతున్న ఉపాధి హామీ పథకం పనుల వివరాలను, ఇతర అంశాలను తప్పనిసరిగా మినిట్ బుక్‌లో నమోదు చేయాలని జిల్లా ఉపాధి హామీ ఫైనాన్స్ మేనేజర్ వి.వి.గోపాలకృష్ణ తెలిపారు. శనివారం స్థానిక ఎన్ఆర్ ఈజీఎస్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం రికార్డులను పరిశీలించి మాట్లాడారు. గ్రామస్థాయిలో పనుల నిర్వహణ, చేపట్టిన వివరాలను విధిగా మినిట్‌బుక్‌లో పొందుపరచాలన్నారు. మండలంలో చేపట్టిన ఉపాధి హామీ పనులను పరిశీలించేందుకు కేంద్రం నుంచి ఒక బృందం వస్తుందన్నారు. బృందం సందర్శించే సమయానికి రికార్డులన్నీ సిద్ధం చేయాలన్నారు. ఆయనతో పాటు ఏపీవో ఆర్.సాగర్ ఉన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా ఉపాధి హామీ ఫైనాన్స్ మేనేజర్

ఈయూ రీజనల్ కార్యదర్శిగా కృష్ణమూర్తి

(శ్రీకాకుళం సిటీ) : ఏపీఎస్ ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ రీజనల్ (శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు) కార్యదర్శిగా భానూరు కృష్ణమూర్తి ఎన్నికయ్యారు. శ్రీకాకుళం ఈయూ కార్యాలయంలో శనివారం కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. రీజనల్ అధ్యక్షునిగా జి.రవికాంత్, గౌరవ అధ్యక్షునిగా ఎస్ఎస్ఆర్ శర్మ, ముఖ్యసలహాదారుగా కె.గణేశ్వరరావు, కోశాధికారిగా సీహెచ్ ప్రభావత్నాయక్ ఎన్నికయ్యారు. మరికొంతమందితో కూడా రీజనల్ కమిటీని ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.పద్మాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఈయూ ముఖ్యనేతలు పి.సత్యనారాయణ, సీహెచ్ వెంకటరావు, పి.భానుమూర్తి, ఎస్.అప్పారావు, ఎస్ఎస్ఆర్ శర్మ, కె.సుమన్‌తో పాటు రెండు జిల్లాల్లోని తొమ్మిది డిపోల కమిటీల నాయకులు పాల్గొన్నారు.

ANDHRA JYOTHI AJC CLASSIFIEDS
ఆంధ్రజ్యోతి ఆదివారం క్లాసిఫైడ్స్

Available Categories List
AUTOMOTIVE | HOME NEEDS
BUSINESS SERVICES | PROFESSIONAL SERVICES
BUILDING & CONSSTRUCTION | PEOPLE CARE
BEUTY & PERSONAL CARE | REAL ESTATE
COMPUTERS | TO-LET
CELL POINTS | TOURS &TRAVELS
EDUCATION | JOBS
HEALTH CARE | COLOUR CLASSIFIEDS & MORE

AGRICULTURE



శ్రీరామకృష్ణ ఇంజనీరింగ్, చౌక్‌బజార్, శ్రీకాకుళం. మావద్ద టెక్స్‌మో,ఆక్వాటెక్స్ పంపుసెట్‌లు రక్షా CPUC,UPVC పైపులు,ఆక్వాటెక్ వాటర్ ట్యాంకులు లభించును మీ పేర్ల సూర్యనారాయణ (రవి), 9246631400.
AJS-345123

రైతుమిత్ర, ప్రో॥ దోని కొండలరావు(బుజ్జి), బన్నువాడ వెళ్లేదారి టెక్కలి, మావద్ద ఎరువులు,పురుగు మందులు,విత్తనములు, స్ప్రేయర్స్, చెదల మందులు హోల్‌సేల్‌గా అమ్మబడును. సెల్:9440564232
AJS-

BUILDING MATERIALS



వెంకటపద్మ ఎంటర్‌ప్రైజెస్, చౌక్‌బజార్, శ్రీకాకుళం. మా వద్ద సిమెంట్, ఐరన్, బిర్లా వైట్, సిమెంట్ రేకులు హోల్‌సేల్ ధరలకే లభించును. 9440195080.
AJS-345124

మహేంద్ర స్టీల్ ఇండస్ట్రీస్, అన్ని రకముల S.S.పైపులు, TATA Steel Pipes తదితర సామాగ్రి సరసమైన ధరకే లభించును. రుప్ప చిన్న, సెల్: 9440001941, 9392119000.
AJS-345077

MARBLE & TILES

శ్రీ వినాయక టైల్‌మార్ట్, మావద్ద అన్ని కంపెనీల టైల్స్, మరియు శానిటరీ ఐటెమ్స్ అతి తక్కువ ధరలకే లభించును. ఫరీద్‌పేట గ్రామం, కొయిరాల జంక్షన్, దుర్గగుడి ప్రక్కన, ఎన్.హెచ్-5 రోడ్, శ్రీకాకుళం. ఫోన్: 9177705282, 9704715798.
AJS-305816

BUSINESS SERVICESS



పాన్‌కార్డ్ @ 120/- బ్యాంకు లావాదేవీలు, భూమి మరియు వాహనాల రిజిస్ట్రేషన్, ఉద్యోగ నిమిత్తం, ఆదాయ పన్ను చెల్లింపులు తదితర లావాదేవీలు కొరకు సంప్రదించండి... ప్రవీణ్ అసోసియేట్స్, కె.టి.రోడ్, పలాస. సెల్: 9989951999, 7842938938.
AJS-360611


శ్రీ సూర్య మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటి లిమిటెడ్ మా సొసైటి నందు రోజు వారి, నెలవారి,ఫిక్స్‌డ్ డిపోజిట్ మరియు నెలవారి వడ్డీ పొందే పథకాలు కలవు. శ్రీ సూర్య మేక్స్ లిమిటెడ్, నరసన్నపేట (శ్రీదేవి థియేటర్ దరి) సొసైటీనందు షేర్లు తీసుకున్నవారికి లాభాలు పంచడం సదుపాయం మరియు ఋణ సౌకర్యం కలదు.సెల్: 9154322733, 7659054394
AJS-360699

CLOTH STORES



అంధవరపు సత్యనారాయణ సన్, నెహ్రూరోడ్, శ్రీకాకుళం. మా వద్ద ఉప్పాడ, కంచి, ఫ్యాన్సీ, చేనేత చీరలు మరియు సూటింగ్ & షర్టింగ్స్ లభించును. సెల్: 9390016937.
AJS-345078

EDUCATION



నవ్యమైన బోధన... నాణ్యమైన విద్య... అమ్మఒడి ఇంగ్లీష్ మీడియం స్కూల్, శ్రీ సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ, రిజిష్టర్డ్ నెం. 412/2006, రోటరీనగర్, ఆర్.టి.సి.కాంప్లెక్స్ దగ్గర, టెక్కలి.
AJS-305894

రాజాం **"విజేత"** C/o సత్యడిగ్రీ కాలేజ్,రాజాం DSc-Long టర్మ్ బ్యాచ్ 01-01-2017 ఉ॥ 9గం॥లకు పంచాయితీ సెక్రటరీస్ నూతన బ్యాచ్ 01-01-2017 ఉ॥9గం॥ ప్రా॥ VRO,VRA, పాలిటెక్నిక్, APRJC,కానిస్టేబుల్స్ శిక్షణాసంస్థ. సెల్‌నెం.9948869900
AJS-360260

PLAY SCHOOL

మీ చిన్నారుల బంగారు భవిష్యత్తుకై... సంవత్సరం ఎనిమిది నెలల వయస్సు గల పసిపిల్లలకు ఆట పాటలతో లాలించి విద్యాబుద్ధులు నేర్పబడును. మీ చిన్నారుల బంగారు భవిష్యత్తుకు ఇదొక చక్కటి పునాది... లవ్లీ కిడ్స్ ప్లే స్కూల్, పి.ఎం.ఆర్.కాంప్లెక్స్, కె.టి.రోడ్, కాశీబుగ్గ, సెల్: 7386623343, 8790085670
AJS-360606

HINDI TUTION

హారిక హిందీ విద్యాలయం... హిందీ విద్వాన్, భూషణ్, విశారద పరీక్షల కొరకు సంప్రదించండి. ఎంతోమంది విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్‌ను అందించిన సంస్థ. రోటరీనగర్, కాశీబుగ్గ. సెల్: 9553868818
AJS-360607


COACHING CENTER

జగన్ కోచింగ్ సెంటర్-కాశీబుగ్గ 10వ తరగతి అర్హతతో SSC కానిస్టేబుల్స్,RRB, బ్యాంక్స్ etc ఉద్యోగాల శిక్షణకు క్లాసులు ప్రారంభమైనవి. హాస్టల్ వసతి కలదు. సెల్: 9866596316, 8886098976
AJS-360608

MAGAZINES SHOP

రాజా పాన్‌షాప్, నెహ్రూరోడ్, శ్రీకాకుళం. బ్యాంక్,రైల్వే,SSC మరియు EAMCET,NEET,IIT అన్ని పోటీ పరీక్షలకు మ్యాగ్జైన్స్ అమ్మకమునకు కలదు.సంప్ర॥: 8500324114
AJS-345131

HOTELS



హోటల్ రాయల్‌వింగ్స్ & న్యూ రిలాక్స్ ఇన్, వెజ్ & నాన్‌వెజ్ రెస్టారెంట్. రామలక్ష్మణ జంక్షన్ దగ్గర, శ్రీకాకుళం. మా వద్ద రుచికరమైన వంటలు లభించును. మరియు కేటరింగ్ సదుపాయం కలదు. సెల్: 9440105589
AJS-305817

ఆకాంక్ష హోటల్ & క్రరీపాయింట్, కాస్మోపాలిటన్ క్లబ్ ప్రక్కన, కిన్నెర థియేటర్ రోడ్డు పాత బస్టాండ్, శ్రీకాకుళం. మా వద్ద రుచికరమైన వంటలు లభించును. మరియు కేటరింగ్ సదుపాయం కలదు. సెల్: 9912999556.
AJS-345080

శ్రీ విజయలక్ష్మి ఫ్యామిలీ రెస్టారెంట్.. మా వద్ద రుచి, శుచికరమైన శాఖాహార, మాంసాహార పదార్థములు లభించును. రామతీర్థం రోడ్, రణస్థలం. సెల్: 9963656662.
AJS-305819


HOME NEEDS



PROVISIONS

SVR DEPARTMENTAL STORES మావద్ద మీ గృహ అవసరాలకు మరియు శుభకార్యములకు కావలసిన నాణ్యమైన కిరాణా సరుకులు, జనరల్ స్టోర్స్ సరసమైన ధరలకు లభించును. విశాఖ డైరి ప్రక్కన, బజారువీధి,నరసన్నపేట.
AJS-360413

GREETINGS



గాయత్రి ప్రైవేట్ ఐ.టి.ఐ. అడ్మిషన్లు ప్రారంభమైనవి. సీట్లు పరిమితం.మేనేజ్‌మెంట్ & స్టాఫ్. గాయత్రి ప్రైవేట్ ఐటిఐ, శ్రీకాకుళం. ఫోన్: 9440828366,9440321654
AJS-360412

కె.నారాయణరావు, ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల, పూతికవలస, సీతంపేట మండలం. 10వ తరగతి పరీక్షలు ఉత్తీర్ణులైన విద్యార్థినీ,విద్యార్థులకు ఇవియే మా శుభాకాంక్షలు.
AJS-360652

HEALTH



పచ్చకామెర్లకు మందు... దీర్ఘకాలిక ప్రాణాంతకమైన పచ్చకామెర్లు వ్యాధి నివారణకు పసరమందు ఇవ్వబడును. అపర్ణ దంతం నర్సింగ్ హోం, దంతంవీధి, కాశీబుగ్గ, సెల్: 9505141980
AJS-360609

డా॥ కమల్ విలేకర్స్ మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ ఇచ్చట డాక్టర్ ఎన్.టి.ఆర్.వైద్యసేవ, ఇ.హెచ్.ఎస్., డబ్ల్యు.జె.హెచ్.ఎస్. సేవలు ఉచితంగా అందించబడును. చిన్నబజార్, శ్రీకాకుళం. ఫోన్: 08942-222955.
AJS-305818

సుమిత్రా డాక్టర్స్ ప్లాజా, టెక్కలి,గైనిక్, జనరల్,ఆర్థో,న్యూరో,స్కిన్,ENT డెంటల్ డాక్టర్స్ అందుబాటులో ఉందురు. 08945-245066, సెల్: 8886347965.
AJS-305895

HOMEO

వివేకానంద కంప్యూటరైజ్డ్ హోమియో క్లినిక్. ఆస్థమా, బి.పి., షుగర్, ఆర్థరైటిస్, స్పాండిలైటిస్, స్త్రీల సమస్యలు, సంప్ర॥: డాక్టర్ కె.వివేకానంద, కొన్నావీధి, పి.ఎస్.ఎన్.ఎం. స్కూల్ ఎదురుగా, శ్రీకాకుళం. వి.ఎన్.రాజా కాంప్లెక్స్, ఆమదాలవలస. 9293763613
AJS-345132

JEWELLERY



ఆనందసాయి జ్యూయలర్స్, మావద్ద అన్ని రకముల బంగారు, వెండి ఆభరణములు లభించును. కిల్లాన కాంప్లెక్స్, పెట్రోమ్యాక్స్‌వీధి, శ్రీకాకుళం. ఫోన్: 08942-227345. ప్రొ: కిల్లాన తిరుమలరావు.
AJS-305815

శ్రీ కృష్ణా గోల్డ్ 91.6 కెడిఎం బంగారు ఆభరణములు, వెండి మరియు జాతిరాళ్లు మా ప్రత్యేకత. పెట్రోమ్యాక్స్‌వీధి, శ్రీకాకుళం. మీ... సతీష్, సెల్: 99086 96372.
AJS-345079

REAL ESTATES



సత్యసాయి కన్‌స్ట్రక్షన్స్, న్యూకాలనీ,నియర్ డైమాండ్‌పార్క్ B.M.P.S., మేడపైన SKLM. Satyanarayana.B., B.Tech Civil, B.L., Regd. కాంట్రాక్టర్ & కన్సల్టెంగ్ ఇంజనీర్ Building Plans,Approvals,Estimations 9849017375
AJS-345136

సాయిలోటస్ గార్డెన్స్, శ్రీకాకుళం. మా వద్ద అతి తక్కువ ధరలకే ప్లాట్స్ ఇన్‌స్టాల్‌మెంట్ బేసిస్‌లో లభించును. మరియు ప్రముఖ ప్రాంతాల్లో సరసమైన ధరలకు వాస్తుకు అనుకూలమైన స్థలాలు విక్రయించబడును. 8500487169
AJS-305820

ప్రకృతి ఎవెన్యూస్ వారి పైడిభీమవరం నందు బ్రహ్మపుత్ర మెగా వెంచర్‌లో (ఉడా ఎల్.పి.నెం: 126/2016) ప్లాట్లు తక్షణం రిజిస్ట్రేషన్ కలవు. మరియు ఇన్‌స్టాల్‌మెంట్స్ సౌకర్యం కలదు. కాంటాక్ట్: 7842585555.
AJS-305821

FLAT FOR SALE

శ్రీకాకుళం ఎన్.హెచ్-5 సాయి డెంటల్ కాలేజ్ ప్రక్కన, హైటెక్ ప్యారడైజ్ నందు ఉడా అప్రూవల్‌తో (1బి.ఆర్.- 7,82,000), (2బి.ఆర్. 10,88,000) ఫ్లాట్ అమ్మకమునకు కలవు. బ్యాంక్ లోన్ కలదు. 9959612342, 9848594947
AJS-345135

VIDEO & PHOTOGRAPHY



ప్రశాంత్ ఫోటో లామినేషన్.. ఫోటో ఫ్రేమింగ్ & లామినేషన్ ఫ్లెక్సీలు, ఫోటో వీడియోస్, శుభలేఖలు, ఫోటో ఆల్బమ్స్, హైపో లభించును. కె.టి.రోడ్, ఆంధ్రాబ్యాంకు జంక్షన్, కాశీబుగ్గ. సెల్: 9951155822, 8341171038
AJS-360610

WEDDING NEEDS



FUNCTION HALL

శ్రీ లక్ష్మీ శ్రీనివాస ఫంక్షన్‌హాల్ మీ వివాహాది శుభకార్యాలకు శ్రీకాకుళంలో అతిపెద్ద అనువైన ఎ/సి ఫంక్షన్‌హాల్. కిమ్స్ ఆసుపత్రి ఎదురుగా, న్యూ బ్రిడ్జి రోడ్, శ్రీకాకుళం. 9440196550.
AJS-345129

WANTED



విదేశాల్లో పని చేయుటకు వెల్డర్స్ & ఫిట్టర్స్ ,రిగ్గర్స్, హెల్పర్స్,మేషన్స్,కార్పెంటర్స్ మరియు హై కేటగిరి పనిచేయుటకు యువకులను లైసెన్సులు ఉన్న ఆఫీసులు ద్వారా పంపించబడును. శ్రీ అయ్యప్ప కన్సల్టెన్సీ, ప్రొ॥ రంగాల పుణ్యవాసులు,ఇచ్ఛాపురం(అరకభద్ర)సెల్:9704958604
AJS-360557

శ్రీ పంచముఖ టెక్నికల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ నందు వెల్డింగ్ & ఫిట్టింగ్ నేర్పించి గవర్నమెంట్ వారిచే గుర్తింపు పొందిన మేన్‌పవర్ ఆఫీస్ ద్వారాగా పనిచేయుటకు విదేశాలకు పంపించబడును. కె.బాలరాజు. సెల్: 9848609561,08947-321555. ఇచ్ఛాపురం
AJS-360564

ఉద్యోగ మేళా

ఇండియన్ గ్రూప్ ఆఫ్ కంపెనీలో SKLM లో పర్మినెంట్‌గా పనిచేయుటకు 50 మంది అభ్యర్థులు వెంటనే కావలెను. అర్హత 10th,ఇంటర్,ITI,డిగ్రీ,డిప్లమో P/F శిక్షణా కాలంలో 5500 తరువాత పర్మినెంట్ చేసి BM 20000+2వీలర్ సంపాదించుకొనవచ్చును.ఇంటర్వ్యూ ఈరోజు,రేపు(9542314896)
AJS-382830

PEOPLE CARE

పుట్టిన తేదీన బట్టి రాజకీయ,విదేశ, ఉద్యోగ, విద్య,వివాహములకు మరియు మీ పేరులోఉన్న దోశాలకు పరిష్కారం చెప్పబడును.సెల్ :9010168196 నాగలక్ష్మి జ్యోతిష్యాలయం
AJS

పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

గెస్ట్ లెక్చరర్ల నియామకానికి గ్రీన్ సిగ్నల్

● ఇంటర్‌లో పూర్తిస్థాయి బోధనకు అవకాశం
● జిల్లాలో 41 మందిని నియమించే అవకాశం

శ్రీకాకుళంసిటీ:జూనియర్ కళాశాలల్లో గెస్ట్ లెక్చరర్ల(అతిథి అధ్యాపకులు)ను నియమించుకునేందుకు ఇంటర్ బోర్డు నుంచి అనుమతి లభించింది. ఈ విషయాన్ని జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి బి.మల్లేశ్వరరావు ధ్రువీకరించారు. జిల్లాలో మొత్తం 43 జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఆయా కళాశాలల్లో ప్రత్యేక ఫండ్‌ను వినియోగించుకుని అతిథి అధ్యాపకులను నియమించుకోవాలని ఆయన సూచించారు. నిధులు లేని పక్షంలో ఇంటర్ బోర్డు కేటాయించనుంది. ప్రస్తుతానికి జిల్లా వ్యాప్తంగా 41 మంది గెస్ట్ లెక్చరర్ల అవసరం ఉంది. దీంతో గతేడాది పాఠాలు చెప్పిన గెస్ట్ అధ్యాపకులను పిలిచేందుకు నిర్ణయించారు. అయితే, గతంలో వీరికి గరిష్టంగా నెలకు రూ.10వేలు వేతనం అందజేయాల్సి ఉండగా ప్రభుత్వం ఒక్కరూపాయి కూడా ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో వారు ఈ ఏడాది వస్తారా? అన్నది సందేహమే.

తోటపల్లి పిల్లకాలువ ద్వారా సాగునీరు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



పిల్లకాలువ ద్వారా వస్తున్న నీరు

రేగిడి/ రాజాంరూరల్: తోటపల్లి 22 ఎల్ ఉప కాలువ నుంచి రాజాంతో పాటు, రేగిడి, సంతకవిటి మండలాలకు అధికారులు శనివారం సాగునీటిని విడుదల చేశారు. శుక్రవారం 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన 'పరిహారం చెల్లింపులో జాప్యం, పనుల్లో నిర్లక్ష్యం' అనే కథనంపై తోటపల్లి ఈఈ సీహెచ్ రామచంద్రరావు స్పందించారు. డీఈ ఎం.రజనీ, జేఈ సంతోష్‌రాజ్‌కుమార్‌తో కలిసి రేగిడి మండలంలోని బూరాడ, లక్ష్మణవలస, తాటిపాడు, తదితర గ్రామాల ఉప కాలువల నుంచి వచ్చిన సాగునీటిని పరిశీలించారు. సాగునీరు వెళ్లేందుకు ఎక్కడ సమస్యలు ఉన్నాయో గుర్తించారు. భూసమస్యలు ఉన్న రైతులతో మాట్లాడి పరిష్కరిస్తామని హామీనిచ్చారు. రాజాం మండలంలో 3,250 హెక్టార్లకు, రేగిడి మండలంలో 6వేలు, సంతకవిటి మండలంలో 2,300 హెక్టార్లకు ఉప కాలువ ద్వారా సాగునీరు పుష్కలంగా అందిస్తామని ఆయన చెప్పారు. తోటపల్లి ఉపకాలువ ద్వారా సాగునీరు రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మేలుజాతి ఆవుదూడల ఉత్పత్తికి
ఇంజక్షన్లు సిద్ధం

● పశుసంవర్ధకశాఖ జేడీ వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న జేడీ


జలుమూరు: మేలుజాతి ఆడ దూడల ఉత్పత్తికి సెక్సుడు సెమన్ ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నట్టు పశువసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ మెట్ట వెంకటేశ్వర్లు తెలిపారు. జలుమూరు పశువుల ఆసుపత్రిలో ఆయన శనివారం విలేఖరులతో మాట్లాడారు. ఇదివరకు ఆవులకు కృత్రిమ గర్భోత్పత్తి ఇంజక్షన్లు వేసినప్పుడు ఆడదూడలు, మగదూడల ఉత్పత్తి జరిగేదని తెలిపారు. అయితే, ప్రభుత్వం మగదూడలను తగ్గించి ఆడదూడల ఉత్పత్తిని పెంచేందుకు కొత్తగా సెక్సుడు వీర్యం ఇంజక్షన్ కనుగొన్నట్టు ఆయన పేర్కొన్నారు. దీని ధర వెయ్యి రూపాయలు కాగా 75 శాతం రాయితీపై 250 రూపాయలకే అందిస్తున్నట్టు చెప్పారు. జిల్లాలో 1500 డోసులు అందుబాటులో ఉంచామన్నారు. ఈ ఇంజక్షన్ల ద్వారా ఆడపెయ్యిలను ఉత్పత్తిచేసి పాడిపరిశ్రమ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయన రైతులను కోరారు. జిల్లాలో 16 పశువైద్యాధికారుల పోస్టులు, వివిధ కేటగిరీలకు చెందిన 102 సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నట్టు చెప్పారు. సమావేశంలో పశుసంవర్ధకశాఖ ఏడీ మంచు కరుణాకరరావు, పాతపట్నం ఏడీ మంద లోకనాథం, పశువైద్యాధికారి తిరుపతిరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైన్స్ సెమినార్

(శ్రీకాకుళం సిటీ)

జిల్లాలోని అన్ని యాజమాన్యాల పరిధిలోఉన్న 8, 9, 10 తరగతుల విద్యార్థులకు సైన్స్ సెమినార్ నిర్వహించనున్నట్టు జిల్లా విద్యాశాఖాధికారి ఆబోతుల ప్రభాకరరావు శనివారం తెలిపారు. 'స్వచ్ఛభారత్ సాధనలో శాస్త్ర, సాంకేతిక రంగాల పాత్ర, వాగ్దానాలు, సవాళ్లు' అనే అంశంపై విద్యార్థులు 8 నిమిషాల పాటు తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమంలో సెమినార్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. డివిజన్ స్థాయిలో ఆగస్టు 29న జరిగే ఈ సైన్స్ సెమినార్‌లో ప్రథమ, ద్వితీయ స్థానం సాధించినవారికి 31న శ్రీకాకుళం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి సెమినార్ నిర్వహిస్తామని డీఈవో వివరించారు.

● దోమ కాటు..ఆరోగ్యానికి చేటు
● నియంత్రణ చర్యలు తప్పనిసరి
● నేడు దోమల నివారణ దినోత్సవం



దోమలను తరిమేద్దాం!

హిరమండలం: ప్రాణాంతక వ్యాధులకు మూల కారణం దోమలు. చూడడానికి చిన్నదే అయినా.. దానివల్ల కలిగే నష్టం మాటల్లో చెప్పలేనిది. సాధారణ నుంచి విష జ్వరాల వరకూ రోగాలన్నింటినీ అవలీలగా వ్యాప్తి చేసే మహాచెడ్డ గుణం దాని సొంతం. దోమల నివారణకు ఏటా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ దాదాపుగా రూ.కోటి వెచ్చిస్తున్నా.. పరిస్థితిలో మార్పు కానరావడం లేదు. నేడు దోమల నివారణ దినోత్సవం సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.



● జిల్లాలో చర్యలు అంతంత మాత్రమే

జిల్లాలో దోమల నిర్మూలన చర్యలు అంతంతమాత్రంగానే సాగుతున్నాయి. వాటి నివారణకు మందులు కొనుగోలు చేయాల్సిన మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీలు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నాయి. ఇక డ్రైనేజీల్లో స్ప్రే తంతు తూతూ మంత్రంగానే సాగుతోంది. వేలాది రూపాయలతో కొనుగోలు చేసిన ఫాగింగ్ యంత్రాలు చాలా వరకు వినియోగానిని నోచుకోవడం లేదు. పంచాయతీల్లో కనీసం ఫినాయిల్ అయినా స్ప్రే చేస్తున్న దాఖలాలు లేవు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు వచ్చే సమయాల్లో మాత్రం బ్లీచింగ్ వేసి చేతులు దులుపుకుంటున్నారు. దీంతో పట్టణ, గ్రామీణ ప్రాంతవాసులకు దోమల బెడద తప్పడం లేదు.



అతి ప్రమాదకరమైన వ్యాధులను వ్యాపింపజేసే దోమలను నివారించేందుకు ప్రస్తుత మార్కెట్లో ఎన్నో ఎలక్ట్రానిక్ పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. మస్కిటో కాయిల్స్, మ్యాట్స్, క్రీమ్స్, స్ప్రేస్ వంటివి కూడా లభ్యమవుతున్నాయి. అయితే వాటిని సరైన పద్ధతిలో ఉపయోగించుకోకపోవడం వల్ల ప్రజలు కొత్త చిక్కులు కొనితెచ్చుకుంటున్నారు. మస్కిటో కాయిల్స్ వెలిగించిన పుడు దాని నుంచి వచ్చే రసాయనాల పొగవల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. మస్కిటో క్రీమ్స్ కూడా రసాయనాల మిశ్రమమే. దీనివల్ల చర్మ సంబంధిత వ్యాధులు కూడా వచ్చే ఆస్కారం ఉంది. దోమల బెడద నుంచి తప్పించుకోవాలంటే.. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతే ప్రధానమని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. ఖాళీ కొబ్బరిబొంబాలు, చెత్తాచెదారం, కాలువల్లో పూడికలు పేరుకుపోకుండా చూసుకోవాలని చెబుతున్నారు. అదేవిధంగా ఇంటి వాతావరణాన్ని శుభ్రంగా ఉంచడం ద్వారా కొంతవరకు దోమలను నివారించొచ్చని వారు తెలియజేస్తున్నారు.

దోమల్లో రకాలు.. కలిగే జబ్బులు

● **అనాఫిలెస్ దోమ:** ఇది కుట్టడం వల్ల మలేరియా వ్యాధి వస్తుంది. చలితో కూడిన జ్వరం, వాంతులు, స్పృహ కోల్పోవడం, ఫిట్స్ రావడం, మూత్రం ఎర్రగా రావడం ఈ వ్యాధి లక్షణాలుగా చెప్పొచ్చు.

● **క్యూలెక్స్ దోమ:** దీనివల బోదకాలి వ్యాధి వస్తుంది. చలి జ్వరం, కాళ్లు, చేతులు, వృషణాల వాపు వంటివి ఈ వ్యాధి లక్షణాలు.

● **ఎడిస్ ఈజిప్టు దోమ:** ఈ దోమలు రోజూ ఉదయం 7 గంటల వరకు సాయం త్రం 7 గంటల సమయాల్లో మాత్రమే కుడ తాయి. మంచి నీళ్లలో, కుండీల్లో, విండో కర్టన్స్‌లో, బాత్‌రూమ్‌లో, పడేసిన టైర్లలో ఎక్కువగా ఉంటాయి. ఇవి కుట్టడం వల్ల చికున్ గున్యా, డెంగ్యూ వంటి వ్యాధులు వస్తాయి. జ్వరం, చలి, తలనొప్పి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. దీన్ని బోన్ బ్రేక్ జ్వరం అంటారు. మొదటి మూడు రోజులు ఎక్కువగా ఉంటే 4,5,రోజుల్లో జ్వరం తీవ్రత తగ్గుతుంది. మళ్లీ కొంచెంగా ఉంటుంది. దీన్నే శాడిల్ బ్రేక్ జ్వరం అంటారు. ఈ పరిణా మాల వల్ల తెల్ల రక్త కణాలు తగ్గిపోతాయి. ఈ లక్షణాలు గుర్తించి ప్లేట్‌లెట్స్ ఎక్కించు కుంటే ఆ వ్యాధి నుంచి బయటపడతారు.

● **క్యూలెక్స్ ట్రైటానికో రింక్టస్ దోమ:** దీనివల్ల మెదడువాపు వ్యాధి వస్తుంది. ఇది 7 నుంచి 12 ఏళ్ల లోపు ఉన్న వారికి వస్తుంది. జ్వరం, కనుగుడ్లు తేలేయడం, ఫిట్స్ స్పృహ కోల్పోవడం, తలనొప్పి వంటివి ఈ వ్యాధి లక్షణాలు.



● దోమల నివారణ ఇలా...

● దోమ తెరలను వాడాలి.
● ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.
● ఇంట్లో ఎక్కువగా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి.
● ఇంటిలో ఎప్పుడూ చల్లటి గాలి, వెలుతురు ప్రసరించేలా చూసుకోవాలి.
● రోజూ నేలను క్రిమి సంహారక ద్రవంతో శుభ్రం చేసుకోవాలి.
● ఇంటి పరిసర ప్రాంతాల్లో ఉండే డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలి.



గ్రామాల్లో పారిశుధ్య లోపం (ఫైల్)



● ఐటీఐ పూర్తిచేసిన వారికి నైపుణ్యావకాశాలు ● ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుంటే..చెంతకే ఉద్యోగావకాశాలు ● సిక్కోలు జిల్లాలో వేలాదిమందికి ప్రయోజనం

నైపుణ్యం కీలకం

(శ్రీకాకుళం సిటీ)

'ఐటీఐ, డిప్లమో కోర్సులు పూర్తిచేశాం. కానీ ఉద్యోగాలు లభించడం లేదు. అప్రంటీస్‌షిప్ కంపెనీలు అవకాశాలు కల్పించడం లేదు. కోర్సు పూర్తయినా ఎంతకాలం ఉద్యోగాల కోసం ఎదురుచూడాలో అర్థం కావడం లేదు.' ఇదీ ఐటీఐ పూర్తిచేసిన అభ్యర్థుల ఆవేదన

'ఐటీఐ, డిప్లమో పూర్తిచేసిన విద్యార్థులకు మా కంపెనీల్లో ఉద్యోగాలు కల్పిస్తాం. అయితే వారు ఏ ట్రేడ్‌లో చదివారో అందుకు తగ్గ నైపుణ్యాలు ఉండడం లేదు. అలాంటి వారికి ఉద్యోగావకాశాలు కల్పిస్తే కంపెనీలు నష్టపోవాల్సి ఉంటుంది. కాబట్టి ఐటీఐ పట్టా మాకు ముఖ్యం కాదు...నైపుణ్యం కలిగిన వారే ముఖ్యం.' ఇదీ ఇటీవల శ్రీకాకుళంలో వివిధ ప్రాంతాల్లో జాబ్‌మేళాలు నిర్వహించిన పరిశ్రమల యజమానుల మాట....

సాంకేతిక, వృత్తి విద్యాకోర్సులు పూర్తిచేసుకున్న వారిలో పరిశ్రమలకు అవసరమయ్యే నైపుణ్యాలు ఉండడం లేదు. దీంతో పూర్తి చేసిన చదువులు వారి ఉపాధికి భరోసా ఇవ్వలేకపోతున్నాయి. అయితే ఇక అలాంటి ఇబ్బందులకు ప్రభుత్వం చెక్ చెప్పనుంది. మేకిన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా సాంకేతిక, వృత్తి విద్యా కోర్సుల్లో ఉత్తీర్ణులైన యువతకు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకునే చక్కటి అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ప్రతి విద్యార్థికీ అప్రంటిస్‌షిప్ కల్పించడంతో పాటు ఐటీఐ, డిప్లమో పూర్తిచేసిన వారికి నైపుణ్యంతో పాటు ఉపాధి కల్పించబోతోంది.

● దేశంలో ఎక్కడైనా....

గడిచిన ఏడాది వరకూ ఐటీఐ పూర్తిచేసిన వారికి కొన్ని పరిశ్రమలు ప్రత్యేక అంశాలను పరిగణనలోకి తీసుకుని అప్రంటిస్‌షిప్ అవకాశం కల్పించేవి. నూతనంగా వచ్చిన కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా ఏ ప్రాంతంలోని ఎక్కడైనా తమ ట్రేడ్‌కు సంబంధించిన పరిశ్రమలో విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవచ్చు. అప్రంటిస్‌షిప్‌నకు ఒక్కో విద్యార్థికి సర్కార్ నెలకు రూ.1500 వంతున అందజేస్తుంది. మరికొంత పరిశ్రమల ద్వారా అందించబోతోంది.



నమోదు ఇలా....

జాతీయస్థాయిలో మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఆధ్వర్యంలో ఎస్‌సీవీటీ...ఎంఐఎస్ అనే పోర్టల్ ద్వారా అప్రంటిస్‌షిప్‌నకు యువతకు అవకాశం కల్పిస్తోంది. గూగుల్ సెర్చి ఇంజిన్‌లో ఎన్‌సీవీటీ ఎంఐఎస్ అని టైప్ చేస్తే ఆ వెబ్‌సైట్ ప్రత్యక్షమవుతుంది. సులభంగా వివరాలు నమోదు చేసుకునేలా దానిని రూపకల్పన చేశారు. ఈ పోర్టల్‌లో దేశ వ్యాప్తంగా ఉన్న భారీ, మధ్య తరగతి, చిన్న తరహా పరిశ్రమలు తమకు అవసరమైనంత మందిని శిక్షణకు ఆహ్వానిస్తాయి.

ఇదో మంచి అవకాశం



ఇప్పటివరకూ ఐటీఐ విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యకు మంచి పరిష్కారం లభించినట్టయింది. కోర్సు పూర్తిచేసిన విద్యార్థి దేశంలో ఎక్కడైనా అప్రెంటిస్‌షిప్ చేసే అవకాశం ప్రభుత్వం కల్పించడం హర్షణీయం. ప్రతి విద్యార్థి సాంకేతిక విద్యను అభ్యసించడమే కాకుండా నైపుణ్యాలను పెంచుకోవాలి. అప్పుడే అనుకున్న లక్ష్యాలు సాధించొచ్చు. ఏ సంస్థలోనైనా అప్రెంటిస్‌షిప్ చేసిన వారికే అధిక ప్రాధాన్యం ఇస్తారు.

- కె.రామకృష్ణ, జిల్లా ఐటీఐల కన్వీనర్

● జిల్లాలో పరిస్థితి ఇదీ....

శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా 5 ప్రభుత్వ , 17 ప్రయివేటు ఐటీఐలు ఉన్నాయి. ఇందులో ఏటా మూడు వేల మంది విద్యార్థులు సాంకేతిక విద్యను అభ్యసిస్తున్నారు. మేకిన్ ఇండియాలో భాగంగా వీరందరికీ అప్రెంటిస్‌షిప్ సమస్య తొలగనుంది. ఉపాధికి మార్గం సుగమమవుతుంది.

● విద్యార్థుల్లో నూతనోత్సాహం...

ఐటీఐ పూర్తయిన తర్వాత ఉపాధి అవకాశాలు లేక విద్యార్థులు తీవ్ర నిస్పృహకు గురవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం అప్రెంటిస్‌షిప్ విషయంలో తీసుకున్న ఈ నిర్ణయం వారిలో నూతనోత్సాహం నింపుతోంది. వాస్తవంగా ఐటీఐ పూర్తిచేసిన వారు కళాశాల చుట్టూ తిరుగుతుంటారు. ఇప్పుడు ఆ సమస్యను ప్రభుత్వం తీర్చింది. దేశంలో ఎక్కడైనా అప్రంటిస్‌షిప్ చేసుకునే అవకాశం కల్పించడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న తర్వాత దేశంలో ఎక్కడైనా అప్రెంటిస్‌షిప్ చేసుకోవచ్చునని ప్రభుత్వం చెప్పడం వల్ల ఐటీఐ విద్యార్థుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.



పంతులపేట పాఠశాల

పంతులపేట పాఠశాలకు

అరుదైన గుర్తింపు

● స్వచ్ఛభారత్ మిషన్ అవార్డుకు ఎంపిక
● సర్వత్రా హర్షాతిరేకాలు

ఆమదాలవలస: ఆమదాలవలస పురపాలక సంఘం స్వచ్ఛభారత్ వైపు అడుగులు వేస్తోంది. పారిశుధ్యానికి పెద్దపీట వేస్తోన్న మున్సిపాల్టీకి నేడు అరుదైన గుర్తింపు లభించింది. పురపాలక సంఘం 5 వార్డులోని పంతులపేట ప్రాథమిక పాఠశాల స్వచ్ఛభారత్ మిషన్ అవార్డుకు ఎంపికైంది. జిల్లా స్థాయిలో ఈ ఒక్కపాఠశాల ఎంపిక కావడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ప్రతిష్టాత్మక అవార్డుతో ఆమదాలవలస పురపాలక సంఘం ప్రతిష్ట పెరగనుండగా, మిగతా స్కూళ్లకు ఆ పాఠశాల ఆదర్శంగా నిలిచింది. ఈ పాఠశాలలో గతంలో పనిచేసిన ఉపాధ్యాయుడు సీపాన కృష్ణమూర్తి పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పచ్చదనం పెంపునకు విశేష కృషి చేశారు. ఇతర ఉపాధ్యాయుల సహకారంతో పంతుల పేట స్కూల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దారు.



పాఠశాల ఆవరణలో మొక్కలు

ఆనందంగా ఉంది



స్వచ్ఛభారత్ అవార్డుకు జిల్లాస్థాయిలో ఆమదాలవలస పాఠశాల ఎంపిక కావడం ఆనందంగా ఉంది. దేశంలో 75 పాఠశాలలు ఎంపిక కాగా అందులో ఆమదాలవలస స్థానం దక్కించుకోవడం గొప్ప విషయం. మిగిలిన పాఠశాలలు కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలి.

- తమ్మినేని గీత, మున్సిపల్ చైర్‌పర్సన్, ఆమదాలవలస

అందరి సహకారంతోనే ...



పంతులపేట పాఠశాలను స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధుల సహకారంతో అభివృద్ధి చేశాను. విద్యార్థులకు మరుగుదొడ్లు ఏర్పాటు చేయడంతో పాటు పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేశా. తాగునీటి వసతి కల్పనతోపాటు, పచ్చదనం పెంపునకు చర్యలు తీసుకున్నాం.

- ఎస్.కృష్ణమూర్తి, విశ్రాంత ఉపాధ్యాయుడు



జలమయమైన రహదారిలో వాహన రాకపోకలు ఇలా..

విస్తారంగా వర్షాలు



ఆర్టీసీ కాంప్లెక్స్‌లో నిలిచిన వర్షపునీరు

(శ్రీకాకుళం సిటీ)

జిల్లావ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. శనివారం శ్రీకాకుళంతోపాటు పాలకొండ, టెక్కలి డివిజన్ లలో దాదాపు అన్ని మండలాల్లో మంచి వర్షపాతం నమోదైంది. గత ఐదురోజులుగా నిరంతరం వర్షాలు కురుస్తుండడంతో ఖరీఫ్ సేద్యానికి మంచిరోజులు వచ్చినట్టయింది. అన్నదాతలు పొలంపనుల్లో పూర్తిస్థాయిలో నిమగ్నమయ్యారు. ఎరువులు, క్రిమిసంహారక మందుల కొనుగోళ్లలో బిజీగా ఉన్నారు. ఇదే రీతిలో వర్షంపడితే మంచి దిగుబడులు సాధిస్తామని రైతులు భావిశిస్తున్నారు.



ప్రధాన రహదారిపై వర్షపు నీరు ఇలా...

పొంచి ఉన్న వ్యాధుల ముప్పు

ఎడతెరిపి లేని వర్షాల కారణంగా జిల్లావ్యాప్తంగా పారిశుధ్యం క్షీణిస్తోంది. శ్రీకాకు ళం జిల్లాకేంద్రంతో పాటు మండలకేంద్రాలు, మున్సిపాలిటీలు, గ్రామాలు మురుగు కూపాలుగా మారుతున్నాయి. పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా పూర్తిచేయకపోవడంతో రహదారులపైనే మురుగు ప్రవహిస్తోంది. దీంతో వ్యాధులు ముసురుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్థానిక సంస్థలు, వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తం కాకపోతే భారీమూల్యం చెల్లించే అవకాశాలు కనిపిస్తున్నాయి.



వర్షంలో చిన్నారులు ఇలా..







పాతటైర్లు, బాటిళ్లలో వివిధ రకాల పూలమొక్కలు పెంచుతున్న దృశ్యం

మొక్కల పెంపకానికి.. కాదేదీ అనర్హం

● పాత వస్తువుల్లో పూలమొక్కల పెంపకం
● ఆదర్శంగా నిలుస్తున్న సోంపేట వాసి

సోంపేట : ప్రతి ఇంటిముందు పూల మొక్కలు ఉంటే ఆ అందమే వేరు. అయితే పట్టణాల్లో ఈ అవకాశం చాలా తక్కువగా ఉంటుంది. ఖాళీ స్థలం లేకపోవడంతో మొక్కలు నాటడం కుదరదు. అయితే సోంపేటకు చెందిన ఆటోమెకానిక్ దుర్యోధన మాత్రం పూల మొక్కల పెంపకంపై ఉన్న ఆసక్తిని చంపుకోలేక కొత్తగా ఆలోచించాడు. తన ఇంటి ముందు ఉన్నషెడ్‌లోనే పాతవస్తువుల్లో పూలమొక్కలు పెంపకం చేపట్టాడు. వాడివదిలేసిన టైర్లు, పాత వాటర్ బాటిళ్లు, ఇంజిన్ ఆయిల్ బాటిళ్లు, వాటర్ ట్యాంకులు వంటి వాటిల్లో మట్టివేసి మొక్కలు నాటాడు. టైర్లలో బెండ, పెసర, జొన్న, కరివేపాకు, మిరప, చిక్కుడు తదితర కూరగాయల మొక్కలు వేశాడు. మొత్తమ్మీద దుర్యోధన పాత వస్తువులను పారేయకుండా వాటిల్లో పలు మొక్కలను పెంచుతూ ఆదర్శంగా నిలుస్తున్నాడు.







షెడ్ వద్ద పూలమొక్కలు (ఇన్‌సెట్లో) దుర్యోధన, మెకానిక్

డబ్ల్యూహెచ్ఓ రాయబారి మిల్కాసింగ్

కరెంట్ అఫైర్స్


రామచంద్రారెడ్డి ఉప్పుల

అంతర్జాతీయం

పోలియో రహిత దేశంగా సోమాలియా

ప్రపంచ ఆరోగ్య సంస్థ సోమాలియాను పోలియో రహిత దేశంగా ఆగస్టు 13న ప్రకటించింది. మూడేళ్లగా సోమాలియాలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆఫ్ఘనిస్థాన్, నైజీరియా, పాకిస్థాన్‌లలో మాత్రమే పోలియో కేసులు నమోదవుతున్నాయి. సోమాలియాలో చివరిగా 2014లో పోలియో కేసు నమోదైంది. సోమాలియాను పోలియో రహిత దేశంగా ప్రకటించినా వ్యాధికి గురయ్యే అవకాశాలు ఉన్నందువల్ల టీకాలను నిరంతరం అందించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది.

బార్సిలోనాలో ఉగ్రదాడి



స్పెయిన్‌లోని బార్సిలోనాలో ఆగస్టు 17న ఉగ్రవాదులు జరిపిన దాడిలో 13 మంది మరణించారు. బార్సిలోనాలోని లస్ రంబ్లస్ రహదారిలో ఉగ్రవాదులు వ్యానుతో పాదచారుల పైకి దూసుకెళ్లడంతో పలువురు గాయపడ్డారు. దాడి తమ పనేనని ఐసిస్ ఉగ్రవాద సంస్థ ప్రకటించింది. పోలీసులు ఐదుగురు ఉగ్రవాదులను కాల్చి చంపారు. పర్యాటకులు, జనసంచారంతో ఉండే ఈ దారిని దాడికి ఉగ్రవాదులు ఎన్నుకొన్నారు. 2004లో స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో అల్‌ఖైదా ప్రేరేపిత ఉగ్రవాదులు రైళ్లలో పేలుళ్లకు పాల్పడటంతో 191 మంది మరణించారు.

అమెరికా ఉగ్ర జాబితాలో 'హిజ్బల్ ముజాహిదీన్'

కశ్మీర్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హిజ్బుల్ ముజాహిదీన్‌ను విదేశీ ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించింది. హిజ్బుల్ అధిపతి సయ్యద్ సలావుద్దీన్‌ను రెండు నెలల క్రితం అంతర్జాతీయ ఉగ్రవాదిగా అమెరికా ప్రకటించింది. 1989లో ఏర్పాటైన హిజ్బుల్ కశ్మీర్‌లో పెద్ద ఉగ్రవాద సంస్థల్లో ఒకటి. తాజా ప్రకటనతో ఆ సంస్థకు నిధుల సమీకరణ కష్టతరం కానుంది. ఆంక్షల కారణంగా హిజ్బుల్‌పై చట్టపరమైన సంస్థలు చర్యలు చేపట్టడానికి వీలుంటుంది.

పురస్కారం

శంకర్‌రావుకు రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకం

ఛత్తీస్‌గఢ్ పోలీస్ జవానుకు ఈ ఏడాది అత్యున్నత పోలీస్ పురస్కారం లభించింది. కమాండర్ శంకర్‌రావుకు మరణానంతరం 'రాష్ట్రపతి పోలీస్ శౌర్య' పతకాన్ని ప్రకటించారు. 2015లో నక్సల్స్‌తో జరిగిన పోరులో ఛత్తీస్‌గఢ్ పోలీస్ ప్లటూన్ కమాండర్ శంకర్‌రావు ప్రాణాలు కోల్పోయారు. పోలీస్ విభాగంలో అత్యున్నత పురస్కారంగా భావించే రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకాన్ని పొందారు.

ఐదుగురికి 'కీర్తిచక్ర'

శాంతి సమయంలో సైనికులకు ఇచ్చే రెండో అత్యున్నత పురస్కారం 'కీర్తిచక్ర'కి ఈ సారి ఐదుగురిని ఎంపిక చేశారు. వీరిలో ముగ్గురికి మరణానంతరం ప్రకటించారు. వారిలో గూర్ఖా రైఫిల్స్‌కి చెందిన హవాల్దార్ గిరిస్ గురుంగ్, నాగా రెజిమెంట్‌కు చెందిన మేజర్ డేవిడ్ మన్లుం, సీఆర్పీఎఫ్ 49వ బెటాలియన్ కమాండెంట్ ప్రమోద్ కుమార్ ఉన్నారు. గార్వాలా రైఫిల్స్‌కు చెందిన మేజర్ ప్రీతం సింగ్, సీఆర్పీఎఫ్ సీనియర్ అధికారి చేతన్‌కుమార్ చీతా కీర్తిచక్ర పొందిన మిగిలిన ఇద్దరు.

జాతీయం

రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల దిగుబడి

దేశంలో ఆహార ధాన్యాల దిగుబడి 2016-17 సంవత్సరంలో రికార్డు స్థాయిలో నమోదైంది. 2016-17 మొత్తం 27.56 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయినట్లు కేంద్రం ఆగస్టు 16న ప్రకటించింది. 2015-16లో 25.17 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల దిగుబడి వచ్చింది. వరి దిగుబడి 10.41 కోట్ల టన్నుల నుంచి 11.01 కోట్ల టన్నులకు పెరిగింది. గోధుమలు 9.29 కోట్ల టన్నుల నుంచి 9.83 కోట్ల టన్నులకు, పప్పు ధాన్యాలు 1.63 కోట్ల టన్నుల నుంచి 2.29 కోట్ల టన్నులకు పెరిగింది. చెరకు ఉత్పత్తి 11.98 శాతం మేర పడిపోయింది. పత్తి ఉత్పత్తి 3.01 కోట్ల బేళ్ల నుంచి 3.30 కోట్ల బేళ్లకు పెరిగింది.

ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా రాజీనామా



ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా తన పదవికి ఆగస్టు 18న రాజీనామా చేశారు. సీఈవోగా తప్పుకొన్న సిక్కాను కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్‌గా నియమించారు. తాత్కాలిక సీఈవో & ఎండీగా యూబీ ప్రవీణ్ రావును నియమించారు. 2014 జూన్ 12న సిక్కా ఇన్ఫోసిస్ సీఈవో & ఎండీగా బాధ్యతలు చేపట్టారు. 1986లో ఇన్ఫోసిస్‌లో చేరిన ఆయన ప్రస్తుతం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సీఐఐ నేషనల్ కౌన్సిల్, నాస్కామ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ప్రవీణ్ సభ్యుడిగా ఉన్నారు. ఇన్ఫోసిస్ బీపీవోకు కూడా ప్రవీణ్ చైర్మన్.

డబ్ల్యూహెచ్ఓ రాయబారి మిల్కాసింగ్

పరుగుల వీరుడు మిల్కాసింగ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ సౌహార్ద రాయబారిగా నియమితులయ్యారు. దక్షిణాసియా ప్రాంతంలో శారీరక శ్రమ పెంపుదల ఆవశ్యకతపై ప్రచారం చేయడానికి మిల్కాను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపిక చేసింది. ఈ ప్రాంతంలో 2025 నాటికి శారీరక శ్రమ 90 శాతం ఉండేలా, అంటువ్యాధులు కాని రోగాల విస్తృతిని 25 శాతానికి పరిమితం చేసేలా డబ్ల్యూహెచ్ఓ కార్యాచరణ రూపొందించింది. దీనికి ప్రచారకర్తగా మిల్కాను నియమించింది.

క్రీడలు

బల్గేరియా ఓపెన్ విజేత లక్ష్యసేన్



బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత యువ క్రీడాకారుడు లక్ష్యసేన్ నిలిచాడు. బల్గేరియా రాజధాని సోఫియాలో జరిగిన టోర్నీ పురుషుల సింగిల్స్ ఫైనల్లో లక్ష్యసేన్ 18-21, 21-12, 21-17తో క్రోయేషియాకు చెందిన రెండో సీడ్ డుర్‌కిన్ జాక్‌పై గెలిచి టైటిల్ సొంతం చేసుకొన్నాడు. లక్ష్యకు ఇది రెండో అంతర్జాతీయ టైటిల్. గతేడాది ఇండియా ఇంటర్నేషనల్ సిరీస్ టైటిల్‌ను గెలుచుకొన్నాడు. ప్రస్తుతం జూనియర్ ప్రపంచ నెంబర్ వన్‌గా ఉన్న లక్ష్యసేన్‌కు సీనియర్ విభాగంలో ఇది రెండో అంతర్జాతీయ టైటిల్.

శ్రీలంకతో టెస్ట్ సిరీస్ క్లీన్‌స్వీప్



శ్రీలంకతో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. విదేశీ గడ్డపై మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన తొలి భారత జట్టుగా కోహ్లీ సేన ఘనత సాధించింది. 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్' శిఖర్ ధావన్‌కు, 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు హర్దిక్ పాండ్యకు లభించింది. చివరి టెస్టులో భారత ఇన్నింగ్స్ 171 పరుగులతో విజయం సాధించింది. తాజా విజయంతో టెస్టు ర్యాంకింగ్‌లో భారత్ 125 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

రోజర్స్ కప్ విజేత అలెగ్జాండర్

వింబుల్డన్ గెలిచి మంచి ఫామ్‌లో ఉన్న రోజర్ ఫెదరర్‌ను రోజర్స్ కప్ ఫైనల్లో జర్మనీ యువ ఆటగాడు అలెగ్జాండర్ జ్వెరెవ్ ఓడించాడు. మాంట్రియాల్‌లో జరిగిన ఫైనల్లో జ్వెరెన్ 6-3, 6-4 తేడాతో ఫెదరర్‌ను ఓడించి కప్ గెలుచుకొన్నాడు. ఈ విజయంతో అలెగ్జాండర్ ప్రపంచ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో ఏడో స్థానానికి చేరుకొన్నాడు.

స్వయం ఉపాధి


మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

కారప్పూస, బూందీ, మురుకులు, మిక్చర్ వంటి సంప్రదాయ చిరు ఆహార పదార్థాలు; ఆలు చిప్స్, ఫ్రెంచి ఫ్రైస్, కుర్‌కురే, ఫ్రెయూమ్స్ వంటి ఆధునిక టైంపాస్ స్నాక్స్ గురించి మనందరికీ తెలుసు. వీటిలో కొన్ని వంటనూనెలో ఫ్రై చేసినవి కాగా మరికొన్ని ఎక్స్‌ట్రూడెడ్ ఆహార పదార్థాలు. మధ్యాహ్న సమయంలో టీ తోపాటు స్నాక్స్‌గా/ టైంపాస్ స్నాక్స్‌గా వీటిని ఎక్కువగా తింటుంటారు. ఈ ఆహార పదార్థాలు రుచిగా ఉన్నప్పటికీ కొన్ని రకాల అనారోగ్యాలకు కారణమౌతున్నాయి. అందుకే వీటికి ప్రత్యామ్నాయంగా సహజమైన గింజలను లేదా నట్స్‌ను తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. జీడిపప్పు, వేరుశనగ గింజలు, బఠాణీలు వంటివి మంచి బలవర్ధకమైన

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్



పోషకవిలువలు ఉన్న నట్స్/ గింజలుగా పరిగణించవచ్చు. వీటిలో తక్కువ కార్బొహైడ్రేట్స్, అధిక పీచు పదార్థం, అధిక కేలరీల శక్తితోపాటు అధికంగా అన్‌శాచురేటెడ్ కొవ్వు ఉంటాయి. అందుకే ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా పుష్టిగా ఉంచేందుకు తోడ్పడతాయి. వేరు శనగ గింజల్లో ఉండే మోనోశాచురేటెడ్ ఫాటీ యాసిడ్స్, రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడానికి తోడ్పడుతున్నట్లు పరిశోధనల్లో వెల్లడయింది. అంతేకాకుండా వీటిలో పుష్కలంగా ఖనిజాలు, విటమిన్లు ఉండటం వల్ల ప్రతిరోజూ పిడికెడు వేరుశనగ గింజలను తినడం ఆరోగ్యానికి మంచిదని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. జీడిపప్పులో అధిక అన్‌శాచురేటెడ్ కొవ్వు, విటమిన్ ఇ, మెగ్నీషియం, జింక్ ఖనిజాలు అధికంగా ఉంటాయి. జీడిపప్పును తినడం వల్ల గుండె సంబంధ వ్యాధులు రాకుండా నివారించవచ్చని, మధుమేహాన్ని కూడా రానివ్వదని పరిశోధకులు తెలియజేస్తున్నారు. బఠానీల్లో ఎముకల వృద్ధికి తోడ్పడే విటమిన్ కె, మాంగనీస్ ఖనిజాలు అధికంగా ఉంటాయి.

రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్: ఇటీవల మనదేశంలో ప్యాక్‌డ్ ఫుడ్ వినియోగం గణనీయంగా పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం రెడీ - టు - ఈట్ స్నాక్స్, నమ్‌కిన్స్ మార్కెట్ రూ.50,000 కోట్లకు పైగా ఉంది. 2014 - 19 కాలంలో సగటున ఏడాదికి 22 శాతం వృద్ధి ఉండవచ్చని పరిశ్రమ వర్గాల అంచనా. పల్లెలు, పట్టణాలు, నగరాల్లో మారుతున్న జీవన సరళి; నూతన ఉత్పత్తుల ఆవిష్కరణపై పెరుగుతున్న ఆసక్తి; పెరుగుతున్న రిటైలింగ్ ; ప్రభుత్వ ప్రోత్సాహకాల కల్పన వంటి కారణాల వల్ల రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్ రోజురోజుకీ వృద్ధి చెందుతోంది.

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్: పలు ఆరోగ్య అనుకూల లక్షణాలు ఉన్న అన్ని రకాల గింజలను కలిపి తినడం ద్వారా శరీరానికి మెరుగైన పలు పోషకాలు లభించడానికి అవకాశం ఉంటుంది. బఠాణీలు, జీడిపప్పు, వేరుశనగ వంటివాటిని నేరుగా తినడానికి వీలుగా ఉండేలా తయారుజేసి నిర్ణీత నిష్పత్తిలో వాటిని కలిపి ప్రత్యేకమైన ఒక ప్యాకెట్ ద్వారా అందివ్వడమే మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్ యూనిట్ పని.

అవసరమైన యంత్ర పరికరాలు: • ట్రే డ్రయ్యర్ • రోస్టర్ • ఫ్రయ్యింగ్ పాన్ • కోటింగ్ పాన్ • ప్యాకింగ్ మిషన్ • తూనిక యంత్రాలు తదితరాలు

ముడి పదార్థాలు: • జీడిపప్పు • వేరుశనగ గింజలు • డ్రై బఠాణీలు • వంట నూనె • ఉప్పు • మసాలా దినుసులు • ప్లాస్టిక్ ప్యాకింగ్ ఫిల్మ్ • అట్టపెట్టెలు

తయారీ విధానం: బఠాణీలను ముందుగా 8 గంటలపాటు నీటిలో నానబెట్టి తరవాత నీరు తీసివేసి రోస్టింగ్ చేయాలి. బఠాణీల పై పొర తీసివేయాలి. వేరు శనగ గింజలను కూడా రోస్టింగ్ చేసి పైపొట్టు తీసివేయాలి. నాణ్యమైన జీడిపప్పును కూడా రోస్టింగ్ చేయాలి. ఈ మూడింటిని నిర్ణీత నిష్పత్తిలో కలిపి ఉప్పు చేర్చి రెడీ టు ఈట్ స్నాక్స్‌గా ప్యాక్ చేయాలి. వీటికి కొంత పరిమాణంలో మసాలా దినుసుల పొడి కలిపి మసాలా నట్స్‌గా కూడా తయారుచేయవచ్చు. మార్కెటింగ్ అవసరాల మేరకు 35గ్రా, 100గ్రా, 250గ్రా, 500గ్రా, 1 కిలో పరిమాణాల్లో ప్యాకెట్లను రూపొందించుకోవచ్చు. ఎక్కువగా 35గ్రా, 50గ్రా ప్యాకెట్స్ వినియోగదారులకు అనుకూలంగా ఉంటాయి.

మార్కెటింగ్: వినియోగదారుల సౌలభ్యం మేరకు అన్ని రకాల రిటైల్ దుకాణాల్లో, సూపర్ మార్కెట్లలో రెడి టు ఈట్ స్నాక్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలి. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లలో, బార్ & రెస్టారెంట్లలో వీటికి డిమాండ్ అధికంగా ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: 250 కేజీలు(ఒక రోజు - ఒక షిఫ్ట్‌కు)

పరిశ్రమ వ్యయం: రూ.25 లక్షలు

What are the total marks scored...

QUANTITATIVE APTITUDE

Direction (1-5) : What value should come in place of the question mark (?) in the following questions?

1. $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$
(1) 196 (2) 125 (3) 169 (4) 225 (5) 81

2. $4\frac{1}{2}+\left(1\div 2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$
(1) $\frac{23}{13}$ (2) $\frac{13}{23}$ (3) $\frac{25}{13}$ (4) $\frac{25}{26}$
(5) None of these

3. $\left\{(441)^{\frac{1}{2}}\times 207\times(343)^{\frac{1}{3}}\right\}\div\left\{(14)^{2}\times(529)^{\frac{1}{2}}\right\}=?$
(1) 5.75 (2) 6.75 (3) 7.75 (4) 6.25 (5) 6.50

4. −676.76 + 1237 + 897.34 − ? = 1294.25
(1) 168.2 (2) 164.2 (3) 154.2 (4) 164.8
(5) None of these

5. $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6\div36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}$ = ?
(1) 1360 (2) 1177 (3) 1470 (4) 1280 (5) 1170

Direction (6-10): Study the following table carefully and answer the given questions. Table shows the percentage of marks scored by five different students in six different subjects.

Student→ Marks ↓	Math (150)	English (120)	Reasoning (50)	Computer (50)	Marketing (100)	GS (200)
Lucky	64%	65%	52%	60%	77%	49.5%
Priti	70%	50%	56%	58%	57%	54.5%
Kumkum	65%	75%	70%	54%	63%	57%
Alka	48%	55%	64%	56%	71%	61%
Poonam	56%	40%	48%	46%	53%	52.5%

6. What are the total marks scored by Priti in all the six subjects together?
(1) 378 (2) 386 (3) 388 (4) 398 (5) None of these

7. What is the average marks scored in Reasoning by all the students?
(1) 26 (2) 27 (3) 28 (4) 29 (5) None of these

8. Marks scored by Kumkum in Computer is **approximately** what percentage of marks scored by Alka in English?
(1) 42% (2) 41% (3) 40% (4) 39%
(5) None of these

9. What is the difference between the total marks scored by Lucky in Reasoning and Kumkum in GS and total marks scored by Priti in Reasoning and Alka in Math?
(1) 80 (2) 100 (3) 90 (4) 120 (5) None of these

10. What is the aggregate **approx** percentage of Poonam considering all the six subjects?
(1) 47% (2) 54% (3) 57% (4) 50%
(5) None of these

Direction (11-15) : What will come in place of question mark (?) in the following number series.

11. 3 11 ? 115 567 3411
(1) 25 (2) 27 (3) 42 (4) 37 (5) 33

12. 326.34375 219.0625 90.125 29.25 11 ?
(1) 9 (2) 8 (3) 5.5 (4) 7.5 (5) 6.5

13. 5 4 23 7 3 24 9 2 ? 11 1 14
(1) 29 (2) 31 (3) 20 (4) 21 (5) 25

14. 19 35 89 217 ? 899
(1) 429 (2) 431 (3) 420 (4) 421 (5) 467

15. 19 29 47 77 125 ?
(1) 235 (2) 283 (3) 200 (4) 220 (5) 225

16. A tank is fitted with 8 pipes, some of them that fill the tank and other pipes are meant to empty the tank. Each pipe that fills the tank can fill it in 8 hours, while each of those that empty the tank can empty it in 6 hours. All the pipes are kept open. When the tank is full, it will take exactly 6 hours for the tank to empty. How many pipes are filling the tank?
(1) 4 (2) 3 (3) 6 (4) 2 (5) None of these

17. Wheels of diameters 7 cm and 14 cm start rolling simultaneously form X and Y, 1980 cm apart, towards each other in opposite directions. Both of them make same number of revolutions per second. If both of them meet after 10 second, then find the speed of the smaller wheel.
(1) 32 cm/s (2) 42 cm/s (3) 56 cm/s
(4) 66 cm/s (5) 44 cm/s

18. There is a ring road connecting points P, Q, R and S. The road is in a complete circular form but having several approach roads leading to the centre. Exactly in the centre of the ring road there is a tree which is 20 Km from Point P on the circular road. You have taken a round of circular road starting from point P and finish at the point after touching points Q, R and S. You then drive 20 km interior towards the tree from point P and from there, reach somewhere in between Q and R on the ring road. How much distance do you have to travel from the tree to reach the point between Q and R on the ring road?
(1) 35 km (2) 42 km (3) 20 km (4) 25 km
(5) None of these


B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Answers With Explanation

(1-5) :

1. (3) $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$
$\Rightarrow \frac{66\times\sqrt{?}}{78}=11$
$\Rightarrow \sqrt{?}=\frac{78\times11}{66}=13$
$\therefore$? = 169

2. (1) $4\frac{1}{2}+\left(1\div2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$
$=\frac{9}{2}+\left(1\times\frac{9}{26}\right)-\frac{40}{13}$
$=\frac{9}{2}+\frac{9}{26}-\frac{40}{13}$
$=\frac{117+9-80}{26}$
$=\frac{46}{26}=\frac{23}{13}$

3. (2) $\left[(441)^{\frac{1}{2}}\times207\times(343)^{\frac{1}{3}}\right]\div\left[(14)^2\times(529)^{\frac{1}{2}}\right]$
$=(21\times207\times7)\div(196\times23)$
$=\frac{21\times207\times7}{196\times23}=6.75$

4. (5) − 676.76 + 1237 + 897.34 − ? = 1294.25
⇒ 1457.58 − ? = 1294.25
⇒ ? = 1457.58 − 1294.25
= 163.33

5. (4) $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6\div36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}$
$=\frac{(110+64+16)^2}{100}+375+544$
$=\frac{36100}{100}+919$
= 919 + 361 = 1280

(6-10) :

6. (3) Required total
$=150\times\frac{70}{100}+120\times\frac{50}{100}+50\times\frac{56}{100}+50\times\frac{58}{100}+100\times\frac{57}{100}+200\times\frac{54.5}{100}$
= 105 + 60 + 28 + 29 + 57 + 109
= 388

7. (4) Required average
$=\frac{50}{5\times100}\times(52+56+70+64+48)$
$=\frac{1}{10}\times290$
= 29

8. (2) Required percentage (%)
$=\left[\frac{50\times\frac{54}{100}}{120\times\frac{55}{100}}\times100\right]\%$
$=\left(\frac{27}{66}\times100\right)\%$
= 40.90% ≈ 41%

9. (5) Required difference
$=\left(50\times\frac{52}{100}+200\times\frac{57}{100}\right)-\left(50\times\frac{56}{100}+150\times\frac{48}{100}\right)$
= (26 + 114) − (28 + 72)
= 140 − 100 = 40

10. (4) Total marks obtained by Poonam
$=150\times\frac{56}{100}+120\times\frac{40}{100}+50\times\frac{48}{100}+50\times\frac{46}{100}+100\times\frac{53}{100}+200\times\frac{52.5}{100}$
= 84 + 48 + 24 + 23 + 53 + 105
= 337
$\therefore$ Required % $=\left(\frac{337}{670}\times100\right)\%$
= 50.29 %
≈ 50%


(11-15) :

11. (2) The number series is as follows:
3 × 2 + 5 = 11
11 × 3 − 6 = **27**
27 × 4 + 7 = 115
115 × 5 − 8 = 567
567 × 6 + 9 = 3411

12. (4) The number series is as follows:
326.34375 ÷ 1.5 + 1.5 = 219.0625
219.0625 ÷ 2.5 + 2.5 = 90.125
90.125 ÷ 3.5 + 3.5 = 29.25
29.25 ÷ 4.5 + 4.5 = 11
11 ÷ 5.5 + 5.5 = **7.5**


13. (4) The number series is as follows:
5 × 4 + 3 = 23
7 × 3 + 3 = 24
9 × 2 + 3 = **21**
11 × 1 + 3 = 14

14. (5) The number series is as follows :
$19 + 2 \times 2^3 = 35$
$35 + 2 \times 3^3 = 89$
$89 + 2 \times 4^3 = 217$
$217 + 2 \times 5^3 =$ **467**
$467 + 2 \times 6^3 = 899$

15. (3) The number series is as follows:


16. (1) Let the no. of filler pipe = x
$\therefore$ No. of empty pipe = $8 - x$
ATQ, $\frac{8-x}{6}-\frac{x}{8}=\frac{1}{6}$
$\Rightarrow \frac{4(8-x)-3x}{24}=\frac{1}{6}$
$\Rightarrow 32-4x-3x=4$
$\Rightarrow 7x=28$
$\Rightarrow x=4$

17. (4) Let the speed of smaller wheel = x c.m/s
In 10 sec, it will cover $10x$ cm.
$\therefore$ Distance covered by the smaller wheel in one revolution
$=2\times\frac{22}{7}\times3.5=22$ cm
$\therefore$ No. of revolutions made by smaller wheel in 10 sec
$=\frac{10x}{22}=\frac{5x}{11}$ ………… (i)
Distance covered by bigger wheel in 10 sec = $(1980-10x)$ cm
$\therefore$ No. of revolutions made by bigger wheel in 10 sec $=\frac{1980-10x}{44}$ ……(ii)
ATQ,
$\frac{5x}{11}=\frac{1980-10x}{44}$
$\Rightarrow 20x+10x=1980$
$\Rightarrow 30x=1980$
$\Rightarrow x=\frac{1980}{30}=66$ cm/sec.

18. (3)


Clearly, radius of the circle is 20 km.
Hence, One has to cover a distance of 20 km to reach a point between Q and R.

ఉద్యోగాలు

ఓఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జిసి) - నెట్ 2017 ద్వారా **ఇ 1 లెవెల్ ఎగ్జిక్యూటివ్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 27

హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ ఖాళీలు: 20
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(పర్సనల్ మేనేజ్‌మెంట్/ హెచ్‌ఆర్‌డి/ హెచ్‌ఆర్‌ఎం)/ పీజీ (పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్)/ రెండేళ్ల పీజీ డిప్లొమా(పిఎం/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: లేబర్ వెల్ఫేర్/ పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ లేబర్ అండ్ సోషల్ వెల్ఫేర్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (సబ్జెక్ట్ కోడ్ 55)/ మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)

ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ ఖాళీలు: 5
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(ఫైనాన్స్) పూర్తిచేసి ఉండాలి
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)

అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ ఖాళీలు: 2
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(హిందీ) పూర్తి చేసి ఉండాలి. డిగ్రీలో ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. ట్రాన్స్‌లేషన్ వర్క్‌లో అనుభవం ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: హిందీ(సబ్జెక్ట్ కోడ్ 20)
ఎంపిక: యుజిసి నెట్(నవంబర్ 2017) స్కోరు, అకడమిక్ మెరిట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు ముందుగా యుజిసి నెట్ 2017కు దరఖాస్తు చేసుకొని రిజిస్ట్రేషన్/ రోల్ నెం వచ్చిన తరవాతనే ఓఎన్‌జిసికి అప్లయ్ చేసుకోవాలి
యుజిసి నెట్ 2017 ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
యుజిసి నెట్ 2017 : నవంబరు 5
యుజిసి నెట్ వెబ్‌సైట్ : http://cbsenet.nic.in
ఓఎన్‌జిసి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 21 నుంచి
ఓఎన్‌జిసి ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
ఓఎన్‌జిసి ఇంటర్వ్యూలు: 2018 జనవరిలో
వెబ్‌సైట్: www.ongcindia.com

ఎన్‌ఎఫ్‌ఎల్

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్(ఎన్‌ఎఫ్‌ఎల్)- **మేనేజ్‌మెంట్ ట్రైనీస్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 36**
విభాగాలవారీ ఖాళీలు: హెచ్‌ఆర్ 12, మార్కెటింగ్ 24
వయసు: ఆగస్టు 31 నాటికి 29 ఏళ్లు మించరాదు
అర్హత: 60 శాతం మార్కులతో (ఎంబిఏ/ పీజీ డిగ్రీ/ డిప్లొమా) (పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్ ఆర్)/ ఎమ్మెస్సీ(అగ్రికల్చర్)/ (ఎంబిఏ/ పీజీడిబిఎం) (మార్కెటింగ్/ అగ్రి బిజినెస్ మార్కెటింగ్ / ఇంటర్నేషనల్ మార్కెటింగ్ / రూరల్ మేనేజ్‌మెంట్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23న
పరీక్ష కేంద్రం: హైదరాబాద్ తదితర ప్రధాన నగరాలు
దరఖాస్తు ఫీజు: రూ.735(ఎస్సీ/ ఎస్టీ/ ఎక్స్ సర్వీస్‌మెన్/ దివ్యాంగులు/ డిపార్టుమెంటల్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 6
వెబ్‌సైట్: www.nationalfertilizers.com

అడ్మిషన్స్

ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు

నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ (ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు)- కింది **డిస్టెన్స్ ఎడ్యుకేషన్** కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: రెండేళ్ల మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్) ప్రోగ్రామ్, ఏడాది పీజీ డిప్లొమా (హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ ఛైల్డ్ రైట్స్ లా/ కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా& సైబర్ ఫోరెన్సిక్)
అర్హత: డిగ్రీ పూర్తిచేసి ఉండాలి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nls.ac.in

వైభవంగా శనిత్రయోదశి పూజలు

కవిటి: జగతి జగదీశ్వర ఆలయంలో శనివారం శనిత్రయోదశి పూజలను వైభవంగా నిర్వహించారు. వేకువజాము నుంచే భక్తులు ఆలయం వద్ద బారులు తీరారు. స్వామికి ప్రత్యేక పూజలు, విశేష హోమాలు జరిపించారు. జగతితో పాటు కవిటి, కొత్తూరు, మెళియాపుట్టుగ, బల్లపుట్టుగ, బెజ్జిపుట్టుగ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి జగదీశ్వరుడ్ని దర్శించుకున్నారు.



పూజలందుకుంటున్న జగదీశ్వరుడు

ఆడిట్ వివరాలు అందజేయండి



మాట్లాడుతున్న ఈవోపీఆర్డీ సుదర్శనరావు

కవిటి : పంచాయతీ కార్యదర్శులు 2015-16, 2016-17కి సంబంధించి కాగ్ ఆడిట్ వివరాలను అందజేయాలని ఈవోపీఆర్డీ డి.సుదర్శనరావు ఆదేశించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. మండలంలో 7,180 మరుగుదొడ్ల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 2,989 మరుగుదొడ్ల వివరాలను పొందిపర్చినట్టు తెలిపారు. ఈనెల 22, 23 తేదీల్లో 2010-2016ఆడిట్ అభ్యంతరాలను పరిష్కరించుకోవాలని సూచించారు. దీనికోసం ప్రత్యేక ఆడిట్ బృందం రానున్నట్టు ఆయన తెలిపారు.

మార్డు కార్యాలయం తక్షణం ఖాళీ చేయండి



ఆందోళన చేస్తున్న కాలనీవాసులు

కవిటి : స్థానిక చింతామణి కాలనీలోని మండల మహిళా చిన్న కిరాణా వర్తకుల సహకార సంఘ భవనం (మార్డు)ను తక్షణమే ఖాళీ చేయాలని కాలనీవాసులు శనివారం ఆందోళన చేపట్టారు. స్థానిక ప్రజాప్రతినిధుల ఒప్పందం ప్రకారం ఏడాది గడువు పూర్తయిందని, ఆ భవనం ఖాళీ చేసి అంగన్‌వాడీ కేంద్రానికి అప్పగించాలని కోరారు. లేదంటే భవనానికి తాళాలు వేసేస్తామని హెచ్చరించారు.

చంద్రన్న బీమా పంపిణీ



నగదు అందిస్తున్న మున్సిపల్ కమిషనర్ రవిబాబు

ఇచ్ఛాపురం : మున్సిపాల్టీలోని 14వ వార్డు(కంసాలవీధి)కు చెందిన నెయ్యిల పాపారావు అనారోగ్యంతో మృతి చెందడంతో నామినీగా ఉన్న ఆయన భార్య సంధ్యకు చంద్రన్న బీమా ద్వారా తక్షణ సాయం రూ.5వేలు శనివారం అందజేశారు. పిలక సంతు వెయ్యి రూపాయల ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిబాబు, కౌన్సిలర్ ఆనంద్, బీమా మిత్ర సునీత, తదితరులు పాల్గొన్నారు.

సాక్షరభారత్ కేంద్రాలు మెరుగుపడాలి

కంచిలి : మండలంలో సాక్షరభారత్ కేంద్రాల పనితీరు మెరుగుపడాలని ఎంపీపీ ఇప్పిలి లోలాక్షి కోరారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో సాక్షరభారత్ పంచాయతీ సమన్వయకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్‌ఐవోఎస్ పరీక్షల ద్వారా 1028 మంది వయోజనులను అక్షరాస్యులుగా తీర్చదిద్దేందుకు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో చల్లా శ్రీనివాసరెడ్డి, ఎంసీవో కె.వెంకటరావు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా కల్వర్టులు



బెల్లపడ కాలనీలో విరిగిన పలకలు, నీలకంఠేశ్వర వీధిలో చెట్ల కొమ్మలను పెట్టిన దృశ్యం

ఆంధ్రజ్యోతి ఫోకస్

ఇచ్ఛాపురం మున్సిపాల్టీలోని పలువార్డుల్లో కాలు వలపై కల్వర్టులు ప్రమాదకరంగా మారాయి. పైకప్పులు విరిగిపోవడంతో ప్రమాదాలు చోటుచేసు కుంటున్నాయి. ద్విచక్ర వాహనచోదకులు, పాదచారు లు ఏమాత్రం అజాగ్రతగా ఉన్న కాలువల్లో పడిపో యే ప్రమాదం ఉంది. నీలకంఠేశ్వర వీధిలో కాలువపై పలకలు విరిగిపోవడంతో ప్రయాణికులను అప్రమత్తం చేసేందుకు యువకులు ఆ ప్రాంతంలో చెట్ల కొమ్మలను ఎరుకుగా పెట్టారు. కస్పావీధి, పురుషోత్తపురం చిన్న వీధి జంక్షన్, బెల్లుపడ కాలనీ, తదితర ప్రాంతాల్లో కల్వర్టులు అధ్వానంగా ఉన్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా కాలువలపై కొత్త పలకలు వేయాలని కోరుతున్నారు.

- ఇచ్ఛాపురం

తేనెటీగలను రక్షించుకుందాం

కవిటి: తేనెటీగల ఉనికితోనే మానవ మనుగడ సాగుతుందని.. వాటిని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమదాలవలసకు చెందిన కీటక శాస్త్రవేత్త డి.అనిల్ తెలిపారు. శనివారం జగతిలో తేనెటీగల పెంపకం, సంరక్షణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఏటా ఆగస్టు మూడో శనివారం ప్రపంచ తేనెటీగల దినోత్సవం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ప్రతి పంటకూ కొన్నిరకాల తేనెటీగలు పరస్పర సంపర్కం, స్వపరాగ సంపర్కానికి దోహద పడుతున్నాయని తెలిపారు. తద్వారా ధాన్యాలు, పప్పు దినుసులు, ఫలాలు, కూరగాయల ఉత్పత్తి జరుగుతుందని పేర్కొన్నారు. కొన్నిచోట్ల తేనిటీగలను తేనె తయారీ కోసమే కాకుండా పంటల్లో ఉత్పత్తి పెంచేం దుకు ఉపయోగిస్తున్నారన్నారు. రైతులు పురుగు మందుల వినియోగాన్ని తగ్గిస్తే తేనెటీగలను రక్షించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలోమత్స్యశాస్త్రవేత్త సీహెచ్.బాలకృష్ణ, ఆదర్శ రైతు బి.శేషు, రైతులు పి.హరినాథ్, పి.బాలయ్య, ఎస్.శంకరరావు, ఎంపీఈవోలు కళ్యాణ్, పవన్ పాల్గొన్నారు.



తేనెటీగల పెంపకంపై రైతులకు సూచనలిస్తున్న శాస్త్రవేత్త

రుణమాఫీ వర్తించని రైతుల జాబితా పరిశీలన

కవిటి: ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ వర్తించని రైతుల జాబితాను ప్రత్యేకాధికారుల బృందం శనివారం కవిటి పీఏసీఎస్ కార్యాలయంలో పరిశీలించింది. రైతు సాధికార సంస్థ ఆదేశాల మేరకు విజయవాడ నుంచి వచ్చిన ప్రత్యేక అధికారులు డా.కె.సూర్యశోభన్, సీహెచ్.త్రినాథ్‌బాబు, కె.దేవేంద్రకుమార్ కవిటి, కంచిల, సోంపేట, ఇచ్ఛాపురం మండలాలకు చెందిన 278 మంది రైతుల వివరాలను పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యే బెందాళం అశోక్ రుణమాఫీ పొందని రైతుల గురించి ఇటీవల ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఉద్యానశాఖ కమిషనర్‌ను సైతం ప్రత్యేకంగా కలసి జాబితాను అందజేశారు. ఈ నేథప్యంలో అధికార బృందం పరిశీలనకు వచ్చింది. 278 మంది రైతుల్లో అర్హులను ఎంపిక చేసి నివేదిక తయారు చేస్తామని ప్రత్యేక అధికారులు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో జానకిరావు పాల్గొన్నారు.



జాబితా పరిశీస్తున్న అధికారుల బృందం

నేడు బెంతుఒడియాల సమావేశం

తలతంపర (కంచిలి): తలతంపర పంచాయతీ ఆముదాల పుట్టుగలో ఆదివారం ఉదయం 10 గంటలకు బెంతుఒడి యాల సమావేశం నిర్వహించనున్నట్టు సంఘం ప్రధాన కార్యదర్శి శివబిసాయి ఒక ప్రకటలో తెలిపారు. బెంతుఒడియాలకు ప్రభుత్వం మంజూరుచేస్తున్న కుల ధ్రువపత్రాలు, సంక్షేమ పథకాలపై ఈ సమా వేశంలో చర్చిస్తామని ఆయన తెలిపారు. జిల్లాలోని బెంతుఒ హాజరు కావాలని ఆయన కోరారు.

21 నుంచి సంకల్ప సిద్ధి యాత్ర

టెక్కలి: క్విట్ ఇండియా ఉద్యమం జరిగి 75 ఏళ్లు నిండుతున్న నేపథ్యంలో గ్రామ స్థాయిలో ఈనెల 21 నుంచి 25 వరకు సంకల్ప సిద్ధి యాత్ర నిర్వహించి ప్రజలతో ప్రతిజ్ఞ చేయించాలని పంచాయతీరాజ్ రూరల్ కమిషనర్ నుంచి ఆదేశాలు అందినట్టు ఎంపీడీవో వై.రవీంద్రకుమార్ తెలిపారు.

21నుంచి యోగా తరగతులు

ఇచ్ఛాపురం : పతాంజలి యోగ సమితి ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి 28 వరకు యోగ శిక్షణ తరగతులను బాలికోన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నట్టు యోగ గురువు సంజీవరెడ్డి తెలిపారు. హరిద్వార్ పతాంజలి యోగా పీఠానికి చెందిన బాబారాందేవ్ శిష్యుడ భానుదార్ శిక్షణ అందిస్తారని తెలిపారు.

అధికారుల ఫోన్‌నెంబర్లు

తహసీల్దార్:
ఉమామహేశ్వరరావు 9440971644
ఈవోపీఆర్‌డీ
డి.సుదర్శనరావు 9490655182
ఎంఈవో
ధనుంజయ మజ్జి 9849860156
ఏఈ (హౌసింగ్)
కె.కృష్ణారావు 7093930229
ఏఈ (విద్యుత్‌శాఖ)
వీర్రాజు 9440812439
ఏవో (వ్యవసాయం)
పి.నవీన్ 8096696702
హెచ్‌వో (ఉద్యానవనశాఖ)
శంకర్‌దాస్ 7995086808
పశు వైద్యాధికారి
వి.రమణ 7680830777
ఏఈఈ (ఆర్‌అండ్‌బీ)
బి.రవికాంత్ 9440459129
ఏపీవో (ఎన్‌ఆర్‌జీఎస్)
కె.భాస్కరరావు 8790007186
ఏపీఎం (వెలుగు)
ఎం.చక్రపాణి 8008803898
జేఈ (పంచాయతీరాజ్)
కె.కృష్ణారావు 9400365869

- కవిటి

గ్యాస్ సమాచారం

● సోంపేట శ్రీ సాయి ఏజెన్సీలో ఈ నెల 21 న గ్యాస్ బుకింగ్ చేసుకునే పట్టణ వినియోగదారులకు 22న, రూరల్ ప్రాంత వినియోగదారులకు 23న సిలిండర్లు పంపిణీ చేస్తామని ఏజెన్సీ ప్రతినిధులు తెలిపారు.

● ఇచ్ఛాపురం సిద్ధభైరవి గ్యాస్ ఏజెన్సీ ద్వారా కవిటి మండలంలోని రాజపురం, వింజగిరి, భైరిపురం, చండిపుట్టుగ, శిలగాం, కాజూరు, కరాపాడు, హైవేలో గ్యాస్ సరఫరా చేస్తామని ఏజెన్సీ ప్రతినిధి వెంకటేష్ తెలిపారు.

సినిమాలు

సోంపేట
శ్రీనివాస.. లై
శివ...... నేనే రాజు..నేనే మంత్రి

ఇచ్ఛాపురం
పూర్ణ ... నేనే రాజు నేనే మంత్రి
శ్రీమణికంఠ.. జయ జానకి నాయక

కవిటి
మహాలక్ష్మి.. నేనే రాజు నేనే మంత్రి
అశోక్..... లై

ఉచిత వైద్య శిబిరం నిర్వహించరూ!

ఇచ్ఛాపురం : స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని, వారిని నియమించే వరకూ ఉచిత వైద్య శిబిరం నిర్వహించాలని వైజాగ్ అపోలో ఆసుపత్రి సీఈవో సందీప్‌ను ఇచ్ఛాపురం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గుజ్జు జగన్నాథరెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం వినతిపత్రం అందజేశారు. సెప్టెంబరు మొదటి వారంలో విడతల వారిగా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామని సీఈవో తెలిపారు.



వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

వృక్ష సంపదను పెంపొందిద్దాం



మొక్కకు కంచె ఏర్పాటు చేస్తున్న ఎంపీపీ ఢిల్లీరావు, మొక్కలు పంపిణీ చేస్తున్న జాగృతి సేవా సంస్థ సభ్యుడు

సన్యాసిపుట్టుగ(ఇచ్ఛాపురంరూరల్): వృక్ష సంపదను పెంపొందించేందుకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని ఎంపీపీ దక్కత ఢిల్లీరావు అన్నారు. శనివారం సన్యాసిపుట్టుగలో వనం-మనం కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన వీధితో పాటు ఆర్అండ్‌బీ రహదారికి ఇరువైపులా 150 మొక్కలు నాటి చుట్టూ కంచె ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, పచ్చదనంతోనే మానవ మనుగడ సాధ్యమని, మొక్కలు నాటి సంరక్షించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని తెలిపారు. అటవీ సంపద పెరిగితే వర్షాలు విస్తారంగా కురిసి పంటలు సుభిక్షంగా పండుతాయని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రయ్య, జడ్పీటీసీ సభ్యుడు అంబటి లింగరాజు, ఏఎంసీ చైర్మన్ సాడి సహదేవురెడ్డి, గ్రామ పెద్దలు డి.కామేష్, ఎం.కృష్ణారావు, ఈ.వీరాస్వామి, చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

జాగృతి సేవా సంస్థ ఆధ్వర్యంలో...

కొర్లాం (సోంపేట): భావితరాలకు గాలి, నీరు, ప్రాణవాయువు కావాలంటే నేటి తరానికి చెందిన వారంతా మొక్కలు నాటాలని జాగృతి స్వచ్ఛందసేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రాంబుడ్డి గణపతి తెలిపారు. సంస్థ తరపున పలు రకలా మొక్కలను శనివారం పంపిణీ చేశారు. మొక్కలు నాటి సంరక్షణ బాధ్యతలు చూసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో బాలకృష్ణ కళాశాల ప్రిన్సిపాల్ డి.లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

అసిరిపోలమ్మ సంఘం ఆధ్వర్యంలో..

ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలని అసిరిపోలమ్మ యువజన సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జింకిభద్ర గ్రామంలో శనివారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. జింకిభద్ర నుంచి పలాసపురం, పాతచెరువు, యర్రవీధి, నెరం చెరువుగట్టుపై సుమారు 600 మొక్కలు నాటారు. కార్యక్రమంలో యువకులు పి.శేఖర్, రవి, తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న యువకులు

వృథాగా బాహుదా నీరు



ఇన్నేసుపేట వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వరదనీరు

ఇచ్ఛాపురం రూరల్: మండలంలో గత రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు తోడు ఒడిశాలో పడుతున్న వర్షాలకు బహుదా నదిలోకి భారీగా నీరు వచ్చి చేరుతుంది. అయితే, ఈ నీటిని చూసిన రైతులకు ఆనందం కంటే ఆవేదనే ఎక్కువగా ఉంది. బాహుదాలో గ్రోయిన్ల నిర్మాణం పూర్తి కాకపోవడంతో వచ్చిన నీరంతా వచ్చినట్లుగానే సముద్రంలో కలిసిపోవడంతో అన్నదాతలు ఆక్రందన వ్యక్తం చేస్తున్నారు. గ్రోయిన్లు పూర్తయితే ఈ పరిస్థితి వచ్చేది కాదని వాపోతున్నారు. ఎన్ని వర్షాలు పడి బాహుదాలో నీరుచేరినా రైతులకు ఉపయోగం పడడంలేదని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వచ్చే ఖరీఫ్‌కైనా గ్రోయిన్లు పూర్తి చేయాలని కోరుతున్నారు.

రాజపురంలో పశువైద్య శిబిరం

రాజపురం (కవిటి రూరల్) : రాజపురంలో పశువైద్యాధికారి వి.రమణ ఆధ్వర్యంలో శనివారం పశువైద్యశిబిరం నిర్వహించారు. 190 పశువులకు జబ్బవాపువ్యాధి నిరోధక టీకాలు వేశారు. 20 లేగదూడలకు అంతరపరాన్న జీవుల నివారణ మందులు వేశారు. 15 ఆవులకు చూడి పరీక్షలు నిర్వహించారు. వర్షాకాలంలో వచ్చే గాలి కుంటు, జబ్బవాపు, గొంతువాపు వ్యాధులపై పాడిరైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది అశోక్, రవి పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

లొద్దపుట్టి(ఇచ్ఛాపురం రూరల్): లొద్దపుట్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం ప్లేట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, జడ్పీటీసీ సభ్యుడు ఎం.లింగరాజు, ఏఎంసీ చైర్మన్ ఎస్.సహదేవురెడ్డి, హెచ్ఎం కృష్ణమూర్తి, సర్పంచ్ ప్రతినిధి దేవరాజు, గ్రామపెద్దలు పరశురామ్, తులసయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కవిటి ప్రాథమిక పాఠశాలకు ఫ్యాన్



కవిటి:స్థానిక ప్రాథమిక పాఠశాలకు శ్రీదేవీ చింతామణి ఆటోయూనియన్ సంఘం ఫ్యాన్‌ను అందజేసింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఎన్.బెనర్జీ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు, స్వచ్ఛంద సంస్థలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటోయూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు నారాయణరావు, చందు, ఉపాధ్యాయులు హిమకుమార్, రామకృష్ణ, రాజేష్‌సాహు పాల్గొన్నారు.

26న ఈదుపురంలో క్విజ్ పోటీలు

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని ఈదుపురంలో ఈ నెల 26వ తేదీన 8, 9, 10 తరగతుల విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నారు. భేతాల యువజన సంఘం వార్షికోత్సవం సందర్భంగా ఆశివీధి యువకుల ఆధ్వర్యంలో ఈ పోటీలు జరగనున్నాయి. ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఎటువంటి ప్రవేశ రుసుం లేదని, విజేతలకు బహుమతితో పాటు, నగదు ప్రోత్సాహం అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

ఉల్లాసంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

బారువ (సోంపేట) : బారువ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ద్వితీయ, తృతీయ, సంవత్సరం విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఆహ్వానం పలికారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. నృత్యాలు, కేరింతలతో సందడి చేశారు. సెల్ఫీలు తీసుకుని ఆటపాటలతో ఆనందంగా గడిపారు. మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ సుశాంత్‌కుమార్ జెన్నా, అధ్యాపకులు శ్రీనివాస్, నీలకంఠ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పాల్గొన్న బారువ కళాశాల విద్యార్థులు

చదువులో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

ఇచ్ఛాపురం : స్థానిక బాలికల జూనియర్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బి.వి.మోహన్ మాట్లాడుతూ, విద్యార్థులకు ఇంటర్ విద్య ఎంతో కీలమని పేర్కొన్నారు. చదువులో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవుపలికారు. ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని అది సాధించే వరకూ కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులు, కళాశాలకు పేరుతీసుకురావాలని కోరారు. అనంతరం విద్యార్థినులు నిర్వహించిన ప్రదర్శనలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పలు సినీ పాటలకు బాలికలు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.



పాల్గొన్న ఇచ్ఛాపురం కళాశాల విద్యార్థినులు, మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ మోహన్

అధికారుల ఫోన్‌నెంబర్లు

తహసీల్దార్:
డి.రామ్మోహన్ రావు 9492726038
ఎంపీడీవో
సీహెచ్ శ్రీనివాసరెడ్డి 8790007115
ఈవోపీఆర్‌డీ
పి.వసంతకుమారి 7382242950
ఎంఈవో(ఇంజినీరింగ్)
ప్రవీణ్ కుమార్ 9914334858
ఎంఈవో(ఎడ్యుకేషన్)
ఉదయభాస్కర్ 7680070739
ఏఈ (హౌసింగ్)
దుర్గాప్రసాద్ 7093930230
ఏఈ (విద్యుత్‌శాఖ)
పి.దుర్గాప్రసాద్ 9440812437
ఏఈ (ఇరిగేషన్)
పాణిగ్రాహీ 8985236846
ఏవో (వ్యవసాయం)
పి.కిరణ్‌వాణి 9908777355
ఏవో (ఉద్యానవనశాఖ)
లలితాకుమారి 9666241308
పశు వైద్యాధికారి
బి.శ్రీకాంత్ 7680815777
ఏఈ (తాగునీటిశాఖ)
మురళీ కిషోర్ 7702113335
ఏపీవో (ఎన్‌ఆర్‌జీఎస్)
వాసునాయుడు 7093875995
ఏపీఎం (వెలుగు)
పి.కూర్మారావు 8008803911
సబ్ ఇన్‌స్పెక్టర్
ఎం.వేణుగోపాలరావు 9440795840

- కంచిలి

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. షాపింగ్‌కు అనుకూలం. వేడుకల్లో పాల్గొంటారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పొదుపు పథకాల్లో ఆచితూచి వ్యవహరించాలి.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. తల్లి, మాతృవర్గీయులకు సంబంధించిన వ్యవహారాలు ఆవేదన కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.



మిథునరాశి: (మే21-జూన్21): వర్షాలు, ప్రయాణాల్లో నిదానం అవసరం. సోదరీసోదరుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సన్నిహితుల నుంచి ముఖ్యమైన మెయిల్స్, ఫోన్ సందేశాలు అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. షాపింగ్‌లో ఖర్చులు అధికం. విలువైన వస్తువుల కొనుగోలు విషయంలో నాణ్యత గమనించాలి.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వ్యక్తిగత వ్యవహారాలకు సంబంధించిన ఆలోచనలు కొలిక్కి వస్తాయి. సంకల్ప సాధనకు అధికంగా శ్రమించాల్సి ఉంటుంది.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వినోదం, ఫొటోగ్రఫీ, రచనా రంగాల వారికి అనుకూలం. సినీ, రాజకీయ, న్యాయ, బోధన రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సహకార సంఘాలు, యూనియన్ కార్యకలాపాలకు అనుకూలం. బృందకార్యక్రమాల్లో అసౌకర్యం కలిగే అవకాశం వుంది. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి వ్యాపారాల్లో లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. పెద్దలు, ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ, మన్ననలు అందుకుంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): న్యాయ, బోధన, రక్షణ, రవాణా రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి. భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకుంటారు. డ్రైవింగ్, చర్చల్లో నిదానం పాటించండి. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం మెరుగుపడుతుంది.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థిక విషయాల్లో కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. సంస్మరణల్లో పాల్గొంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. వాయిదా పద్ధతులపై వస్తువులు కొనుగోలు చేస్తారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో నిదానం పాటించండి. శ్రీవారు, శ్రీమతి వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. వేడుకల్లో పాల్గొంటారు. బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.



మీనరాశి:(ఫిబ్రవరి19-మార్చి20): ఆస్పత్రులు, హోటల్, క్యాటరింగ్ రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా వుంటుంది. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. సహోద్యోగుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

జనవరికి.. వంశ'ధార'

(మొదటి పేజీ తరువాయి)

నిర్మించి తీరడానికి శతవిధాలా ప్రయత్నం చేస్తున్నాం. ఎక్కడికక్కడ ఇంజనీర్లను, కాంట్రాక్టర్లను పరుగులు తీయిస్తున్నాం. 87,88 ప్యాకేజీలు, రిజర్వాయర్ పనులు ఏ నెల ఎంత పూర్తి చేయాలి? అనే లక్ష్యం నిర్దేశించుకున్నాం. మొత్తం చేయాల్సిన మట్టి, కాంక్రీట్ పనులను విభజించుకుని నెలనెలా ఎంత చేయాలి? అనే ప్రణాళికలు సిద్ధం చేసుకుని ఆ మేరకు పనులు జరిగేలా చూస్తున్నాం. అటు ప్రాజెక్టు పనులు పర్యవేక్షిస్తోన్న ఇంజనీర్లను కూడా పరుగులు తీయిస్తున్నాం. నెలవారీ లక్ష్యం పూర్తయ్యేలా ఒత్తిడి తెస్తున్నాం. ఒకవేళ ఏదైనా నెలలో లక్ష్యానికంటే వెనుకబడితే వచ్చే నెల లక్ష్యంతో కలిపి పని పూర్తిచేసేలా శ్రద్ధవహిస్తున్నాం.

ప్రశ్న: కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్లే ప్రాజెక్టు పనులు ఆలస్యమవుతున్నాయా?

జ: మొదట్లో కొంత నిర్లక్ష్యం ఉన్న మాట వాస్తవమే. సీఎం చంద్రబాబు కూడా పలుసార్లు వారిని పిలిపించి మాట్లాడారు. పనిచేయకపోతే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పనులు రద్దుచేస్తామని కూడా ఇప్పటికే హెచ్చరించాం. సమయం కూడా తక్కువగా ఉన్నందున పరిస్థితిని కాంట్రాక్టర్లు గుర్తించారు. అందుకే ప్రతిరోజు వారితో సమీక్షిస్తున్నాం. ఏ పని ఎంతవరకు వచ్చిందనే దానిపై పరిశీలిస్తున్నాం. అయితే ఆరోజు చేయాల్సిన పనిలో ఏదైనా తగ్గితే మరుసటి రోజు లక్ష్యంతో పాటు మిగిలిన పని కూడా పూర్తిచేయించడానికి ప్రయత్నిస్తున్నాం. జనవరికి ప్రాజెక్టు పూర్తి కావాలంటే అదనంగా

ప్రశ్న: వంశధార పూర్తయితే ఏటా రెండు పంటలు సాగుచేయవచ్చనేది ఎంతవరకు వాస్తవం?

జ: నిజమే. ప్రాజెక్టు పూర్తయితే జిల్లా సస్యశ్యామలంగా మారుతుంది. జిల్లాలో నీటివనరులు అపారంగా ఉన్నా ఇప్పటికే ఏటా ఖరీఫ్ వరిసాగు మాత్రమే జరుగుతోంది. కానీ వంశధార కల నెరవేరితే రబీలో కూడా దర్జాగా సాగు చేసుకోవచ్చు. గోదావరి జిల్లాల స్థాయిలో మన దగ్గర కూడా వరి దిగుబడి అమాంతం పెరుగుతుంది. అంతేకాదు ప్రాజెక్టు వల్ల కలిగే బహుళ ప్రయోజనాలు ఇంకా చాలా ఉన్నాయి. హిరమండలం రిజర్వాయర్ 19 టీఎంసీల నీటి నిల్వస్థాయికి వస్తే జిల్లా భవిష్యత్ బాగుంటుంది.

ప్రశ్న: 87,88 ప్యాకేజీలు, రిజర్వాయర్ పనులు ప్రస్తుతం ఎంతవరకు వచ్చాయి? ఇంకా ఎంత మిగిలి ఉంది?

జ: 87వ ప్యాకేజీ కింద రిత్విక్ కంపెనీ 14 కిలోమీటర్ల వరద కాలువ, సింగిడి రిజర్వాయర్ తదితర పనులు చేయాల్సి ఉంది. ఇందుకుగాను ఈ కంపెనీ ఇప్పటివరకు మట్టిపని (ఎర్త్‌వర్క్) మొత్తం 27లక్షల క్యూబిక్‌మీటర్లు (క్యూ.మీ.) చేయాల్సి ఉండగా, 13లక్షల క్యూ.మీ. పని పూర్తయింది. కాంక్రీట్ పని 93వేల క్యూబిక్ మీటర్లకు 22 వేలు పూర్తయింది. స్ట్రక్చర్లు 25కి 21కి పూర్తయ్యాయి. 88వ ప్యాకేజీ పనులు శ్రీసాయి కంపెనీ చేస్తోంది. పారాపురం రిజర్వాయర్, కాట్రగడ్డ సైడ్ వియర్, 10కిలోమీటర్ల మేర వరద కాలువ కలిపి మొత్తం 40 లక్షల క్యూబిక్‌మీటర్ల మట్టి పనికి 18 లక్షల క్యూ.మీ. పూర్తయింది. కాంక్రీట్ పనులు లక్ష క్యూబిక్‌మీటర్లకు 15వేల వరకు జరిగింది. హిరమండలం రిజర్వాయర్ విషయానికి వస్తే మట్టి పని 2.20 లక్షల క్యూబిక్ మీటర్లకు 1.80 లక్షల క్యూ.మీ. పూర్తయింది. కాంక్రీట్ పని 1.8లక్షల క్యూ.మీ.కు 66 వేల క్యూబిక్ మీటర్లు పూర్తయింది. మొత్తం అన్ని పనులు కలిపి 60శాతానికిపైగా పూర్తయ్యాయి. మిగిలిన పని గడువులోగా పూర్తిచేయడానికి కృషిచేస్తున్నాం.

మరింతమంది మనుషులు అవసరం ఉంది. ఇదే విషయాన్ని 87వ ప్యాకేజీ పనులు చేస్తోన్న కాంట్రాక్టు కంపెనీ రిత్విక్‌కు చెప్పాం. దీంతో 350 మంది పని వారిని ఇటీవల తీసుకువచ్చి నియమించారు. ఇప్పుడు పనులు వేగంగా జరుగుతున్నాయి. సమస్యంతా వర్షాలతోనే. ఇటీవల పని ప్రదేశాల్లో వర్షాలు తరచుగా వస్తున్నాయి. కానీ ఆతర్వాత వర్షాలు పడకపోయినా మట్టి ఆరడానికి ఎక్కువ రోజులు పడుతోంది. దీనివల్ల పనులు అనుకున్న విధంగా జరగడం లేదు. గడువు తక్కువగా ఉన్నందున చివరకు బురదలోను పనులు చేయిస్తున్నాం. కానీ ఓ స్థాయికి మించి మట్టిలో నీటిశాతం ఎక్కువగా ఉంటే పనిచేయకూడదు.

ప్రశ్న: నిర్వాసితులకు పరిహారం ఎంతవరకు వచ్చింది? పనులు చేయడాన్ని బాధితులు అడ్డుకుంటున్నారుకదా?

జ: నిర్వాసితులకు పరిహారం పంపిణీ విషయంలో చాలా ఉదారంగా వ్యవహరించాం. ఇంజనీరింగ్ నాకున్న ఇన్నేళ్ల అనుభవంతో చూస్తే ఇప్పటివరకు రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు విషయంలోనూ నిర్వాసితులకు ప్రభుత్వం ఈ స్థాయిలో న్యాయం చేయలేదు. ఇప్పటికే పరిహారం చెల్లింపులు పూర్తయినా మళ్లీ బాధితులు కోరిక మేరకు నిబంధనలు సవరించి వారికి కూడా లక్షల్లో పరిహారం చెల్లించడం సాధారణ విషయం కాదు. ఇప్పటివరకు రూ.421కోట్ల పరిహారం నిధులు మంజూరైతే అందులో రూ.342 కోట్లు చెల్లింపులు పూర్తయ్యాయి. యూత్ ప్యాకేజీ కింద 4,634 మందికి రూ.243.15 కోట్లకుగాను రూ.227.27 కోట్లు చెల్లించాం. ఇళ్లస్థలాలకు బదులు రూ.5 లక్షల ప్యాకేజీ కింద 1477 మందికి రూ.103.65 కోట్లకుగాను రూ.66.97 కోట్లు చెల్లింపులు పూర్తయ్యాయి. 1695 స్ట్రక్చర్లకుగాను 1125 మందికి రూ.48 కోట్లు చెల్లించాం. మొత్తం పరిహారంలో 81.19 శాతం చెల్లింపులు జరిగాయి.

ప్రశ్న: వంశధార ప్రాజెక్టు కీలకదశలో ఉన్న సమయంలో ఇంఛార్జి ఎస్ఈగా ఏవిధంగా న్యాయం చేయలగరు?

జ: మొన్నటివరకు ప్రాజెక్టు ఎస్ఈగా ఉన్న అప్పలనాయుడు ఉద్యోగ విరమణ చేయడంతో నన్ను ప్రభుత్వం ఇన్‌చార్జి ఎస్ఈగా నియమించింది. అయితే ఎక్కడా ఇన్‌చార్జి అనే భావన రానీయకుండా పూర్తి స్థాయిలో ప్రాజెక్టు పనులు పూర్తయ్యేవిధంగా ప్రయత్నాలు చేస్తున్నాం. విశాఖలో ఉన్నా సరే నిరంతరం అధికారులు, ఇంజనీర్లు, కాంట్రాక్టర్లతో తరచూ సంప్రదింపులు జరుపుతూ పని వేగం పుంజుకునేలా చేస్తున్నా. మరోవక్క ప్రాజెక్టు చివరి దశలో ఎక్కడా ఏ ఇబ్బందులు లేకుండా కలెక్టర్ ధనంజయరెడ్డి చేపడుతున్న చొరవ అంతా ఇంతాకాదు. ఎక్కడా ఏ సమస్యారాకుండా ఆయన చాకచక్యంగా వ్యవహరిస్తున్నారు. దీనివల్లే మాకు పని సులువవుతోంది. అటు జేసీ చక్రధర్‌బాబు కూడా తోడ్పాటు అందిస్తుండడంతో మా పని సులువవుతోంది.

సీన్.. రిపీట్!

(మొదటి పేజీ తరువాయి)


మత్స్యకారులకు ఆగ్రహాన్ని తెప్పించింది. దీంతో ఎప్పటికప్పుడు వారి నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుండటంతో పోర్టు పనులు ముందుకు సాగడం లేదు. గత మూడేళ్లుగా పోర్టు డైరెక్టర్‌గా ఉన్న రవికుమార్, వెంకటేషన్ ఈ ఏడాది పోర్టు డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కోయ ప్రవీణ్ జూలై 8న భావనపాడు ప్రాంతాన్ని పరిశీలించి మత్స్యకారులు, రైతులతో మాట్లాడారు. అయినప్పటికీ పోర్టు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ హైకోర్టులో ఇప్పటికే నాలుగు రిట్ పిటీషన్లు నమోదయ్యాయి. తాజాగా.. సంతబొమ్మాళి మండలం శలగపేట గ్రామానికి చెందిన 160మంది రైతులు హైకోర్టును ఆశ్రయించారు. 'తమంతా సన్న, చిన్నకారు రైతులమని, సమగ్ర సర్వే నిర్వహించలేదని, పర్యావరణ నివేదికలు కూడా సమగ్రంగా లేవని, కావున ఈ ప్రాంతంలో పోర్టు నిర్మించవద్దంటూ'.. లింగూడు ధర్మకేశవరావు, అంగ నారాయణస్వామి, ఎల్.ఆనందరావు తదితరులు నెం.22261/2017 పేరిట రిట్‌పిటీషన్ దాఖలు చేశారు. దీంతో రెవెన్యూ అధికారులు దీనిపై కౌంటర్ దాఖలు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. హైకోర్టులో రిట్‌పిటీషన్లతోపాటు గ్రీవెన్స్‌లోనూ పోర్టు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ గతంలో వినతులు సమర్పించారు. భావనపాడు, మర్రిపాడు, శలగపేట తదితర ప్రాంతాలకు చెందిన రైతులు, మత్స్యకారులు టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయంలోని 'మీకోసం' గ్రీవెన్స్‌సెల్‌లో ఒకేరోజు 400కుపైగా అర్జీలను అందజేశారు. జిల్లాకేంద్రంలోని గ్రీవెన్స్‌లో కూడా వినతులు సమర్పించారు. ఇదిలా ఉండగా, సంతబొమ్మాళి మండలం సీతానగరానికి చెందిన పీరుపల్లి రత్నాకరరావు, పీరుపల్లి కృష్ణవేణి ఆధ్వర్యంలో 16 మంది రైతులు 37878/2015 నెంబర్ కింద రిట్ పిటీషన్ దాఖలు చేసినా.. ఇటీవల కేసును ఉపసంహరించుకున్నారు. ఏదిఏమైనప్పటికీ ఇప్పటివరకూ 826 మంది 'భావనపాడు' పోర్టు వద్దంటూ హైకోర్టును ఆశ్రయించడంతో పనులు ఎలా ముందుకు సాగుతాయని అధికారులు ఆలోచనలో పడ్డారు.

మరోవైపు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మర్రిపాడు, శలగపేట, సీతానగరం తదితర ప్రాంతాలకు చెందిన రైతులతో భావనపాడు తీరప్రాంత మత్స్యకారులతో పలుమార్లు మాట్లాడారు. హైకోర్టులో వేసిన కేసులు ఉపసంహరించుకున్నాకే పోర్టు నిర్మాణ వ్యవహారం ముందుకు సాగుతుందని చెప్పడంతో అటు రైతులు, ఇటు మత్స్యకారులు మీమాంసలో పడ్డారు. కొందరు కేసులు ఉపసంహరణ చేసుకుందామని భావిస్తుండగా, మరికొందరు వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేస్తున్నారు. దీంతో పోర్టు నిర్మాణంపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి.

15 ఏళ్ల నిరీక్షణకు తెర

(మొదటి పేజీ తరువాయి)

హిందీ భాషాపండితులకు ఇన్నాళ్లకు మోక్షం లభించింది. 2002 డీఎస్సీ జాబితాలో ఉంటూ నియామక ఉత్తర్వుల కోసం నిరీక్షిస్తున్న వారికి ఉద్యోగయోగం కలిగింది. శ్రీకాకుళం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో శనివారం జాయింట్ కలెక్టర్ -2 పి.రజనీకాంతరావు, డీఈవో డా.ఆబోతుల ప్రభాకరరావు ఉద్యోగ నియామక కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రభుత్వం 85 మందిని జిల్లాలో ఎంపిక చేయగా.. ఈ కౌన్సెలింగ్‌కు 82మంది హాజరై నియామకపత్రాలు స్వీకరించారు. ధ్రువపత్రాల ధ్రువీకరణ అనంతరం నూతనంగా ఉద్యోగాలు సాధించిన వారిలో ఆనందం వెల్లివిరిసింది. తాము ఉద్యోగ సాధన కోసం చేసిన పోరాటాలు గుర్తుచేసుకొని అభ్యర్థులు ఆనందభాష్పాలు రాల్చారు. వీరిందరికీ జిల్లాలో వివిధ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సెకండరీగ్రేడ్ పాఠశాలల్లో నియమించారు. దీంతో సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయుల రిలీవింగ్ సమస్యకు కూడా కొంత పరిష్కారం లభించినట్లయింది. 15ఏళ్ల హిందీ పండితుల పోరాటానికి ప్రభుత్వం తీసుకున్న సానుకూల నిర్ణయంతో మోక్షం లభించింది. హిందీ పండితుల ఉద్యోగాల కౌన్సెలింగ్‌లో, భాషాపండితుల అప్‌గ్రేడేషన్ ప్రక్రియలో డీఈవో ప్రభాకరరావు కనబరిచిన ప్రత్యేక శ్రద్ధను ఏపీటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు సన్నశెట్టి రాజశేఖర్, ఇతర ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు అభినందించారు.



ఉద్యోగాలు పొందిన డీఎస్సీ 2002 అభ్యర్థులు

బుజ్జాయిల చేతుల్లో బొజ్జ గణపయ్య

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో 6 నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులు పాల్గొని.. మట్టి వినాయక ప్రతిమలను తయారు చేయవచ్చు. బహుమతులు అందుకోవచ్చు. చిన్నారులు తమతో పాటు పాత వాటర్ బాటిల్‌ను, పాత వస్త్రాన్ని తీసుకురావాలి. ఈ కార్యక్రమానికి వసతి సౌకర్యాన్ని శ్రీసాయి డిగ్రీ కళాశాల ఛైర్మన్ కలిశెట్టి అప్పలనాయుడు సమకూరుస్తున్నారు. మరిన్ని వివరాలకు 99854 11066 నంబర్‌కు సంప్రదించవచ్చు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎటువంటి ప్రవేశరుసుమూ చెల్లించనవసరం లేదు.

పనిచేయని 'బయోమెట్రిక్' వివరాలు అందించండి

(శ్రీకాకుళం సిటీ)

పాఠశాలల్లో ఈ-హాజరుకు సంబంధించి అందుబాటులో ఉంచిన బయోమెట్రిక్ పరికరాలు పనిచేయకపోతే ఆయా యంత్రాలను సంబంధిత ఉపవిద్యాశాఖాధికారి కార్యాలయాలకు సమర్పించాలని డీఈవో డా.ఆబోతుల ప్రభాకరరావు శనివారం సూచించారు. శ్రీకాకుళం డివిజన్‌కు సంబంధించి ఈ నెల 18, 21 తేదీల్లో (ఫోన్: 9182793637), పాలకొండ డివిజన్‌కు సంబంధించి ఈ నెల 19, 21 తేదీల్లో (ఫోన్: 9000768725), టెక్కలి డివిజన్‌కు సంబంధించి ఈ నెల 21, 22 తేదీల్లో (ఫోన్: 9985034819) ఆయా ఉపవిద్యాశాఖాధికారి కార్యాలయాల వద్ద ఉదయం 10 గంటలనుంచి సాయంత్రం 5 గంటల లోపు సమర్పించాలని తెలిపారు.

సూక్తి

మనిషి
ఔన్నత్యానికి
కొలబద్ద మేధస్సు
కాదు హృదయం
- మదర్ థెరిసా

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియంన ▸ ....
2. రకొత ▸ ....
3. రంశిబి ▸ ....
4. కివాలి ▸ ....

టంగ్ ట్విస్టర్స్

1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Two tiny tigers take two taxis to town.

ఔనా!

ఆస్ట్రేలియాలో 10 వేల బీచ్‌లు ఉన్నాయి. రోజుకో బీచ్‌ను సందర్శించినా 27 ఏళ్లు పడుతుంది.





ఎవరైనా పిల్లలు బాగా హుషారుగా ఉంటే అబ్బో ఈ అబ్బాయికి తెలివి అంతా ఇంతా కాదు అని అంటుంటారు. మరి నిజంగా తెలివిని పరీక్షలించాలంటే? ఓ వ్యక్తిని మేధావిగా గుర్తించాలంటే? అవి తెలుసుకోవడానికే ఓ పరీక్ష ఉంది.. అదే - 'ఐక్యూ(Intelligence Quotient) టెస్ట్. మహామహులే ఆ పరీక్షలో నెగ్గాలంటే తలలు పట్టుకుంటారు. అలాంటిది తెలివితేటల్లో ప్రఖ్యాత శాస్త్రవేత్తలు అల్బర్ట్ ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌ల స్థాయిని దాటేశాడు ఓ తెలుగు కుర్రాడు. అతడే బండి యశ్వంత్.

ఐక్యూ 162.. భాషలు 5

బ్రిటన్‌లో ఉన్న 'మెన్సా' క్లబ్ ఐక్యూను పరీక్షించడంలో ఎంతో ప్రఖ్యాతి చెందింది. ప్రపంచంలోనే అతి పురాతనమైన ఐక్యూ క్లబ్ ఇదే కావడం విశేషం. 1964లో రోలాండ్ బెరిల్, డాక్టర్ లాన్స్‌వేర్ కలిసి దీన్ని ప్రారంభించారు.



తెలివితేటలకు తూకం వేయాలంటే.. 'ఐక్యూ'(ఇంటెలిజెన్స్ కోషంట్) పరీక్షలో సత్తా చాటాల్సిందే. అందులో నెగ్గితే.. ప్రపంచ మేధావుల జాబితాలో ఒకరిగా పేరు పొందొచ్చు. బ్రిటన్‌లో ఈమధ్యే జరిగిన ఐక్యూ టెస్ట్‌లో మన తెలుగు అబ్బాయి మెరిశాడు. పన్నెండేళ్ల 'బండి యశ్వంత్' 162 మార్కులు గానూ, 162 సాధించి(ఐక్యూ పరీక్షలో అత్యధిక మార్కులు) ఔరా అనిపించాడు. వృత్తిరీత్యా యశ్వంత్ కుటుంబం లండన్‌లోని 'రీడింగ్'లో నివాసముంటుంది. యశ్వంత్ తండ్రి కృష్ణమోహన్, తల్లి మాధవి లత సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా చేస్తున్నారు. కృష్ణమోహన్ స్వస్థలం తెనాలి(గుంటూర్)లోని కొలకలూరు కావడం విశేషం.

'నేను ఈ విజయాన్ని నమ్మలేకపోతున్నాను. ఎంతో ఆనందంగా ఉంది. నాకు పజిళ్లు పూర్తి చేయడమంటే భలే సరదా. రూబిక్ క్యూబ్ సాల్వ్ చేసేదాకా పట్టు వదలను. త్వరలోనే ముంబైలో జరిగే 'ప్రపంచ రూబిక్ క్యూబ్ టోర్నమెంట్'లో పాల్గొనబోతున్నాను. నాకు ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులంటే చాలా ఇష్టం. భవిష్యత్తులో మంచి వ్యాపారవేత్తను కావాలని అనుకుంటున్నాను. కాల్పనిక కథలు చదువుతుంటాను. కొత్త టెక్నాలజీ గురించి ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుంటాను. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించాను. క్రికెట్ నా ఫేవరేట్ గేమ్. జర్మనీ, ఫ్రెంచి, స్పానిష్ భాషల్లో కూడా మాట్లాడగలను. ప్రస్తుతం లాటిన్, రష్యన్ భాషలను నేర్చుకుంటున్నాను. 'ఆస్ట్రానమీ క్లబ్'లో నేను ఓ మెంబర్‌ని కూడా. నాకు ఇష్టమైన పనిని, మనసు పెట్టి చేస్తాను'.

- యశ్వంత్



ఐక్యూ టెస్ట్ పరీక్ష ఎలా ఉంటుందంటే..

- ఇందులో రెండు పేపర్లు ఉంటాయి. ఒకటి 'కెటెల్ 3బీ పేపర్'. రెండోది 'కల్చర్ ఫెయిర్ స్కేల్'. ఈ రెండూ కలిపి రెండున్నర గంటల పరీక్ష ఇది. మొదటి పేపర్లో 42 ప్రశ్నలుంటే, రెండో దాంట్లో 250 ప్రశ్నలు ఉంటాయి.
- ఇందులో కష్టమైన ఇంగ్లీష్ పదాలకు అర్థాలు, వ్యతిరేక పదాలతో పాటు, బంధుత్వ ప్రశ్నలు, చిక్కులెక్కలు, మెదడు స్థాయిని పరీక్షించే తార్కిక ప్రశ్నలుంటాయి.

నవ్వుల్ నవ్వుల్

ఇద్దరు మేధావుల మాటలు..

మిస్టర్ మేధావి లింగం : ఒరేయ్! నువ్వు గేదె మీద వెళ్తున్నావు కదా. నిన్ను పోలీసులు పట్టుకుంటారు.
మిస్టర్ మేధావి గంగ : ఎందుకురా?
మిస్టర్ మేధావి లింగం : నువ్వు హెల్మెట్ పెట్టుకోలేదు కదా!
మిస్టర్ మేధావి గంగ : ఒరేయ్ ఇది ఫోర్ వీలర్. అందుకే బెల్టు పెట్టుకున్నా చూడు.
మిస్టర్ మేధావి లింగం : !!!!!!!!

చెప్పగలరా?

ఉరిలో ఉన్నా
కానీ గురిలో లేను
మేడలో ఉన్నా
కానీ మేనులో లేను
రాతలో ఉన్నా
కానీ రాయిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో
చెప్పగలరా?



జవాబులు


చెప్పగలరా? : ఉడత
జంతర్‌మంతర్ : 1. వినయం 2. కొరత 3. శిబిరం 4. వాకిలి
జంబ్లింగ్ వర్డ్స్ : 1.COLD 2.SOFT 3.RIDE 4.LIKE

జంబ్లింగ్ వర్డ్స్


ఈ కింది పదాలను సరిచేయండి

1. LCOD ▸ ....
2. STOF ▸ ....
3. DERI ▸ ....
4. KELI ▸ ....

దారి కనుక్కోండి



బొమ్మ గీయండి



వంశధారకు 2006లోనే భూసేకరణ

- ఎకరాకు రూ.1.3లక్షల చొప్పున పరిహారం పంపిణీ
- యుద్ధప్రాతిపదికన ప్రాజెక్టు పూర్తిచేయాలన్నదే లక్ష్యం
- ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదు చేయలేదు
- నిర్వాసితులకు ఇప్పటివరకు రూ. 306 కోట్లు చెల్లింపు
- మీడియా వాస్తవాల్ని గ్రహించాలి
- కలెక్టర్ ధనుంజయరెడ్డి


విలేఖరులతో మాట్లాడుతున్న కలెక్టర్ ధనుంజయరెడ్డి, పక్కన జేసీ, ఎస్పీ

శ్రీకాకుళం, ఆంధ్రజ్యోతి : వంశధార ప్రాజెక్టుకు 2006లోనే భూసేకరణ పూర్తయ్యిందని కలెక్టర్ ధనుంజయరెడ్డి తెలిపారు. శనివారం ఆయన కలెక్టరేట్‌లో విలేఖరులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వంశధార ప్రాజెక్టు, నిర్వాసితుల ఆందోళన.. ఇతరత్రా విషయాలను వివరించారు. ప్రాజెక్టుకు 2006లోనే 11,697 ఎకరాల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుందన్నారు. ఇందుకు అప్పటి చట్టప్రకారం ఎకరాకు రూ.1.3లక్షల చొప్పున పరిహారం చెల్లించామని చెప్పారు. 7154 మంది నిర్వాసితులకుగాను 6758 మందిని అర్హులుగా అప్పట్లో తేల్చారన్నారు. వీరికి పరిహారం, ఇళ్ల స్థలం కూడా మంజూరు చేశామని తెలిపారు.

2900 మందికి యూత్ ప్యాకేజీ..

సెక్షన్ 4(1)ప్రకారం రూ.5 లక్షల చొప్పున యూత్ ప్యాకేజీ కూడా వర్తింపజేశామన్నారు. పదిహేనేళ్ల నిండిన వారికీ ఈ ప్యాకేజీ అప్పట్లోనే ఇచ్చారని చెప్పారు. ఇలా 2900 మందికి చెల్లింపులు చేశారని తెలిపారు.

డిమాండ్లు సరికాదు..

ప్రధానంగా నిర్వాసితులు 2013 భూ సేకరణ చట్టప్రకారం పరిహారం కావాలంటూ డిమాండ్ చేస్తున్నారు. మైనర్లకు యూత్ ప్యాకేజీ కావాలంటూ పట్టుబడుతున్నారు. ఇవి నెరవేర్చడం కుదరదన్నారు. ఎక్కడా బలవంతంగా భూమి తీసుకోలేదు. 2006లోనే భూ బదలాయింపు కూడా జరిగిపోయిందన్నారు. అందుకే ఆ ప్రాంతాల్లో పంటల్ని తొలగించే బాధ్యత ఇరిగేషన్ శాఖకు అప్పగించామని తెలిపారు.

370 మందికే బకాయి..

6367 మంది నిర్వాసితులకు రూ. 306కోట్లు పంపిణీ చేశామన్నారు. కేవలం 370 మంది నిర్వాసితులకు పరిహారం చెల్లించాల్సి ఉందని చెప్పారు. ప్రతి శనివారం నిర్వాసితుల కోసం గ్రీవెన్స్ నిర్వహించి ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. యుద్ధప్రాతిపదికన ప్రాజెక్టు పూర్తిచేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు.

10 రోజుల్లో సమస్యలు చక్కదిద్దుతా..

నిర్వాసితుల కాలనీల్లో మౌలిక వసతులను కూడా కల్పించాన్నారు. పది రోజుల్లో కాలనీల్లో అన్ని సమస్యలు చక్కదిద్దుతామని తెలిపారు.

బయటి వ్యక్తులతోనే సమస్య జఠిలం

కొంతమంది బయటి వ్యక్తులు నిర్వాసితుల్ని రెచ్చగొడుతున్నారు. దీంతోనే సమస్యల జఠిలమవుతోందన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకునే ప్రాజెక్టు వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని చెప్పారు. అయితే చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని జేసీబీ దహనం, పనుల ప్రాంతాల వద్ద అలజడి పెంచడంతో కేసులు నమోదయ్యాయని చెప్పారు. ఎవరిపైనా ఉద్దేశపూర్వకంగా నమోదు చేయలేదన్నారు.

2.50 లక్షల ఎకరాలకు సాగునీరు

ప్రాజెక్టు పూర్తయితే 2.50 లక్షల ఎకరాలకు సాగునీరందుతుందన్నారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోకూడదని హితవు పలికారు. అలా కొంతమంది చేయడంతోనే బందోబస్తు పెంచాల్సిన అవసరం ఏర్పడిందన్నారు ఎవరి ఫోన్లను కూడా ట్రాప్ చేయట్లేదని చెప్పారు. మీడియా కూడా వాస్తవాలను గ్రహించాలని సూచించారు. ప్రజలు, రైతులు కూడా నిజాలు తెలుసుకునేట్టు ప్రచారం చేయాలని కలెక్టర్ కోరారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ చక్రధర్‌బాబు, ఎస్పీ త్రివిక్రమవర్మ, అదనపు ఎస్పీ షేక్‌షరీనాబేగం తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు న్యాయం చేయండి

- ప్రత్యేక గ్రీవెన్స్‌లో నిర్వాసితుల విన్నపం

కలెక్టరేట్ : తమను ఆదుకోవాలని వంశధార రిజర్వాయర్ నిర్వాసితులు కోరారు. శనివారం కలెక్టరేట్‌లో జేసీ చక్రధర్‌బాబు, జేసీ-2 పి.రజనీకాంతరావు ఆధ్వర్యంలో వంశధార నిర్వాసితుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాసితులు తమ సమస్యలను విన్నవించారు. అర్హత ఉన్నా తమకు యూత్ ప్యాకేజీ అందలేదని కొందరు వినతిపత్రాలు అందించగా, మరికొందరు తమకు ఇళ్ల స్థలం కేటాయించకుండా గ్రామాలు ఖాళీ చేయిస్తున్నారని విన్నవించారు. అర్హులను గుర్తించి న్యాయం చేయాలని కోరారు. ఇండ్ల స్థలాలకు సంబంధించి పరిహారం అందలేదని మరికొందరు ఫిర్యాదు చేశారు. అధిక సంఖ్యలో నిర్వాసితులు రావడంతో అధికారులు ప్రత్యేక శ్రద్ధతో వినతులు స్వీకరించారు.


అధికారులకు వినతులు అందిస్తున్న నిర్వాసితులు

1లోగా నీటిని విడుదల చేయాలి

- 25 నుంచి 31వరకు జల హారతి చేపట్టండి
- చౌడాం-మజ్జిగూడెం ప్రాజెక్టుకు అంచనాలు రూపొందించండి
- అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడి ఆదేశం


అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి అచ్చెన్న

శ్రీకాకుళం, ఆంధ్రజ్యోతి : జిల్లాలో వివిధ దశల్లో ఉన్న చిన్ననీటి పారుదల, ఎత్తిపోతల పథకాలను ఈ నెలాఖరులోగా ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేసి తీరాలని మంత్రి అచ్చెన్నాయుడు జిల్లా చిన్న నీటి పారుదల శాఖ అధికారులకు ఆదేశించారు. శనివారం ఆయన విజయవాడలో ఆంధ్రప్రదేశ్ చిన్న నీటిపారుదల సంస్థ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ కె. వెంకటేశ్వరరావు, జిల్లా నీటి పారుదల శాఖ ఎస్‌ఈ లక్ష్మీపతిరావుతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం ఈనెల 25 నుంచి 31వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రాజెక్టుల వద్ద జలహారతి కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. ఇందులో భాగంగా అన్ని ఎత్తిపోతల పథకాలను పూర్తి చేసి నీటిని విడుదల చేయాలని మంత్రి స్పష్టం చేశారు. నిర్మాణంలో ఉన్న నారాయణపురం, సుభద్రాపురం, చిన్నసాన, కొండపేట, నారాయణవలస-ఫేజ్ 2 ప్రాజెక్టుల నుంచి ఈ నెలాఖరులోగా నీటిని విడుదల చేయాలని సూచించారు. బొంతు, సారవకోట ప్రాజెక్టులకు టెండర్లను పిలవాలని ఆదేశించారు. కోటబొమ్మాళి మండలంలోని చౌడాం, హిరమండలంలోని మజ్జిగూడెం ప్రాజెక్టులకు హైడ్రాలజీ క్లియరెన్స్ వచ్చినందున వాటికి కూడా అంచనాలను రూపొందించాలన్నారు. ఈ నెల 24లోగా చిన్నసాన, సుభద్రాపురం పథకాల నుంచి నీటి విడుదలకు ట్రయల్ రన్ నిర్వహిస్తామని అధికారులు మంత్రికి వివరించారు.

సమ్మెకు సెలవుపై హర్షం

- మంత్రి అచ్చెన్నాయుడుకు ధన్యవాదాలు తెలిపిన ఆర్టీసీ కార్మిక సంఘ నేతలు


మంత్రి అచ్చెన్నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతున్న కార్మిక సంఘాల నేతలు

టెక్కలి : సమైక్యాంధ్ర సమ్మె కాలాన్ని సెలవుగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడంపై ఆర్టీసీ కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ మేరకు ఆర్టీసీ కార్మిక నేతలు రాష్ట్ర రవాణా, శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును శనివారం కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2013లో ఆగస్టు 13 నుంచి అక్టోబరు 11 వరకు సమైక్యాంధ్ర సమ్మె జరిగిందన్నారు. ఆ సమయాన్ని సమ్మెలో ఆర్టీసీ ఉద్యోగులకు ప్రత్యేక సెలవుగా మంజూరు చేస్తున్నామని చెప్పారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది ఆర్టీసీ కార్మికులకు ప్రయోజనం చేకూరిందని తెలిపారు. అనంతరం కార్మిక సంఘ నేతలు మాట్లాడుతూ ఆర్టీసీని పరిరక్షించడంతో పాటు సంస్థ లాభసాటిగా ప్రయాణించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. కార్మికుల ప్రయోజనాలు కాపాడడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. మంత్రిని కలిసిన వారిలో నేషనల్ మజ్దూర్ యూనియన్, ఎంప్లాయీస్ యూనియన్‌తో పాటు ఇతర యూనియన్ల నేతలు ఉన్నారు.

ఆర్మీ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

కలెక్టరేట్: ఆర్మీ ఉద్యోగాలకు సంబంధించి నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు విశాఖకు చెందిన సరస్వతి డిఫెన్స్ అకాడమీ అధినేత త్రినేత్రరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబరులో విజయనగరంలో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందేనన్నారు. ఈ శిక్షణకు సంబంధించి ముందస్తు ఎంపిక ప్రక్రియ ఆదివారం బాలికోన్నత పాఠశాలలో నిర్వహిస్తామని చెప్పారు.ఉచిత శిక్షణతో పాటు ఉచిత భోజన, వసతి సౌకర్యం కల్పించనున్నట్టు తెలిపారు. ఆసక్తి కలిగిన యువత ఉదయం 9.30 గంటలకు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ప్రాంగణం వద్దకు హాజరుకావాలని ఆయన కోరారు. వివరాలకు కార్యాలయానికి సంప్రదించాలన్నారు.



సిక్కోలుకు.. దోమకాటు..!

- ఫాగింగ్ కొన్ని ప్రాంతాలకే పరిమితం
- నామమాత్రంగానే యంత్రాలు..
- ఉన్నవాటిలో మరమ్మతులు

(శ్రీకాకుళం సిటీ)

దోమలపై సమరం చేద్దాం...ఆరోగ్యకర సమాజం నిర్మిద్దాం...ప్రభుత్వం నిత్యం ఇచ్చే నినాదాలివి... ప్రపంచ మలేరియా నివారణా దినోత్సవాన కూడా ఇదే నినాదం అంతటా వినిపించింది. దోమలపై దండయాత్ర పేరిట ప్రత్యేక కార్యక్రమాలు సైతం ఆ మధ్య నిర్వహించారు. కానీ క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి కానరావడం లేదు. ఎందుకంటే దోమల నివారణకు అత్యంత కీలకమైన ఫాగింగ్ యంత్రాలు సరిపడినన్ని లేకపోగా... ఉన్నవాట్లో చాలా పాడైపోయాయి. దోమల నివారణ ఎలా సాధ్యమన్న విషయం ప్రశ్నార్థకంగా ఉంది. శ్రీకాకుళం నగర పాలక సంస్థలో ఇదే పరిస్థితి నెలకొంది. ఒక ఫాగింగ్ యంత్రం కొనుగోలుకు రూ.60 వేలు ఖర్చవుతోంది. దీని వల్ల దోమల నివారణ కొంత వరకూ సాధ్యమవుతోంది. వీటిని కొనుగోలు చేస్తున్నారు. కాని ఆశించిన మేరకు పనులు జరగడం లేదు. ఇవి మూలకు చేరుతున్నాయి. మరమ్మతులకు గురవుతున్నాయి. ఈ తర్వాత వాటిని బాగుచేయడం లేదు. నగర పాలక సంస్థలో కొన్ని మురికివాడలతో పాటు శివారు కాలనీలు, కొన్ని వీధుల్లో దోమల స్వైరవిహారం చేస్తున్నాయి. ఫాగింగ్ నామమాత్రంగా చేయడం వల్ల వాటి నిర్మూలన పూర్తిస్థాయిలో వీలుకావడం లేదు. ఒక ఫాగింగ్ యంత్రం కొనుగోలు చేస్తే కనీసం ఐదేళ్లయినా వినియోగించాలి. ఎక్కడా ఆ పరిస్థితి కనిపించడం లేదు. శ్రీకాకుళం నగరంలో పారిశుధ్యం నిర్వహణకు ఏటా రూ.కోట్లు ఖర్చవుతోంది. సిబ్బంది జీతభత్యాలతో పాటు బ్లీచింగ్, చెత్త తరలింపు, డంపింగ్ యార్డుల అభివృద్ధి, ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారు. అయినా క్షేత్ర స్థాయిలో పెద్దగా మార్పు కనిపించడం లేదన్న ఆందోళన వ్యక్తమౌతోంది.

నగర పాలక సంస్థలో పరిస్థితి ఇదీ....

శ్రీకాకుళం నగర పాలక సంస్థలో ప్రస్తుతం లక్షా 40 వేల జనాభా ఉంది. కార్పొరేషన్‌గా అవతరించక ముందు మున్సిపాలిటీలో 36 వార్డులుండేవి. వీటిని అప్పట్లో 13 వార్డులకు ఒక డివిజన్ వంతున మూడు పారిశుధ్య డివిజన్లుగా విభజించారు. ఒక డివిజన్‌లో దోమల నివారణకు ఒక ఫాగింగ్ యంత్రం అవసరముంటుంది. ప్రస్తుత ం నాలుగు ఫాగింగ్ యంత్రాలు ఉన్నాయి. వాస్తవానికి కార్పొరేషన్‌గా ఆవిర్భవించిన తర్వాత నగరాన్ని 50 డివిజన్లుగా విభ జించారు. నగరం కూడా విస్తరించింది. శివారు ప్రాంతాల్లో ఆవాసాలు పెరిగాయి. అయినా పాత తరహాలోనే ఫాగింగ్ జరుగు తోంది. అది కూడా కొన్ని చోట్లే. పెరిగిన జనాభా, ఆవాసాలకు అనుగుణంగా ఫాగింగ్ యంత్రాలు అద నంగా సమకూర్చుకోవడంతో పాటు ఫాగింగ్ అన్ని ప్రాంతాల్లో చేపట్టాల్సి ఉంది. కానీ అలా జరగడం లేదు. పైగా ఉన్న నాలుగు ఫాగింగ్ యంత్రాల్లో ఒకటి మరమ్మతులకు గురై మూలన పడిపోవడం కొసమెరుపు.



మూలకు చేరిన ఫాగింగ్ యంత్రాలు

ఫాగింగ్ చేపడుతున్నాం

నగర పాలక సంస్థలో ఫాగింగ్ విషయమై ప్రజారోగ్య అధికారి డా.ధవళ భాస్కరరావు వద్ద ఆంధ్రజ్యోతి ప్రస్తావించగా నగరం నలుమూలలా ఫాగింగ్ చేపడతామన్నారు. అందుబాటులో ఉన్న మూడు యంత్రాలతో ఫాగింగ్ పొగ పెడతామన్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా ఫాగింగ్ పనులు పెంచుతామని వివరించారు.





రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

గోరక్‌పూర్ ఘటన ప్రభుత్వ వైఫల్యమే

రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

శ్రీకాకుళం సిటీ: 71 మందికిపైగా చిన్నపిల్లలు చిన్నచిన్న కారణాలతో పిట్టల్లా రాలిపోవడం దారుణమైన సంఘటన అని ఏపీ మెడికల్ అండ్ సేల్స్ రిప్స్ యూనియన్, ప్రజారోగ్య పరిరక్షణ కమిటీ, ప్రజారోగ్య వేదిక కమిటీ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం శ్రీకాకుళం ఎన్జీవో హోంలో 'గోరఖ్‌పూర్‌లో పసిపిల్లల మృతికి కారణం ప్రభుత్వాల వైఫల్యమే' అన్న అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చిన్నపిల్లలకు ఆక్సిజన్ అందకపోవడంతో ఈ ఘటన జరిగిందన్నారు. పుష్పాగ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు బీఆర్‌డీ మెడికల్ కళాశాల వారికి 43సార్లు తమ బాకీ రూ.68 లక్షలు ఇవ్వాల్సి ఉందని.. లీగల్ నోటీస్ సైతం అందించారి... అయినా సకాలంలో స్పందించకపోవడం వల్ల ఆక్సిజన్ అందక పిల్లలు చనిపోయారన్నారు. ఈ విషయంలో యూపీ ప్రభుత్వం దారుణంగా వైఫల్యం చెందిందన్నారు. ఆక్సిజన్ అందక చనిపోతే మెదడువాపు వ్యాధి, పరిసరాల అపరిశుభ్రం, మలేరియా అంటూ అక్కడి ప్రభుత్వం కుంటిసాకులు చెబుతోందని ఆరోపించారు. వీటిని ప్రభుత్వ హత్యలుగా అభివర్ణించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాద్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు. సమావేశంలో ఏపీఎంఎస్‌ఆర్‌యూ జిల్లా అధ్యక్షుడు డి.మారుతి ప్రసాద్, రాష్ట్రకార్యదర్శి యు.రవికుమార్, జిల్లాకార్యదర్శి ఎన్.మహేశ్వరరావు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాస్, బీఎస్ఎన్ఎల్ నుంచి గోవర్ధనరావు, యూటీఎఫ్ నుంచి రవీంద్ర, ఏపీటీఎఫ్ నుంచి భానుమూర్తి, జనవిజ్ఞానవేదిక నుంచి కూర్మారావు, బీఈఎఫ్ఐనేత శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలు సరికాదు

ఈయూ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

శ్రీకాకుళం సిటీ:శ్రీకాకుళం ఆర్టీసీ రెండో డిపో మేనేజర్ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నారని... అధికారాన్ని అడ్డంపెట్టుకొని విధుల్లో ఉన్న సిబ్బందిని వేధిస్తున్నారని ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ రీజనల్ కార్యదర్శి బి.కృష్ణమూర్తి ఆరోపించారు. డీఎం వైఖరిని నిరసిస్తూ శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణంలో శనివారం రిలే నిరాహారదీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ తమకు నచ్చిన కార్మికులపై ఒక మాదిరిగా, గిట్టనివారిపై మరోవిధంగా వ్యవహరిస్తూ పక్షపాతవైఖరి అవలంభిస్తున్నారని ఆరోపించారు. ఐవోడీ ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని, అలాగే విజయవాడ డ్యూటీలో ఉన్న డ్రైవర్లకు విశ్రాంతిలేకుండా పనిచేయిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై ధర్నా చేసినా స్పందించనందున నిరాహారదీక్షలు చేస్తున్నామని..తదుపరి సమ్మెచేసేందుకు నిర్ణయించామన్నారు. నిరాహారదీక్షలో డిపో సెక్రటరీ కె.బాబూరావు, కేఎస్ రావు, కేవీ రమణ, ఎస్.జోగారావు కూర్చున్నారు. కార్యక్రమంలో ఈయూ జోనల్ అధ్యక్షుడు సీహెచ్ వెంకటరావు, ముఖ్యనాయకులు ఎస్.అప్పారావు, ఎస్ఎస్ఆర్ శర్మ, కె.గణేశ్వరరావు, పి.నానాజీ, పి.రమేష్, బీఎన్‌రావు, ఎ.అప్పారావు పాల్గొన్నారు.



దీక్షాపరులకు సంఘీభావం తెలుపుతున్న ఈయూ నేతలు

అలరించిన ఇంద్రజాల ప్రదర్శన

బాపూజీ కళామందిర్(పాతశ్రీకాకుళం) : నగరంలోని బాపూజీ కళామందిర్‌లో శనివారం బాలు ఇంద్రజాల ప్రదర్శన విశేషంగా అలరించింది. కట్టిపడేసింది. తాడుపట్టి లాగుట, కత్తితో పొడుచుకోవడం, పావురాన్ని విడిచిపెట్టుట, జాతీయ జెండా ఆవిష్కరణ తదితర ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో బాలు గురువు రాజు, ప్రముఖ నృత్యకళాకారుడు రఘుపాత్రుని శ్రీకాంత్, శివాణి కళాశాల ఎండీ దుప్పల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు. బాలును అభినందించారు.



ఇంద్రజాల ప్రదర్శననిస్తున్న బాలు



కేక్ కట్‌చేస్తు్న ఎయిర్ ట్రావెల్స్ ప్రతినిధులు

ఓర్విలే రైట్ జన్మదిన వేడుకలు

శ్రీకాకుళం సిటీ:శ్రీకాకుళం ఎయిర్‌ట్రావెల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విమానం కనుగొన్న రైట్ సోదరుల్లో ఒకరైన ఓర్విలే రైట్ జన్మదిన వేడుకలు శనివారం నాగావళి హోటల్‌లో ఘనంగా నిర్వహించారు. ఎయిర్‌ట్రావెల్స్ సంఘ అధ్యక్షుడు వరదా రెడ్డి, శ్రీకాకుళం అధ్యక్షుడు నటుకుల మోహన్, ఇన్‌టాక్ కన్వీనర్ రాధాప్రసాద్, డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు, విశ్రాంత సెట్‌శ్రీ సీఈవో సురంగి మోహనరావు, వరదా కొండబాబు, చార్టర్డ్ అకౌంటెంట్ శ్రీరాంమూర్తి, సిమెంట్ డీలర్స్ సంఘ జిల్లా అధ్యక్షుడు కాపవరపు సీజు తదితరులు పాల్గొన్నారు.

రూ.3.90 లక్షల కరువు నిధులు విడుదల

కోటబొమ్మాళి: మండలానికి 2015-16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.3.90 లక్షల కరువు నిధులు విడుదలైనట్లు స్థానిక వ్యవసాయాధికారి ఎన్.శ్రీనివాసరావు తెలిపారు. సుమారు 15 వేల ఎకరాలకు సంబంధించిన 12,600 మంది రైతులకు బ్యాంకు ఖాతాల్లో ట్రెజరీ ద్వారా ఈ సొమ్ము జమచేయనున్నామని చెప్పారు. రైతులు తమ బ్యాంకు ఖాతాలను పరిశీలించుకోవాలని సూచించారు.

26న టెక్కలి మండల సర్వసభ్య సమావేశం

టెక్కలి: ఈనెల 26వ తేదీన టెక్కలి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ మట్ట సుందరమ్మ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వై.రవీంద్రకుమార్ తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ సమావేశానికి విధిగా సభ్యులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

కిటకిటలాడిన నవగ్రహ మండపాలు

సంతబొమ్మాళి: మండలంలోని శనీశ్వర ఆలయాలు శనివారం భక్తులతో కిటకిటలాడాయి. శని త్రయోదశి కావడంతో మండలంలోని బోరుభద్ర, సంతబొమ్మాళి, వల్లేవలసల్లో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు నవగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శివాలయాలను దర్శించుకున్నారు.

'మొక్కే మనకు మందు'



గోకర్ణపురంలో మొక్క నాటుతున్న ఎంపీడీఓ రమేష్‌నాయుడు

మెళియాపుట్టి: మొక్క ఉంటే మనం ఆరోగ్యకరంగా ఉంటామని ఎంపీడీఓ ఎన్.రమేష్‌నాయుడు అన్నారు. శనివారం గోకర్ణపురం, రాజపురం గ్రామాల్లో వనం-మనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటి చుట్టూ పచ్చదనం ఉంటేనే ఆరోగ్యకరంగా జీవించగలుగుతారని చెప్పారు. ప్రతి ఒక్కరు మొక్కలు పెంపకానికి ముందుకురావాలని కోరారు. జోడూరులో టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు అనపాన రాజశేఖరరెడ్డి, ఈవోపీఆర్‌డీ ప్రసాద్ పండ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు భాస్కర్‌గౌడో, సర్పంచ్‌లు అజయ్‌కుమార్, గోపి, సంతోష్‌నాయక్, శ్రీనివాసరావు, గూడ రామారావు తదితరులు పాల్గొన్నారు.

'ఆడిట్‌కు సిద్ధం కండి'



ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచనలిస్తున్న ఏపీడీ లవరాజు

మెళియాపుట్టి: ఉపాధి పనులపై ఆడిట్ జరుగుతున్నందున రికార్డులన్నీ సిద్ధం చేయాలని ఉపాధి హామీ పథకం ఏపీడీ లవరాజు చెప్పారు. శనివారం ఆయన స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు పలు సూచనలు చేశారు. ఆడిట్ బృందాలకు ఏ రికార్డు కావాలన్నా ఇచ్చేలా ఉండాలన్నారు. అశ్రద్ధ వహించే ఫీల్డ్‌అసిస్టెంట్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జాతీయ స్థాయిలో ఉత్తమంగా ఉండేవిధంగా చూసుకుందామన్నారు. రికార్డుల ఫైలింగ్‌లో శుభ్రత పాటించాలని తెలిపారు. ఆయన వెంట ఎంపీడీఓ ఎన్.రమేష్‌నాయుడు, ఏపీఓ బి.సురేష్ తదితరులు ఉన్నారు.

నంద్యాలలో ఎమ్మెల్యే కలమట ప్రచారం

మెళియాపుట్టి: కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న భూమా బ్రహ్మానందరెడ్డికి మద్దతుగా పాతపట్నం ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి ప్రచారం చేస్తున్నారు. శనివారం ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి అఖిలప్రియతో కలిసి రోడ్‌షోలో పాల్గొన్నారు. తమకు అప్పగించిన వార్డుల్లో టీడీపీకి ప్రతి ఒక్కరు ఓటువేసే విధంగా ప్రచారం నిర్వహించాలని కలమటకు సూచించినట్లు తెలిపారు.

బాలారిష్టాలు దాటని హుద్‌హుద్ ఇళ్ల నిర్మాణం

టెక్కలి: హుద్‌హుద్ ఇళ్ల నిర్మాణానికి బాలారిష్టలు తీరడం లేదు. 2014 అక్టోబర్‌లో వచ్చిన హుద్‌హుద్ తుఫాన్ ప్రభావంతో గూడు కోల్పోయిన వారికి డివిజన్ కేంద్రమైన టెక్కలి కంకరబంద ప్రాంతంలో 192 హుద్‌హుద్ ఇళ్ల కాలనీ నిర్మించాలనే తలంపుతో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఏప్రిల్ 14, 2016న శంకుస్థాపన చేశారు. రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ అధికారుల అనాలోచిత నిర్ణయాలు హుద్‌హుద్ ఇళ్ల కాలనీ నిర్మాణానికి ఆదిలోనే ఆటంకాలు ఎదురయ్యాయి. హుద్‌హుద్ తుఫాన్ 2014లో వస్తే 2016లో హుద్‌హుద్ కాలనీకి శంకుస్థాపన జరిగితే నేటికీ పునాదుల స్థాయి దాటలేదు. దీంతో పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో భాగంగా టెక్కలిలో జీ+1 తరహాలో 192 ఇళ్ల నిర్మాణానికి రూ.7 కోట్ల 68 లక్షలు, ఈ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రూ.కోటి 53 లక్షల 60 వేలు(మొత్తంగా రూ.9 కోట్ల 21 లక్షల60 వేలు) హుద్‌హుద్ ఇళ్ల కాలనీల నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు కేటాయించింది. ప్రస్తుతం కంకరబందలో నిర్మాణమవుతున్న కాలనీ ఇళ్లు పిల్లర్స్ స్థాయి నుంచి భూమట్టం స్థాయికి చేరుకున్నాయి. అసలే అది బంద ప్రాంతం కావడంతో కాంట్రాక్టర్లు మరింత లోతుగా పిల్లర్స్‌ను వేసి నిర్మాణ పనులను ప్రారంభించి పై భాగం మట్టితో నింపినా చివరకు పిల్లర్స్ స్థాయిలో నీరు నిలిచిపోవడంతో అటు అధికారుల్లో సైతం ఆందోళన నెలకొంది. గతంలో ఇది బంద కావడం, ఎత్తు చేయకుండానే నిర్మాణ పనులు జరిపించడంతో చూసేవారికి సైతం నీటిలో హుద్‌హుద్ ఇళ్ల కాలనీ నిర్మాణం జరుపుతున్నారంటూ ముక్కున వేలేసుకుంటున్నారు. టెక్కలిలో ఇటీవల మెయిన్ రోడ్డు విస్తరణలో పలువురు బాధితులకు హుద్‌హుద్ తుఫాన్‌లో నష్టపోయిన వారికి ఈ ఇళ్లు ఇచ్చేందుకు ప్రజాప్రతినిధులు జాబితాలను మరోపక్క సిద్ధం చేస్తున్న తరుణంలో చిన్నపాటి వర్షాలకే హుద్‌హుద్ కాలనీ నిర్మాణం జరుగుతున్న ప్రాంతంలో నీరు చేరడం ఆందోళనకు గురిచేస్తోంది. ఇక్కడ ఇళ్ల కాలనీ నిర్మాణం జరిగిన తరువాతైనా నీటి గండం తప్పదేమోనని పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే హుద్‌హుద్ ఇళ్ల కాలనీ నిర్మాణంలో గృహ నిర్మాణ శాఖ అధికారులు ఈ పరిస్థితిని చూసి నీళ్లు నములుతున్నారు.



హుద్‌హుద్ ఇళ్ల కాలనీల్లో పిల్లర్స్ స్థాయిలోనే చేరిన నీరు

డంపింగ్ యార్డులు ఏవీ?

- గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ చెత్తకుప్పలు
- పట్టించుకోని పాలకులు

కోటబొమ్మాళి: ప్రభుత్వం స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా అన్ని పంచాయతీల్లో డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయాలని నిధులు కేటాయించి అధికారులు భారీ ఎత్తున ప్రచారం చేసినప్పటికీ ఏ పంచాయతీలోనూ చలనం కానరావడం లేదు. అధికారులు స్థలాలను పరిశీలించడం, సర్పంచ్‌లకు సూచించడంతోనే మమ అనిపిస్తున్నారు. సర్పంచ్‌లు కూడా ఈ విషయంలో ఏమాత్రం ముందడుగు వేసే పరిస్థితులు కానరావడం లేదు. దీంతో గ్రామాల్లో ఎక్కడి చెత్త అక్కడే ఉంటోంది. ఫలితంగా ప్రజలు అంటు వ్యాధుల బారిన పడుతున్నారు. దీనికితోడు ప్రస్తుతం వర్షాలు పడుతుండడంతో చెత్తకుప్పలు, మురుగు గుంతలు మరింత కంపుకొడుతున్నాయి. దోమలు, కీటకాలు విలయతాండవం చేస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి డంపింగ్ యార్డుల నిర్మాణం చేపట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సర్వత్రా కోరుతున్నారు.



కొత్తపేట జంక్షన్ సమీపంలో పేరుకుపోయిన చెత్త

వినాయక విగ్రహాల తయారీలో బిజీ బిజీ

- పశ్చిమ్ బంగ నుంచి వచ్చిన కళాకారులు

టెక్కలి: వినాయక చవితి దగ్గర పడుతుండడంతో విగ్రహాల తయారీలో కళాకారులు బిజీ బిజీగా ఉన్నారు. ముఖ్యంగా పశ్చిమ్‌బంగ నుంచి వచ్చిన కళాకారులు వినాయక ప్రతిమల తయారీలో నిమగ్నమైవున్నారు. ఇప్పటికే భారీ విగ్రహాలు, మధ్య, చిన్నసైజు విగ్రహాలను రాత్రి, పగలు తయారుచేస్తున్నారు. రకరకాల ఆకృతుల్లో వినాయక విగ్రహాలు తయారుచేయడంలో పశ్చిమ్‌బంగ కళాకారులది అందవేసిన చెయ్యి. జిల్లాలో వినాయక విగ్రహాల తయారీలో టెక్కలికి ఓ ప్రత్యేక స్థానముంది. పెద్దబ్రాహ్మణవీధి జంక్షన్‌లోని రాజావారి కోటలో పశ్చిమ్ బంగలోని మిడ్నపూర్ జిల్లా పటాస్‌పూర్ గ్రామం నుంచి ఏటా జ్యోతీంద్ర మైకాదాస్ నేతృత్వంలో పదుల సంఖ్యలో తయారీదారులు వచ్చి వందల సంఖ్యలో రకరకాల విగ్రహాలు తయారు చేస్తుంటారు. వీటి ధర రూ.3 వేల నుంచి రూ.30 వేల వరకు ఉంటుంది. అలాగే వినాయక చవితి తర్వాత దసరా ఉత్సవాలు ప్రారంభమవుతాయి. దీంతో వినాయక విగ్రహాలతో పాటు సరస్వతి, దుర్గ ప్రతిమలు, విశ్వకర్మ విగ్రహాలను కూడా వీరు తయారు చేస్తున్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చి ఈ ప్రాంతంలో వినాయక విగ్రహాలు కొనుగోలు చేస్తున్నారు. చాలాచోట్ల వినాయక విగ్రహాలు అచ్చుబొమ్మలకు ప్రాధాన్యం ఉన్నా, ఇక్కడ మాత్రం మట్టితో చేసిన బొమ్మలే లభ్యమవుతున్నందున ఎక్కువమంది కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు.



బెంగాలీ కళాకారులు తయారుచేస్తున్న విగ్రహాలు

29న డివిజన్ స్థాయి యువజనోత్సవం

టెక్కలి: ఈనెల 29వ తేదీన స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డివిజన్ స్థాయి యువజనోత్సవం నిర్వహించనున్నట్లు సెట్‌శ్రీ సీఈవో బి.వి.ప్రసాదరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా 15 నుంచి 29 ఏళ్లలోపు వారికి సాంస్కృతిక పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. డివిజన్ స్థాయిలో ప్రథమ స్థానం పొందినవారు జిల్లాస్థాయి పోటీలకి అర్హులని, జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన వారు రాష్ట్రస్థాయి పోటీలకు, రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో ఉన్న వారు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

గరిష్ఠంగా 20 మంది సభ్యులతో జానపద నృత్యాలు, వాయిద్య కళాకారులతో సహా గరిష్ఠంగా పదిమందితో జానపద గీతాలు, 12 మంది వరకు వన్‌యాక్ట్ ప్లే, హిందీ, ఇంగ్లిష్‌లో వక్తృత్వ పోటీలు, హిందుస్థాని, కర్ణాటక సంప్రదాయ గాత్రం, మణిపురి, కథక్, భరతనాట్యం, కూచిపూడి సంప్రదాయ నృత్యం, పిల్లనగ్రోవి, వీణ, సితార సంప్రదాయ వాయిద్యాలు, మృదంగం, తబల, లలితసంగీతం బాణీలో ఉండే హార్మోనియం, భారతీయ లేక వెస్ట్రన్ సంగీతమైన గిటార్ వంటి వాటితో యువజనోత్సవాల్లో పాల్గొనవచ్చునని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన కళాకారులు సొంత ఖర్చులతో ఉదయం 9 గంటలకు వచ్చి పోటీలు ముగిసే వరకూ ఉండాలని తెలిపారు.

జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే వారు భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించిన విషయాలపైన ప్రదర్శించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9849909078, 9494778819 నెంబర్లలో కార్యాలయ పనివేళల్లో సంప్రదించాలని సూచించారు. లేదా తమ కార్యాలయంలో పని వేళల్లో సంప్రదించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పాఠశాలలో స్వచ్ఛభారత్

గడిముడిదాం(రాజాంఅర్బన్): గడిముడిదాం ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. హెచ్ఎం ఎం.సత్యంనాయుడు, ఉపాధ్యాయులు కె.తిరుమలరావు, అప్పలస్వామి, శంకరరావు, బాలమురళీ తదితరుల పర్యవేక్షణలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పిచ్చి మొక్కలు తొలగించి ఆవరణను పరిశుభ్రం చేశారు.



పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న విద్యార్థులు

సమాచారమ్

నైరెడ్‌లో శిక్షణకు 23న ఎంపికలు

రాజాంరూరల్: నైరెడ్‌లో వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చేందుకు ఈనెల 23న ఎంపికలు నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ డి.సాయి కుమార్, పీవో సీహెచ్ నాగరాజు తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలకు చెందిన 19 నుంచి 40 ఏళ్ల లోపు ఆసక్తిగల నిరుద్యోగ యువతీ, యువకులు ఇంటర్వ్యూలకు ఉదయం 9.30 గంటలకు హాజరుకావాలన్నారు. పదో తరగతి చదివిన వారు అర్హులన్నారు. పదో తరగతి మార్కుల జాబితాతో పాటు రేషన్‌కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు తీసుకురావాలన్నారు. పురుషులకు ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, మొబైల్‌ఫోన్ రిపేరింగ్, కార్ డ్రైవింగ్, కంప్యూటర్ డీటీపీ రంగం, జెంట్స్ టైలరింగ్‌ల్లో శిక్షణ ఇస్తామన్నారు. మహిళలకు హోం నర్సింగ్, బ్యూటీషియన్, లేడీస్‌టైలరింగ్‌ల్లో శిక్షణ ఉంటుందన్నా రు. శిక్షణ సమయంలో ఉచిత వసతి, భోజన సౌకర్యం కూడా కల్పిస్తామని, ఇతర వివరాలకు 9989057451, 8985923142, 08941-253144 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

● 23న రెండు దుకాణాలకు బహిరంగ వేలం

రాజాంరూరల్: పట్టణంలోని నగర పంచాయతీకి చెందిన సూర్య షాపింగ్ కాంప్లెక్స్‌లో 6, 9 దుకాణాలకు ఈ నెల 23న సాయంత్రం 4 గంటలకు బహిరంగ వేలం నిర్వహి స్తున్నట్లు ఇన్‌చార్జి కమిషనర్ బొడ్డేపల్లి రాము తెలిపారు. ఈ దుకాణాలు ఖాళీ అయినందున బహిరంగ వేలం వేస్తున్నామన్నారు. వేలంలో పాల్గొనదలచిన వారు నగరపంచాయతీకి ఎటువంటి బకాయి ఉండరాదని, వేలం రోజు ధరావత్తు నిమిత్తం రూ.6 వేలు చెల్లించాల్సి ఉందన్నారు. ఆసక్తి గలవారు బహిరంగ వేలంలో పాల్గొనాలని సూచించారు.

బేగేజీ స్క్రీనర్లుగా పది మంది ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

రాజాంరూరల్: జీసీఎస్ఆర్ కళాశాలలో జులైలో నిర్వహించిన బేగేజీ స్క్రీనర్స్ ఉద్యోగాలకు పది మంది ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కేవీప నాయుడు తెలిపారు. కళాశాల ప్రాంగణ ఎంపికలో విద్యార్థులు ప్రతిభ కనబరిచారన్నారు హైదరాబాద్ జీఎంఆర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో బ్యాగేజీ స్క్రీనర్స్ ఉద్యోగాలకు 50 మంది రాతపరీక్షకు హాజరుకాగా 10 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. హైదరాబాద్ రక్ష అకాడమీ ద్వారా వీరికి శిక్షణ ఇస్తారని, శిక్షణ అనంతరం విమానాశ్రయంలో విధులు నిర్వహిస్తారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.పురుషోత్తమరావు, రెడ్డి విశ్వేశ్వరరావు తదితరులు అభినందించారు.

గోరక్‌పూర్ ఘటన ప్రభుత్వ వైఫల్యమే

రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

శ్రీకాకుళం సిటీ: 71 మందికిపైగా చిన్నపిల్లలు చిన్నచిన్న కారణాలతో పిట్టల్లా రాలిపోవడం దారుణమైన సంఘటన అని ఏపీ మెడికల్ అండ్ సేల్స్ రిప్స్ యూనియన్, ప్రజారోగ్య పరిరక్షణ కమిటీ, ప్రజారోగ్య వేదిక కమిటీ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం శ్రీకాకుళం ఎన్జీవో హోంలో 'గోరఖ్‌పూర్‌లో పసిపిల్లల మృతికి కారణం ప్రభుత్వాల వైఫల్యమే' అన్న అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చిన్నపిల్లలకు ఆక్సిజన్ అందకపోవడంతో ఈ ఘటన జరిగిందన్నారు. పుష్పాగ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు బీఆర్‌డీ మెడికల్ కళాశాల వారికి 43సార్లు తమ బాకీ రూ.68 లక్షలు ఇవ్వాల్సి ఉందని.. లీగల్ నోటీస్ సైతం అందించారని... అయినా సకాలంలో స్పందించకపోవడం వల్ల ఆక్సిజన్ అందక పిల్లలు చనిపోయారన్నారు. ఈ విషయంలో యూపీ ప్రభుత్వం దారుణంగా వైఫల్యం చెందిందన్నారు. ఆక్సిజన్ అందక చనిపోతే మెదడువాపు వ్యాధి, మలేరియా అంటూ అక్కడి ప్రభుత్వం కుంటిసాకులు చెబుతోందని ఆరోపించారు. వీటిని ప్రభుత్వ హత్యలుగా అభివర్ణించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాద్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు. సమావేశంలో ఏపీఎంఎస్ఆర్‌యూ జిల్లా అధ్యక్షుడు డి.మారుతిప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి యు.రవికుమార్, జిల్లాకార్యదర్శి ఎన్.మహేశ్వరరావు, సీఐటీయూ అధ్యక్షుడు కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లూ లేవు.. కాలువలూ లేవు

● దశాబ్దాలుగా ఇబ్బందులు
● పట్టించుకోని నగర పంచాయతీ అధికారులు
● ఇదీ గాయత్రీ కాలనీ దుస్థితి..



గాయత్రీ కాలనీ రోడ్డు దుస్థితి..



రోడ్డుపై నిలువ ఉన్న వర్షపు నీరు

రాజాంఅర్బన్: పట్టణంలోని గాయత్రీ కాలనీ సుమారు 16 ఏళ్ల కిందట ఏర్పాటైంది.. అయితే నేటికీ కాలువలు, రోడ్డు లేకపోవడంతో స్థానికులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు.. కాలనీలో సదుపాయాలు కల్పించాల్సిన అధికారులు పత్తా లేకపోవడంతో కాలనీ వాసుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి.. నగర పంచాయతీకి పన్నులను సకాలంలో కడుతున్నా కనీస వసతుల కల్పనలో అధికారుల నిర్లక్ష్యంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.. సుమారు 500 ఇళ్లు పది వీధులుగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు.. అయితే సగానికి పైగా వీధుల్లో కాలువలు, రోడ్ల నిర్మాణం జరగలేదు.. మట్టి రోడ్లే కావడంతో ఏమాత్రం వర్షం కురిసినా రోజుల తరబడి బురదమయంగా తయారై రాకపోకలకు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. కాలువలు నిర్మించకపోవడంతో ఇళ్లలో వాడిక నీరు మట్టి రోడ్లు, ఖాళీ స్థలాల్లో రోజుల తరబడి నిలువ ఉండి మురికి కూపాలుగా తయారవుతున్నాయి.. దీంతో దోమలు ఉత్పత్తి చెంది వ్యాధులబారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో రోడ్లు, కాలువల నిర్మాణం చేపట్టాలని, సదుపాయాలు కల్పించాలని అనేక పర్యాయాలు ప్రజాప్రతినిధులు, నగర పంచాయతీ అధికారులు, జన్మభూమి గ్రామ సభల్లో అధికారులను కోరినా పట్టించుకోవడం లేదన్న ఆవేదన స్థానికుల్లో వ్యక్తమవుతోంది..

తాము నగర పంచాయతీ పరిధిలో ఉన్నామా అన్న అనుమానాలను వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీ సమస్యలు పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని వారు వేడుకుంటున్నారు.

కాలువల్లేక ఇబ్బంది



కాలనీ రెండో వీధిలో కాలువలు పూర్తిస్థాయిలో లేవు. చిన్న కాలువ నిర్మించి వదిలేయడంతో వాడుక, వర్షపునీరు కూడా నిలిచిపోయి చెరువును తలపిస్తోంది. దీంతో దోమలు వృద్ధి చెంది జ్వరాలు వ్యాపిస్తున్నాయి. అధికారులు పట్టించుకోవడం లేదు..

-అరుణ, గృహిణి, కాలనీవాసి

రోడ్ల పరిస్థితి దారుణం



కాలనీలో మట్టి రోడ్లు తప్ప సీసీ రహదారులు లేక ఇబ్బంతులుపడుతున్నాం. మట్టిరోడ్లు కూడా రెండు వీధుల్లోనే ఇటీవల వేశారు. కాలువలు లేక వర్షపునీరు, వాడుక నీరు రోడ్డుపైనే నిల్వ ఉండిపోయి నడిచేందుకు కూడా అవకాశం లేకుండా ఉంది.

-యు.ఢిల్లేశ్వరరావు, రైతు, కాలనీ వాసి

సమస్యల పరిష్కారమే పీఆర్టీయూ లక్ష్యం





మాట్లాడుతున్న పీఆర్టీయూ నేత పైడిరాజు, యూటీఎఫ్ నాయకుడు రమణ

బుచ్చింపేట(రాజాంఅర్బన్): ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పీఆర్టీయూ ధ్యేయమని మండల శాఖ అధ్యక్షుడు ఎస్.పైడిరాజు అన్నారు. శనివారం బుచ్చింపేట, గడిముడిదాం, డోలపేట, కంచరాం, దోసరి, గురవాం, పొగిరి, సారధి, బొద్దాం, జీసీపల్లి తదితర గ్రామాల్లోని పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యలను ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. సర్వీసు రూల్స్ ఇంప్లిమెంటేషన్, జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతులు, సీపీఎస్ విధానం రద్దు, ప్రత్యేక ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ కృషిచేస్తుందన్నారు. సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.కొండలరావు, జిల్లా కౌన్సిలర్ బి.రామకృష్ణ, కుదమ తిరుమలరావు, బాలమురళీకృష్ణ, అప్పలనాయుడు, ఎన్‌సీప నాయుడు, పక్కి ఉమామహేశ్వరరావు, అప్పలనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏకరూప దుస్తుల పంపిణీలో అలసత్వం తగదు

వంగర: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు ఇంతవరకు అందించక పోవడం దారుణమని యూటీఎఫ్ మండల నాయకుడు ఆంబోతుల రమణ అన్నారు. శనివా రం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో యూటీఎఫ్ కార్యవర్గ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం లేనిపోని జీవోలు జారీ చేసి ఉపాధ్యా యులను అనేక ఇబ్బందులకు గురిచేస్తోందని, 9, 10 తరగతులకు ఒక్కసారిగా మోడల్ పాఠశాలల పేరుతో ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టడం వల్ల ఇబ్బంది కలుగుతుందన్నారు. 135 జీవో ప్రకారం ఒప్పంద వేతన పత్రాలపై సంతకాలు చేసిన పదో పీఆర్సీ అమలు అయిన తరువాత చాలా నష్టపోయారన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని, లేకుంటే ఉద్యమం తప్పదన్నారు. సమావేశంలో యూటీఎఫ్ నాయకులు పల్ల మురళి, యశోబు, అప్పలనాయుడు, అచ్యుతరావు, జయరాం తదితరులు పాల్గొన్నారు.

ఓర్విలే రైట్ జన్మదిన వేడుకలు



కేక్ కట్‌చేస్తున్న ఎయిర్ ట్రావెల్స్ ప్రతినిధులు

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళం ఎయిర్‌ట్రావెల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విమానం కనుగొన్న రైట్ సోదరుల్లో ఒకరైన ఓర్విలే రైట్ జన్మదిన వేడుకలు శనివారం నాగావళి హోటల్‌లో నిర్వహించారు. ఎయిర్‌ట్రావెల్స్ సంఘ అధ్యక్షుడు వరదారెడ్డి, శ్రీకాకుళం అధ్యక్షుడు నటుకుల మోహన్, ఇన్‌టాక్ కన్వీనర్ రాధాప్రసాద్, డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు, విశ్రాంత సెట్‌శ్రీ సీఈవో సురంగి మోహనరావు, వరదా కొండబాబు, సిమెంట్ డీలర్స్ సంఘ జిల్లా అధ్యక్షుడు కాపవరపు సీజు పాల్గొన్నారు.

ఆర్మీ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

కలెక్టరేట్: ఆర్మీ ఉద్యోగాలకు సంబంధించి నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు విశాఖకు చెందిన సరస్వతి డిఫెన్స్ అకాడమీ అధినేత త్రినేత్రరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబరులో విజయనగరంలో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందేనన్నారు. ఈ శిక్షణకు సంబంధించి ముందస్తు ఎంపిక ప్రక్రియ ఆదివారం బాలికోన్నత పాఠశాలలో నిర్వహిస్తామని చెప్పారు.

21 నుంచి సంకల్ప సిద్ధి యాత్ర

టెక్కలి: క్విట్ ఇండియా ఉద్యమం జరిగి 75 ఏళ్లు నిండుతున్న నేపథ్యంలో గ్రామ స్థాయిలో ఈనెల 21 నుంచి 25 వరకు సంకల్ప సిద్ధి యాత్ర నిర్వహించి ప్రధాన మంత్రి సందేశాన్ని వినిపిస్తూ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించాలని పంచాయతీరాజ్ రూరల్ కమిషనర్ నుంచి ఆదేశాలు అందినట్లు ఎంపీడీఓ వై.రవీంద్రకుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. క్షేత్రస్థాయిలో కార్యదర్శి, ఈవోపీఆర్డీ, ఎంపీడీఓ, తహసీల్దార్, మండల స్థాయి అధికారుల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉందన్నారు.

పందుల స్వైరవిహారంతో ప్రజలు బెంబేలు

● ప్రభుత్వ కార్యాలయాల్లోనూ వాటి గోలే ● పట్టించుకోని పంచాయతీ యంత్రాంగం

టెక్కలి: రెవెన్యూ డివిజన్ కేంద్రం టెక్కలిలో వరాహాలు స్వైరవిహారం చేస్తుండడంతో ప్రజలు భయభ్రాంతులవుతున్నారు. గుంపులుగా సంచరిస్తూ అందర్నీ బయపెడుతున్నాయి. శుక్రవారం పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలిలో పట్టపగలే పందులు చెలరేగి ఓ వృద్ధురాలిపై దాడిచేసిన సంఘటనను గుర్తుచేసుకొని టెక్కలి ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పందులు వాహనాల్లో ఉంచిన సామగ్రిని చిందరవందర చేస్తున్నాయి. దీంతో దుకాణాల వద్ద సామగ్రితో వాహనాలు నిలపడానికి భయపడుతున్నారు. విద్యార్థులు స్కూళ్లకు వెళుతున్నప్పుడు వారి వెంటబడి క్యారేజీలపై దాడులు చేస్తుండడంతో పిల్లలు భయభ్రాంతులవుతున్నారు. ముఖ్యంగా ఆహార పదార్థాల పార్శిల్స్, పండ్ల వాసనను బట్టి పందులు చెలరేగి వాటిని పాడు



సబ్‌కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో పందులు

చేస్తున్నాయి. కవర్లతో తీసుకువెళుతున్న సామగ్గిని కూడా వదిలిపెట్టడం లేదు. పట్టణంలో ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. రోడ్లపై పందులు గుంపులుగా పరిగెడుతుండడంతో వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అయినా వీటిని నిర్మూలించేందుకు పంచాయతీ యంత్రాంగం చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా పందులు ఇష్టారాజ్యంగా తిరుగుతుంటాయి. స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో ఇవి ఎక్కువగా తిష్టవేస్తుంటాయి. ఓవైపు పందుల ప్రభావంతో మెదడువాపు వ్యాధులు వంటివి పొంచివున్నా పంచాయతీ యంత్రాంగం వాటి నిర్మూలనలో నోరుమెదపని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి పందుల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని టెక్కలి పట్టణ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

'పాఠశాలల ప్రణాళికలు పక్కాగా ఉండాలి'



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ అప్పలస్వామి

టెక్కలి: పాఠశాలల్లోని మౌలిక వసతులు, పరిశుభ్రత, అభివృద్ధి, విద్యాబోధన తదితర అంశాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపరుస్తుండాలని మండల విద్యాశాఖాధికారి బసవల అప్పలస్వామి చెప్పారు. శనివారం ఆయన స్థానిక ఎంఆర్‌సీలో ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, యాజమాన్య ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాలకు సంబంధించిన ప్రణాళికలు 'సాలాసిద్ధి'లో నమోదు చేయాలన్నారు. రిసోర్స్‌పర్సన్ ఎం.ధనుంజయరెడ్డి పలు అంశాలపై అవగాహన కల్పించారు.

చురుగ్గా రుబెల్లా వ్యాక్సినేషన్

సంతబొమ్మాళి: మండలంలో రుబెల్లా వ్యాక్సిన్ ప్రక్రియ చురుగ్గా సాగుతోంది. నౌపడ, సంతబొమ్మాళి, డీజీపురం, బోరుభద్ర పీహెచ్‌సీల పరిధిలో వ్యాక్సినేషన్ చేస్తున్నారు. అన్ని పాఠశాలలకు వెళ్లి పిల్లలకు టీకాలు వేస్తున్నారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేస్తున్నారు. వ్యాక్సినేషన్‌ను పీహెచ్‌సీ వైద్యాధికారులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. గ్రామాల్లో ఏఎన్‌ఎంలు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తల నేతృత్వంలో ఈ కార్యక్రమం చురుగ్గా సాగుతోంది.

200 మందికి వైద్య పరీక్షలు



రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారులు

బావాజీపేట(కోటబొమ్మాళి): కురుడు పంచాయతీ పరిధి బావాజీపేట గ్రామంలో రాగోలు జెమ్స్ ఆసుపత్రి వైద్యాధికారులు శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 200 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు రమ్య, కావ్యశ్రీ తెలిపారు. వీరిలో 50 మందిని శస్త్రచికిత్సల కోసం జెమ్స్ ఆసుపత్రికి తరలించామని, ఇక్కడ అవసరమైన రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా వాతావరణ సమతుల్యం, ఆరోగ్య సమస్యలపై పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా మార్కెటింగ్ మేనేజర్ బి.చిన్నారావు, పీఆర్‌వో అప్పన్న, విలేజ్ క్యాంప్ ఆర్గనైజర్ భార్గవరావు తదితరులు పాల్గొన్నారు.

వనితా కార్డులపై విస్తృత ప్రచారం

కోటబొమ్మాళి: ఆర్టీసీ ప్రవేశపెట్టిన వనితా కార్డులపై సంబంధిత అధికారులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. టెక్కలి ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ శుక్ర, శనివారాల్లో కోటబొమ్మాళి మండలంలో పర్యటించి వనితా కార్డులపై ఆర్టీసీ ఇచ్చే రాయితీ, లాభాల గూర్చి ప్రజలకు వివరించారు. అలాగే సీనియర్ సిటిజన్స్‌కు వనితా కార్డులు వలన బస్సు టిక్కెట్‌లో చేకూరనున్న లబ్ధి, ఇతర లాభాల గూర్చి తెలిపారు. ఈ కార్డులను ఉపయోగించి సంస్థ పురోభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

'పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత'

జీయన్నపేట(కోటబొమ్మాళి): పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత కావాలని ఎంపీడీఓ ఎం.రేణుక చెప్పారు. శనివారం మండల పరిధి జీయన్నపేట గ్రామంలో నంబాళ్ల శ్రీనివాస్ నేతృత్వంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రేణుక మాట్లాడుతూ వనం-మనం ద్వారా ప్రతి ఇంటి ముందు, ప్రభుత్వ స్థలంలోను నాటేందుకు మొక్కలను ఉపాధి హామీ పథకం ద్వారా సమకూరుస్తున్నట్లు తెలిపారు. అన్ని గ్రామాల్లోనూ ఈ కార్యక్రమాన్ని చేపట్టి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఈసీ జి.హరిప్రసాద్, సర్పంచ్ చిన్నమ్మడు తదితరులు పాల్గొన్నారు.

జీయన్నపేటలో మొక్కలు నాటుతున్న ఎంపీడీఓ రేణుక



నీటి ముంపుతో నష్టపోయాం ఆదుకోరూ...

నందిగాం: మండల పరిధి సీతసాగరం సర్‌ప్లస్‌వైర్ ఎత్తును పెంచడంతో పాటు మదుము ఎత్తు, వెడల్పులు తగ్గించడంతో పొలాలు నీట మునిగి తీవ్రంగా నష్టపోయామని, పరిహారం అందించి ఆదుకోవాలని రైతులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. నందిగాం సర్వే నెం.15 నుంచి 36, పోలవరం సర్వే నెం.40 నుంచి 42 వరకు సుమారు 150 ఎకరాల భూములు చెరువులో ఉన్నాయని, వీటితో జీవనాధారం పొందుతున్నామని చెప్పారు. అయితే అక్రమంగా సర్‌ప్లస్‌వైర్ ఎత్తు పెంచడంతో పాటు మదుము వెడల్పు, ఎత్తు తగ్గించడంతో నీరు కిందకు వెళ్లక నిల్వవుండి నాటిన చేలు నీట మునిగిపోయిందని, దీంతో తామంతా వీధిన పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని తమకు జరిగిన నష్టాన్ని పూడ్చి జీవనభృతి కల్పించాలని పి.మన్మథరావు, పి.మల్లేశ్వరరావు, ఎస్.కృష్ణారావు, ఎన్.మధు, విభూషణరావు, ఎన్.తాతారావు, పి.పాపారావు, ఆనందరావు తదితరులు విజ్ఞప్తి చేశారు.



సీతసాగరం నీటి నిల్వతో నీటమునిగిన పొలాలు

జాతీయ రహదారిపై రక్షణ గోడలు ఏవీ?

టెక్కలి: జాతీయ రహదారి మీద రోడ్డు ప్రమాదాలు సంఖ్య తగ్గించేందుకు అధికారులు రకరకాల ప్రయత్నాలను చేపడుతున్నప్పటికీ ఎన్‌హెచ్‌ఏఐ అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాదాలు జరిగే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. టెక్కలి, నందిగాం మధ్యలో గొల్లూరు సమీపంలో జాతీయ రహదారిపై ఉన్న ఓ కల్వర్టుకు రక్షణ గోడలు లేకపోవడం వాహనచోదకులకు ఆందోళనకు గురిచేస్తోంది. కనీసం హెచ్చరిక బోర్డులు కూడా లేకపోవడం ప్రమాదాలకు సూచికగా మారింది. ఏళ్ల తరబడి ఈ వంతెనపై రక్షణ గోడ నిర్మాణం చేయకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. గతంలో ఈ వంతెన వద్ద అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఇదే తరహాలో సుభద్రాపురం, నందిగాం వంతెన వద్ద, తామరాపల్లి, గొల్లూరు మధ్యలోని వంతెన వద్ద, గొల్లూరు, శాసనాం వంతెన వద్ద రక్షణగోడలు అరకొరగా ఉండడంతో ప్రమాదాలకు దారులు తెరిచినట్లు అయింది. టెక్కలి, నందిగాం మార్గం మధ్యంలో ఈ తరహా ప్రమాద పరిస్థితులు కనిపిస్తున్నా ఎన్‌హెచ్‌ఏఐ యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తోందని వాహనచోదకులు అంటున్నారు. ఏదైనా ప్రమాదం జరగకుండా ముందే రక్షణగోడ ఏర్పాటు చేయడం, ప్రమాద హెచ్చరికలను ఎన్‌హెచ్‌ఏఐ యంత్రాంగం ఏర్పాటు చేస్తే మంచిదని పలువురు అభిప్రాయపడుతున్నారు.



గొల్లూరు సమీపంలో రక్షణ గోడ లేని వంతెన

ఎస్సీలను అవమానపరిచిన మంత్రిపై చర్యలకు డిమాండ్

నందిగాం: ఎస్సీలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డిపై చర్యలు తీసుకోవాలని మండల రైతు సంఘం ప్రతినిధి ఎ.సురేష్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎస్సీల మనోభావాలకు విఘాతం కలిగించే విధంగా మంత్రి మాట్లాడడం శోచనీయమన్నారు. ఆయనను మంత్రి వర్గం తప్పించి ఎట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు.

రైతు సేవలో గ్రామ సభల్లో మార్పు

నందిగాం: మండలంలో రైతు సేవలో రెవెన్యూ శాఖకు సంబంధించిన గ్రామ సభల నిర్వహణ తేదీల్లో మార్పు చేసినట్లు తహసీల్దార్ ఎస్.వి.నాగేశ్వరరావు తెలిపారు. ఈనెల 24, 25, 31, సెప్టెంబర్ 1న జరగాల్సిన సభలను సెప్టెంబర్ 7, 8, 14, 15 తేదీల్లో నిర్వహిస్తామని చెప్పారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ సభలను మార్పు చేయాల్సి వచ్చిందని, ఈ విషయాన్ని ఆయా గ్రామాల రైతులు గమనించాలని సూచించారు.

ఎడతెరిపి లేకుండా జల్లులు

నందిగాం: అల్పపీడన ప్రభావంతో మండలంలో ఎడతెరిపి లేకుండా వర్షపు జల్లులు పడుతున్నాయి. శుక్రవారం ఉదయం నుంచి శనివారం మధ్యాహ్నం వరకు జల్లులు పడుతుండడంతో మైదాన, మెట్టు ప్రాంతాల్లో రైతాంగానికి ఊరటనిచ్చింది. కొన్ని రోజులుగా ఉభాలకు నోచుకోని ప్రాంతాల్లో అల్పపీడన ప్రభావంతో ఒక మాదిరి వర్షాలు పడడంతో రైతులు దమ్ములకు సమాయత్తమయ్యారు. శనివారం మండలంలో 16 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

టెక్కలిలో సినిమాలు

సుదర్శన్	: నేనే రాజు నేనే మంత్రి
భవాని	: జయ జానకి నాయక

కోటబొమ్మాళిలో..

శివకృష్ణ	: జయ జానకి నాయక
అనుపమ	: నేనే రాజు నేనే మంత్రి

నగరంలో శని త్రయోదశి పూజలు

పాతశ్రీకాకుళం : నగరంలోని ఆలయాల్లో శని త్రయోదశి పూజలు శనివారం ఘనంగా నిర్వహించారు. నవగ్రహ పూజలు చేశారు. గుడివీధిలో ఉన్న కోటేశ్వరాలయం, కొన్నావీధిలో భీమేశ్వరాలయం, నానుబాల వీధిలో ఉన్న వేణుగోపాలస్వామి ఆలయం, బలగలో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయంలో, శివనాగేశ్వర ఆలయంలో, పీఎన్‌కాలనీలో ఉన్న వరసిద్ధి వినాయక ఆలయంలో నవగ్రహ మండపాలకు భక్తులు పెద్దఎత్తున పూజలు నిర్వహించారు. నల్లగుడ్డ, నువ్వులు, నువ్వుల నూనె, నవ ధాన్యాలను సమర్పించారు. వేకువజాము నుంచే భక్తులు బారులుదీరి ఉండడం కనిపించింది. ప్రత్యేక పూజలతో ఆలయాల వద్ద ఆధ్యాత్మిక శోభ నెలకొంది.



ఫొటోగ్రాఫర్లను సన్మానిస్తున్న కలెక్టర్, ఎస్పీ, జేసీ

ప్రజా సహకారంతోనే... ● కలెక్టర్ ధనుంజయరెడ్డి

రోడ్డు ప్రమాదాల నియంత్రణ

కలెక్టర్ : ప్రజా సహకారంతోనే రోడ్డు ప్రమాదాల నియంత్రణ సాధ్యమని...ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలని యంత్రాంగానికి కలెక్టర్ ధనుంజయరెడ్డి ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రోడ్డు భద్రతపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారులపై ప్రమాదాలు పెరుగుతున్న దృష్ట్యా ప్రధాన కూడళ్లలో ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఇరుకుగా ఉన్న కల్వర్టుల వద్ద వెడల్పు చేయాలని చెప్పారు. ఆయా శాఖల వద్ద అవసరమైన నిధులు లేకపోతే రీయింబర్స్‌మెంట్ పద్ధతిలో నిధులు సమకూర్చనున్నట్లు చెప్పారు. మడపాం బ్రిడ్జి వద్ద హైమాక్స్ లైట్లను ఏర్పాటు చేయాలని టోల్‌గేట్ యాజమాన్యానికి ఆదేశించారు. శ్రీకాకుళం నగరంలో సూర్యమహల్ జంక్షన్ నుంచి అరసవల్లి జంక్షన్ వరకూ చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టాలని నగరపాలక సంస్థ అధికారులకు ఆదేశించారు.ఎస్పీ త్రివిక్రమవర్మ మాట్లాడుతూ జిల్లాలో ఈఏడాది రోడ్డు ప్రమాదాలు చాలా వరకు తగ్గాయని చెప్పారు. జాతీయ రహదారిపై రాంగ్‌రూట్‌లో వాహనాలు నడపడాన్ని నియంత్రించాలన్నారు. ప్రతి ఒక్కరూ కారు అంబులెన్స్ యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఈ యాప్ వల్ల అంబులెన్స్‌లు, ఆస్పత్రులు, బ్లడ్‌బ్యాంక్ వివరాలు సులువుగా తెలుసుకోవచ్చునన్నారు. ట్రాన్స్‌పోర్ట్ సహాయ కమిషనర్ శ్రీదేవి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగినపుడు తక్షణ చర్యలు చేపట్టడానికి 575 మందికి శిక్షణనిచ్చినట్టు తెలిపారు. సమావేశంలో ఏఎస్పీ షరీనాబేగం, ఆర్అండ్‌బీ ఎస్ఈ వి.రామచంద్ర, డీఎస్పీ భార్గవరావునాయుడు, రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్లకు సన్మానం

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్లకు జిల్లా కలెక్టర్ కె. ధనంజయరెడ్డి, జాయింట్ కలెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబు, ఎస్పీ త్రివిక్రమవర్మ సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఛాయచిత్రాల ద్వారా సమాజహితానికి పాటుపడే ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు.ప్రతి ఒక్క పనికి ఫొటో చాలా అవసరమన్నారు. ఏదైనా ఒక విషయాన్ని ఫొటో ద్వారా తెలియజేయటం వల్ల సులువుగా చేరుతుందన్నారు. మీడియాలో ఫొటో పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘాల నాయకులు కె. వేణుగోపాలరావు, జోగినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీ విద్యార్థికి ఆర్థిక సాయం

శ్రీకాకుళం సిటీ: ట్రిపుల్ ఐటీలో సీటు పొందిన సముద్రాల దివ్యకు ఈశ్వర ఉషాబాల పవన్‌కుమార్ రూ.10 వేల ఆర్థికసాయాన్ని అందించారు. శనివారం గొర్లె ఈశ్వర ట్రస్ట్ మూడో వార్షికోత్సవం సందర్భంగా నిర్వాహకురాలు ఈశ్వరబాల పవన్‌కుమార్ వితరణగా అందజేశారు. శనివారం పాఠశాల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో విశ్రాంత డీఈవో బలివాడ మల్లేశ్వరరావు, ఆరసవల్లి దేవస్థానం ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ, ప్రముఖ మృదంగ వాయిద్యవిద్వాంసుడు బొంతలకోటి కృష్ణారావు, ట్రస్ట్ కోఆర్డినేటర్ అప్పలనాయుడు చేతులమీదుగా నగదును అందజేశారు. పాఠశాల హెచ్ఎం సదాశివుని శంకరరావు మాట్లాడుతూ పాఠశాల కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడింపజేసిన దివ్యను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల పూర్వపు హెచ్ఎం ఇందిరామణి, ఉపాధ్యాయులు రాధాకృష్ణవేణి, జీవరత్నం, రమణకుమారి, లక్ష్మి, చంద్రభూషణ శతపతి, పైడి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.



దివ్యకు నగదు అందజేస్తున్న దృశ్యం

జిల్లా నలుమూలల నుంచి పేద, మధ్యతరగతి విద్యార్థినులు జిల్లా కేంద్రానికి వచ్చి ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకుంటుంటారు. ఉపాధిమార్గాలకు తల్లిదండ్రులు వలసపోయినా...ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వ విద్యాసంస్థలు అందుబాటులో లేనివారు నగరానికి వచ్చి చదువుకుంటారు. ఇటువంటి వారి కోసం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో బాలికల వసతిగృహాన్ని ఏర్పాటుచేసింది. ప్రారంభంలో మెరుగైన సేవలందించిన ఈ హాస్టల్‌లో ప్రస్తుతం సమస్యలు నెలకొన్నాయి. నిర్వహణ అస్తవ్యస్తంగా మారడంతో విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.



అసౌకర్యాల నడుమ..

● అస్తవ్యస్తంగా బీసీ వసతిగృహం నిర్వహణ
● వసతులు అంతంతమాత్రమే
● చాలీచాలని గదులతో ఇక్కట్లు

(శ్రీకాకుళం లీగల్)

ప్రభుత్వ బీసీ బాలికల వసతిగృహ నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంది. విద్యార్థినులు కనీస వసతులకు నోచుకోవడం లేదు. ముఖ్యంగా పారిశుధ్యం దారుణంగా మారింది. వెనుకబడిన తరగతికి చెందిన బాలికలు ఈ వసతిగృహంలో ఉండి ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యలను అభ్యసిస్తున్నారు. సుదూర ప్రాంతాల్లోని టెక్కలి, జలుమూరు, ఎల్ఎన్ పేట, సారవకోట, పొందూరు, సోంపేట, మందస, ఎచ్చెర్ల, సంతకవిటి, భామిని మండలాలకు చెందిన సుమారు 270 మంది విద్యార్థులు ఉన్నారు. కింద, పై అంతస్తుల్లో విద్యార్థులు ఉండేందుకు 14 గదులను, 2 హాళ్లను కేటాయించారు. సాధారణంగా ఒక్కో గదిలో 14 మంది విద్యార్థులు ఉండాల్సి ఉండగా.... ఒక్కో హాల్‌లో 82 మంది ఉంటున్నారు. గదుల్లో కిక్కిరిసి ఉంటున్నారు. వారి సామానుతో పాటు ఉపయోగించే బకెట్లు, కంచాలు తదితర సామగ్రి ఉంచేందుకు కూడాఆ గదులనే ఉపయోగిస్తుండటంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

● **కానరాని మెనూ**

ఒకే కూరను రోజూ ఇంట్లో వండితే మనం ఎంతో చిరాకుపడతాం. వసతిగృహంలో మాత్రం రోజూ క్యాబేజీ, బంగాళదుంపల కూరనే పెడుతున్నారు. మెనూ దాఖలాలైన పరిస్థితి లేదు. అల్పాహారంగా కిచిడి, ఉప్మా, పులిహోర, ఇడ్లీ అందించాల్సి ఉండగా....ప్రతిరోజూ అన్నం, శనగలకూర మాత్రమే అందిస్తున్నారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. భోజనంలోకి గోంగూర పప్పు, పెరుగు ఇస్తారని.. పప్పు ఉంటే కూర ఉండదని... కూర ఉంటే పప్పు ఉండదని వారు చెబుతున్నారు. గుడ్డు, అరటిపండు కూడా ఉన్నరోజునే పెడుతున్నారు. 'అన్నంలో పురుగులు ఉంటున్నాయని వసతిగృహం అధికారులకు చూపితే.. మిగతా విద్యార్థులకు చూపకండి... తింటున్నవారు కూడా మానేస్తారు... నచ్చనివారు పారేయండి' అని సమాధానమిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం పూట ఇచ్చే టీనీరు మంచినీరు వలే ఉంటుందని...శని, ఆదివారాల్లో ఉండే పులిహోర,బిర్యానీ తినలేని విధంగా ఉందని వాపోతున్నారు. దీంతో కడుపు నింపుకోవడానికి బయట చిరుతిళ్లు తినాల్సి వస్తోందని చెబుతున్నారు.

● **తాగునీటికి కటకట**

నగరపాలక సంస్థ కుళాయి నీరే ఇక్కడ విద్యార్థులు తాగాల్సి వస్తోంది. రోజూ ఉదయం, సాయంత్రం వచ్చే కుళాయి నీటిని విద్యార్థినులు సీసాల్లో పట్టుకుంటున్నారు. ఇక కుళాయిలు రాకపోతే వారి అవస్థలు అన్నీఇన్నీ కావు.బయట షాపుల వద్ద నీటిని కొనుగోలు చేసుకుంటున్నారు.

● **తాండవిస్తున్న అపారిశుధ్యం**

వసతిగృహంలో 30 మరుగుదొడ్లు, స్నానపుగదులున్నాయి. కానీ వాటిలో రెండింటిలో మాత్రమే దీపాలున్నాయి. మరుగుదొడ్ల పరిస్థితి దారుణంగా ఉంది. వాడుకనీటికి ఉపయోగించే ట్యాంకును శుభ్రపరచకపోడంతో దురదలు, కురుపులు వస్తున్నాయని విద్యార్థినులు ఆందోళనవ్యక్తం చేశారు.గదుల బయట చెత్తాచెదారంతో నిండిపోయింది. దోమలు, దోమలు ఉంటున్నాయని చెబుతున్నారు. సరైన వెలుతురు, గాలి కూడా లేకపోవడంతో చదువుకోలేకపోతున్నామని విద్యార్థినులు ఆవేదనవ్యక్తం చేశారు. భవిష్యత్‌పై ఎంతో ఆశతో ఇక్కడకు చేరామని...ఇక్కడ మాత్రం పరిస్థితులు దారుణంగా ఉన్నాయని చెబుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వసతిగృహంలో సౌకర్యాలు మెరుగుపరచాలని కోరుతున్నారు.

● **సక్రమంగానే మెనూ**

మెనూ సక్రమంగా అమలు చేస్తున్నాం. విద్యార్థిను కోరిన విధంగానే కూరలు పెడుతున్నాం. తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం. ఇప్పటికే కార్పొరేషన్ అధికారులకు సంప్రదించి సక్రమంగా నీటి సరఫరా జరిగేలా చూస్తున్నాం. వసతిగృహంలో సమస్యలను ఉన్నతాధికారులకు నివేదించాం.

గురుగుబెల్లి శ్రీలక్ష్మి, ఇన్‌చార్జి వార్డెన్



మరుగుదొడ్ల దుస్థితి



ఇరుకు గదుల్లో తీవ్ర ఇక్కట్లు పడుతున్న విద్యార్థినులు

కాన్‌కాస్ట్ కార్మికుల నిరసన

శ్రీకాకుళం సిటీ: వేతన బకాయిలు చెల్లించాలంటూ కాన్‌కాస్ట్ కార్మికులు శనివారం నగరంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. పీఎఫ్, ఈఎస్ఐ బకాయిలు చెల్లించాలంటూ డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం నుంచి కార్మికశాఖ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగింది. ఓ పక్క జోరున వర్షం కురుస్తుండగా మరోపక్క ఈ ఆందోళన జరిగింది. పోలీసులు సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి డి.గోవిందరావుతో పాటు 50మంది కార్మికులను అరెస్టుచేసి రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నేత గోవిందరావు మాట్లాడుతూ కార్మికుల వేతనబకాయిలు చెల్లించకపోతే ప్రభుత్వ యంత్రాంగాన్ని అడ్డుకుంటామన్నారు. ఆరు నెలల నుంచి కార్మికులకు వేతనాలు చెల్లించడం లేదంటూ వాపోయారు.కార్మికచట్టాలను అమలుచేయకపోవడం, ఈఎస్ఐ సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. పెద్దఎత్తున కార్మికులు భాగస్వాములయ్యారు.



ధర్నాచేస్తున్న కార్మికులు..పక్కన అరెస్ట్

విద్యార్థులకు వైద్య పరీక్షలు

రేగిడి: ఉంగరాడమెట్ట ప్రభుత్వ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులకు బాల ఆరోగ్యరక్ష పథకంలో రేగిడి వైద్యాధికారి పి.పవన్‌కుమార్ శనివారం వైద్యపరీక్షలు నిర్వహించారు. అవసరమైన విద్యార్థులకు మందులు పంపిణీచేశారు. వైద్యశిబిరంలో హెల్త్ సూపర్‌వైజర్లు జనార్దన, సూర్యానారాయణ, బీవీ రమణ, రుంకు శ్రీనివాసరావు, ఏఎన్‌ఎంలు నాగమణి, మంగమ్మ పాల్గొన్నారు.



విద్యార్థులను పరీక్షిస్తున్న వైద్యాధికారి

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

వర్షాకాలంలో పశు వ్యాధులపై అప్రమత్తం

వి.రాము, పశువైద్యాధికారి



వంగర: వర్షాకాలంలో పశువులకు ఏలిక వ్యాధితోపాటు ఇతర వ్యాధులు సోకే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని పశువైద్యాధికారి వి.రాము పేర్కొన్నారు. ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ పలు అంశాలు వివరించారు.

ప్రశ్న: పశువులకు ఏలిక వ్యాధి ఎలా వ్యాపిస్తుంది?

జవాబు: వర్షాకాలంలో నది పరీవాహక ప్రాంతంలో జలగలు, ఇతర వానపాముల సంతతికి చెందిన జీవులు గడ్డిపై ఉండడం వల్ల వాటిని మేసే పశువులకు ఈ వ్యాధి సులువుగా వ్యాపిస్తుంది.

ప్ర: మండలంలో ఎన్ని పశువులు ఉన్నాయి?

జ: 27 గ్రామపంచాయతీల్లో 18 వేల ఆవులు, 22 వేల గేదెలు, దున్నలు ఉన్నాయి. 14 వేల వరకు గొర్రెలు, మేకలున్నాయి.

ప్ర: పశువులకు వ్యాధులు సోకకుండా వ్యాక్సిన్ వేశారా?

జ: ఇటీవల అన్ని గ్రామాల్లో నిర్వహించిన 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో అన్ని గ్రామాలలో వ్యాక్సిన్ వేశాం.

ప్ర: వ్యాధి సోకే పశువులను ఎలా గుర్తించవచ్చు?

జ: పశువులు వ్యాధి బారిన పడితే పశువులు మందంగా ఉండడం, పారుడు ఉండడం, నోటి నుంచి చొంగలు, గిట్టల మధ్య పుండ్లు, ముట్టి ఎండిపోవడం వంటి లక్షణాలుంటాయి.

ప్ర: గడ్డి విత్తనాలు రైతులకు ఉచితంగా పంపిణీ చేశారా?

జ: అన్ని గ్రామాల్లో రైతులకు గడ్డి పెంపకంపై అవగాహన కలిగించాం. ఎకరాకు రూ.70 వేలు అందిస్తున్నామని, వినియోగించుకోవాలని సూచించాం. ఇప్పటికి 86 మందికి గడ్డి పెంపకం యూనిట్లు మంజూరుచేశాం.

గ్యాస్ సమాచారం

లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఉన్న వినియోగదారులు ఈనెల 19 వరకు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి సోమవారం గ్యాస్‌సరఫరా చేస్తామని నిర్వాహకుడు సాయి ప్రశాంత్‌కుమార్ తెలిపారు. ఏవైనా గ్యాస్ సమస్యలుంటే 08941- 251016, 251160, 94905 96519 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

సినిమాలు

రాజాం

అప్సర (ఎ.సి)- ఫిదా

సీతారామా (ఎ.సి)- జయ జానకి నాయక

సీతారామా (మినీ)- నేనేరాజు..నేనేమంత్రి

రక్తదానం చేసేందుకు ముందుకురండి

● ఐటీడీఏ పీవో శివశంకర్

● చిరంజీవి అభిమాన సంఘం రక్తదానం

రాజాంరూరల్/అర్బన్: రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పి.శివశంకర్ కోరారు. చిరంజీవి అభిమాన సంఘం, రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో స్థానిక అమృత ఆసుపత్రి ఆవరణలో శనివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రముఖ సినీనటుడు చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన శిబిరలో 70 మంది యువతీ, యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పీవో వారిని అభినందించి మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలు, ప్రసవాల సమయంలో రక్తం అవసరమవుతుండడం, రక్తనిల్వలు లేకపోవడంతో రక్తదానం చేసి ప్రాణదాతలయ్యేందుకు యువత ముందుకు రావాలన్నారు. గ్రామస్థాయిలో చైతన్యం చేసేందుకు యువత పాటుపడాలన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో తహసీల్దార్ వై.శ్రీనివాసరావు, ఇన్‌చార్జి కమిషనర్ బొడ్డేపల్లి రాము, ఎల్‌ఐసీ డీవో రెడ్డి చిన్నంనాయుడు, వైద్యుడు గార రవిప్రసాద్, రెడ్‌క్రాస్ ప్రతినిధులు కొత్తా సాయిప్రశాంత్‌కుమార్, పెంకి చైతన్యకుమార్, చిరంజీవి అభిమాన సంఘం ప్రతినిధులు వి.చంద్రశేఖర్, జి.కొండలరావు, వి.శ్రీనివాసరావు, కె.జనార్దన్, పి.సాయికుమార్, టి.అశోక్, ఎ.గణేష్, ఎ.కాంతారావు, బి.రమణ, ఎం.కల్యాణ్‌కుమార్, జి.త్రినాథ తదితరులు పాల్గొన్నారు.



రక్తదాతను అభినందిస్తున్న పీవో తదితరులు

జూనియర్ రెడ్‌క్రాస్ ఏర్పాటు

స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో జూనియర్ రెడ్‌క్రాస్ సంఘాన్ని ఏర్పాటు చేశారు. జూనియర్ రెడ్‌క్రాస్‌లో చేరేందుకు 50 మంది బాలికలు మందుకు వచ్చా రు. రక్త, నేత్ర దానాలపై ప్రజలకు అవగాహన కలిగించాలని పీవో కోరారు. సేవా భావాన్ని అలవరచుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అప్పలరాజు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ఒమ్మి(రాజాంరూరల్): గ్రామాల్లోని మహిళా సంఘాల సభ్యులు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా లీడ్‌బ్యాంకు మేనేజర్ పి.వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం ఒమ్మి గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిజిటల్, ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలపై పూర్తిగా అవగాహన చేసుకుంటే ఆన్‌లైన్ బ్యాంకింగ్, ఏటీఎం కార్డుల వినియోగం సులభతరమవుతుందన్నారు. ఆంధ్రా బ్యాంకు చీఫ్ మేనేజర్ సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు బ్యాంకు లింకేజీ రుణాలతో పాటు వ్యక్తిగత రుణాలు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆంధ్రా బ్యాంకు కౌన్సిలర్ కె.గిరిజాశంకర్, పీఏసీఎస్ అధ్యక్షుడు వంగా గోవిందరావు, ఒమ్మి సర్పంచ్ వంగా వెంకటరావు, ఆంధ్రాబ్యాంకు ఫీల్డు ఆఫీసర్ త్రివేణి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చీఫ్ మేనేజర్

అందరికీ సమ ప్రాధాన్యం

రాజాంరూరల్: సమాజంలో మహిళలు, పురుషులకు సమాన ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందని ఎంపీపీ జడ్డు ఉషారాణి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఏపీఎస్‌ఐఆర్డీ, వుమెన్ వారి సౌజన్యంతో స్వీప్ స్వచ్ఛంద సేవా సంస్థ, ఆర్ఫ్ సంస్థలు సంయుక్తంగా నాలుగు మండలాల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో జెండర్ శిక్షణ కార్యక్రమ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అధికారంలో సమాన భాగస్వామ్యం కలిగి ఉండిన నాడే మహిళా ప్రతినిధులకు గౌరవం ఉంటుందన్నారు. కార్యక్రమంలో పొగిరి సర్పంచ్ జడ్డు విష్ణు, ఎంపీడీవో బి.వెంకటేశ్వరరావు, స్వీప్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ కొమ్ము రమణమూర్తి, ఎం.ప్రసాదరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ఈవోపీఆర్డీలు, సీఆర్పీలు, డీఆర్పీలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఉషారాణి

పంపిణీకి సిద్ధంగా వేపపిండి

రేగిడి: చంద్రన్న రైతు క్షేత్రాలుగా ఎంపిక చేసిన గ్రామాల్లోని రైతులకు వేపపిండి పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉందని వ్యవసాయాధికారి ఎం.మధుసూదనరావు తెలిపారు. శనివారం వ్యవసాయ శాఖ కార్యాలయానికి వంద క్వింటాళ్ల వేపపిండి బస్తాలు వచ్చా యన్నారు. భూసారం పెంచేందుకు దీనిని ఉపయోగించవచ్చని చె ప్పారు. తెగుళ్లు రాకుండా వేపపిండి దోహదం చేస్తుందని చెప్పారు. వరి, జొన్న, రాగులు తదితర పంటలకు ఉపయోగపడుతుందని వివరించారు. ప్రభుత్వం వేపపిండిని రాయితీపై అందిస్తుందని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



లారీ నుంచి దింపుతున్న వేపపిండి బస్తాలు

నేడు ఎన్‌ఐవోఎస్ పరీక్షలు

రేగిడి: గ్రామాల్లోని సాక్షర భారత్ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఆదివారం ఎన్‌ఐవోఎస్ పరీక్షలు నిర్వహించాలని మండల సాక్షర భారత్ కోఆర్డినేటర్ సీహెచ్ పద్మ తెలిపారు. 39 కేంద్రాల్లో 1170 మంది వయోజనులకు ఈ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ పరీక్షలు ఉంటా యని తెలిపారు. ఇన్విజిలేటర్లుగా అంగన్‌వాడీ కార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్లు వ్యవహరిస్తారన్నారు.

రాజాంరూరల్: ఎన్‌ఐవోఎస్ పరీక్షలు ఆదివారం నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని మండల సాక్షర భారత్ కోఆర్డీనేటర్ జి.వైకుంఠరావు తెలిపారు. ఏడో విడత అక్షరాస్యులుగా తీర్చిదిద్దిన 1,028 మంది 20 కేంద్రాల్లో పరీక్షలు రాస్తారన్నారు. గ్రామ కోఆర్డినేటర్లు పరీక్షలు విధిగా నిర్వహించాలన్నారు. ఎంపీడీవో బి.వెంకటేశ్వరరావు, ఎంఈవో ఆర్వీఆర్‌జే రాజు పరీక్షల కేంద్రాలను సందర్శిస్తారన్నారు.

2,016 మంది భవానీ మాలధారణ

రాజాంరూరల్: ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న నవదుర్గా అమ్మవారి ఆలయంలో శనివారం 2,016 మంది భవానీ భక్తులతో గురుస్వామి కె.వెంకటరావు ఆధ్వర్యంలో మాలధారణ చేశారు. అర్చకులు రంప రవికిరణ్‌శర్మ వేద మంత్రోచ్చారణల మధ్య ఈ కార్యక్రమం జరిగింది. 41 రోజులు దీక్ష చేసి దుర్గాదేవి కృపకు పాత్రులు కావాలన్నారు. కార్యక్రమంలో ఈవో శ్యామలరావు, ఆలయ ధర్మకర్త వానపల్లి నర్సింగరావు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



మాలధారణ చేయిస్తున్న గురుస్వామి

తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి చేయండి

రాజాంరూరల్: తమ పిల్లలను ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు తల్లిదండ్రులు కష్టపడి పట్టణాల్లోని కళాశాలలకు పంపుతారని, వారి ఆశయాల మేరకు చదివి గుర్తింపు తెచ్చుకోవాలని ఎస్‌ఎల్‌టీఎన్ కళాశాల కరస్పాండెంట్ తుమ్మి తవిటినాయుడు అన్నారు. శనివారం సూర్యదుర్గా కల్యాణమండపంలో ఫ్రెషర్ డే నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో చదివి కళాశాల పేరును ఇనుమడింపజేయాలన్నారు. సీనియర్, జూనియర్ అనే బేధం లేకుండా అందరూ సమానంగా మెలగాలన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డైరెక్టర్ తుమ్మి రాజగోపాలనాయుడు, కార్యదర్శి లచుభుక్త కృష్ణమూర్తి, డిగ్రీ, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు వి.గోపాలరావు, బి.ఉదయ్‌భాస్కర్, అరసాడ సర్పంచ్ లచ్చుబుక్క ధనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కరస్పాండెంట్ తవిటినాయుడు



నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

ముగిసిన లక్ష్మీ కుబేర పూజలు

పొందూరు: మండల కేంద్రంలోని కంచి కామాక్షి ఆలయంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న స్వర్ణ కంచి లక్ష్మీ కుబేర పూజలు శనివారంతో ముగిసాయి. పూజల నిర్వహణకు కంచికామాక్షి ఆలయ కమిటీ, విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం, కార్యక్రమ నిర్వాహక కమిటీ సభ్యులు విశేషంగా కృషి చేశారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

ఏటా ముంపు భయం

● వర్షాలు పడితే ఇక అంతే..


● ఎన్నో ఏళ్లుగా పోరాటాలు చేస్తున్నా ఫలితం లేకపోయే..



ముంపునకు గురైన పొలం (ఫైల్)

వీరభద్రాపురం (సరుబుజ్జిలి): మండలంలో చిన్నకాగితాపల్లి, ఇసుకలపాలెం(పెద్దసవళాపురం) పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో పొలాలకు ఏటా వరద ముంపు తప్పడం లేదని ఆయా గ్రామాల రైతులు ఆందోళన చెందుతున్నారు. వంశధార ప్రధాన కుడి కాలువ, జంబాడ రిజర్వాయరు, కొండల నుంచి వచ్చే నీరు దిగువకు పోవడానికి కాలు వలు లేకపోవడంతో వరి పొలాల్లో నీరు నిలిచిపోయి ఏటా 250 ఎకరాలు నీట మునుగుతుందని వారు ఆవేదన చెందుతున్నారు. భారీ వర్షాల కారణంగా ఎగువ నుంచి పల్లపు ప్రాంతాలకు నీరు చేరి పొలాలు ముంపునకు గురవుతున్నాయని వాపోతున్నారు. వంశధార కుడి కాలువల వరద నీరు కూడా పైగామాల పంటపొలాల్లో చేరి ప్రతి ఏటా ముంపునకు గురవ్వడంతో సుమారు 200 మంది వరకు రైతులు నష్టపోతున్నారన్నారు. గత 35 సంవత్సరాలుగా పోరాడుతున్నా ఫలితం లేదని రైతులు ఎస్.ధర్మారావు, ఎస్.ఆది నారాయణ, ఎం.సూర్యారావు, ఎం.మన్మధరావు పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల జంభాడ రిజర్వాయరు నుంచి వచ్చిన మిగులు నీరును.. పిల్ల కాలువల ద్వారా వంశధారలో కలిపేందుకు పర్యవేక్షించి.. ప్రతిపాదనలు తయారు చేసి.. మంజూరు కోసం పంపించామని అధికారులు తెలుపుతున్నారు. త్వరగా పిల్ల కాలువ నిర్మాణ పనులు చేపట్టి పొలాలు ముంపునకు గురికాకుండా చూడాలని చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

పంటలు నాశమవుతున్నాయి



ప్రతి సంవత్సరం వరదలు వచ్చి పంటలు నాశనం అవుతున్నాయి. ఇంట్లో మదుపు, వంట్లో శ్రమ పోయాక ప్రకృతి వైపరీత్యాల వల్ల ఇలా పంటలు నష్టపోతే ఎట్టా బతికేది.

\- ఎం.సూర్యారావు, వీరభద్రాపురం

పిల్ల కాలువలు నిర్మించాలి



వంశధార నది నుంచి జంభాడ రిజర్వాయరు వరకు పిల్ల కాలువలు నిర్మించాలి. లేదంటే వరదలు తప్పవు. సుమారు 15 గ్రామాలకు చెందిన 200 మంది రైతులు చాలా ఏళ్లగా నష్టపోతున్నారు.

\- ఎన్.శ్రీదేవి, కేజే పేట

నేడు ఆనందాశ్రమంలో 174వ సత్సంగ మాధురి

పొందూరు: మండలంలోని కృష్ణాపురం ఆనందాశ్రమంలో 174వ సత్సంగ మాధురి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆనందాశ్రమ పీఠాధిపతి, ఉత్తరాంధ్ర సాధుపరిషత్ అధ్యక్షుడు స్వామి శ్రీనివాసానంద తెలి పారు. సత్సంగం అనంతరం అన్నసమారాధన ఉంటుందన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు ప్లేట్ల సరఫరా

పొందూరు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు శనివారం స్టీలు ప్లేట్లు సరఫరా చేశారు. మధ్యాహ్న భోజనానికి విద్యార్థులకు అవసరమైన ప్లేట్లు మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ కార్యాలయానికి చేరుకున్నాయి. విద్యార్థుల సంఖ్య ఆధారంగా క్లస్టర్ కేంద్రాలకు ఎంఈవో ఆర్.రామ్మోహనరావు సీఆర్పీల ద్వారా ప్లేట్లను తరలించారు. మండలంలోని ఏడు క్లస్టర్లకు శనివారం అందించారు. నిబంధనల ప్రకారం విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేయలని ఆయన హెచ్ఎంలకు సూచించారు.

ఉప్పినివలసలో వైద్య శిబిరం

బూర్జ: మండలం ఉప్పినివలస గ్రామంలో శ్రీవిశ్వేశ్వర సేవాసంఘం ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆయుర్వేద వైద్యాధికారి మంగమ్మ శిబిరానికి హాజరైన 130 మంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం రోగులకు ఆయుర్వేద వైద్యంపై అవగాహన కల్పించారు. ఈశిబిరంలో సేవాసంఘం సభ్యులు కటకం రాజేశ్వరరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కాళీకృష్ణ విగ్రహం ఏర్పాటు

బూర్జ: మండలం లక్కుపురం గ్రామంలో చెరువు మధ్యలో కాళీకృష్ణుడు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన యువత సుమారు రూ.50వేలు సమకూర్చుకొని ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో ఇప్పటికే షిర్డీసాయి, కాశీవిశ్వేశ్వర, రామాలయాలున్నాయి. వీటితోపాటు కాళీకృష్ణుడు విగ్రహాన్ని కూడా చెరువు మధ్యలో ఏర్పాటు చేయడంతో గ్రామస్థులు యువతను అభినందిస్తున్నారు.

విద్యుత్ శాఖాధికారుల పనితీరు మార్చుకోండి

● సర్వసభ్య సమావేశంలో సభ్యుల ధ్వజం



మాట్లాడుతున్న విద్యుత్ శాఖ ఏఈ

ఆమదాలవలస రూరల్: రాత్రి వేళల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే ఆ శాఖాధికారులు కానరావడం లేదని మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు ధ్వజమెత్తారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తమ్మినేని భారతమ్మ అధ్యక్షతన ఇన్‌చార్జి ఎంపీడీవో ఎంఎ హబీబ్ శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రస్తుత సీజన్‌లో రాత్రి వేళల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే సరిచేయడానికి సిబ్బంది రావడంలేదని ఎంపీటీసీ సభ్యుడు నూక రాజు విద్యుత్ అధికారులపై ధ్వజమెత్తారు. వర్షకాలం కావడంతో విద్యుత్ సరఫరాలో సమస్యలుంటే వాటిని సరిచేయడానికి సంబంధిత అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. వ్యవసాయాధికారి డి.ఉషారాణి మాట్లాడుతూ 50 శాతం రాయితీపై పురుగు మందులు అందుబాటులో ఉన్నా యని తెలిపారు. అలాగే ఈ క్రాపింగ్‌లో పంటల గుర్తింపు చివరి దశలో ఉందని అన్నారు. తమ శాఖద్వారా సీవోసీ ధ్రువీకరణ పత్రం పొంది రైతులు బ్యాంకుల ద్వారా రుణాలను పొందవచ్చునని తెలిపారు. మండల విద్యాశాఖాధికారి బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు మండలంలో 13 పాఠశాలలు మూసివేశారని తెలిపారు. ఈ భవనాలను సర్పంచ్‌ల పర్యవేక్షణలో గ్రంథాలయాలుగా మార్చితే బాగుంటుందని అన్నారు. సమావేశంలో తహసీల్దార్ ఎస్.బాబ్జీరావు, పీఎసీఎస్ కృష్ణాపురం అధ్యక్షులు సనపల లక్ష్మునాయుడుతోపాటు సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

జగన్ వ్యాఖ్యలు అజ్ఞానానికి నిదర్శనం

● రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ రమేష్



ఎన్టీఆర్ విగ్రహనికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

ఆమదాలవలస: ప్రతిపక్షనేత వైఎస్ జగన్ అవగాహన లేమితో మాట్లాడుతున్నారని రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ మొదలవలస రమేష్ అన్నారు. స్థానిక టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ వ్యాఖ్యలు అజ్ఞానానికి అహంకారానికి నిదర్శనమని అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. బాలల హక్కుల సంఘ రాష్ట్ర డైరెక్టర్‌గా పీవీవీ ప్రసాద్‌ను ముఖ్యమంత్రి నియమించడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో రాష్ట్ర స్థాయి పదవులు నలుగురు వ్యక్తులకు దక్కడం ఎంతో అభినందనీయమని అన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ప్రసాద్‌ను పలువురు నాయకులు అభినందించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, తమ్మినేని విద్యాసాగర్, బోర గోవిందరావు, పొన్నాడ వరహ నర్శింహులు, బీవీ రమణమూర్తి పాల్గొన్నారు.

పచ్చదనం పరిరక్షణ మన బాధ్యత

చిట్టివలస (ఆమదాలవలస రూరల్): పచ్చదనం పరిరక్షణ మన బాధ్యత అని చిట్టివలస సర్పంచ్ గుజ్జల జగదీశ్వరీ అన్నారు. ఉపాధి హామీ సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామంలో శనివారం నిర్వహించిన వనం-మనం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, గుజ్జల లక్ష్మణరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.



'వనం-మనం' నిర్వహిస్తున్న దృశ్యం

నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు

బూర్జ: వినియోగదారులకు నిరంతరంగా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసేదిశగా చర్యలు తీసుకుంటున్నామని ట్రాన్స్‌కో డీఈ చలపతిరావు తెలిపారు. కొత్తవూరు సబ్‌స్టేషన్‌లో మండల కేంద్రానికి నిరంతర విద్యుత్ అందించేందుకు ఏర్పాటు చేసిన నూతన విద్యుత్‌లైన్‌ను శనివారం ప్రారంభించి మాట్లాడారు. మండల కేంద్రాలకు, వినియోగదారులకు నిరంతర విద్యుత్ అందించేందుకు కొత్త లైన్లు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగానే నియోజకవర్గంలో రూ.3 కోట్లతో వివిధ పనులు చేపడుతున్నా మని చెప్పారు. పొందూరు మండలం లోలుగులో రూ.1.60 లక్షలతో నూతన సబ్ స్టేషన్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. రూ.11 లక్షలతో బూర్జ - మదనాపురం గ్రామాల మధ్య 11 కేవీ విద్యుత్ లైన్ ఏర్పాటుకు, ఆమదాలవలసలో 35 నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ప్రతి పల్లె గ్రామానికి విద్యుత్‌ను నిరంతరాయంగా అందించేందుకు పాత లైన్లను తొలగించి కొత్త లైన్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం దీన దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ జ్యోతియోజన పథకం ద్వారా పనులను చేపడుతున్నామని తెలియజేశారు. ఆయనతోపాటు ఏడీఏలు యోగేశ్వరరావు, గోపాలకృష్ణ, ఏఈ సన్యాసినాయుడు, కేశవరావు తదితరులున్నారు.

రుణాలు సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత

ఆమదాలవలస రూరల్: ప్రభుత్వం అందించే రుణాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ బి.రాము అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి రుణం పంపిణీచేసే విధంగా కార్యాచరణ రుపొందించామని అన్నారు. బ్యాంకుల వద్ద రుణాలు పొందేందుకు అంగీకార పత్రాలు పొందాలని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా 538మంది దరఖాస్తులు పరిశీలించగా బీసీకి 53, ఎస్టీ 127, ఎస్సీ 31, మైనార్టీలు 7మంది అర్హులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు తమ్మినేని విద్యాసాగర్, బొర గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్య పనులు

ఆమదాలవలస రూరల్: సైలాడ పంచాయతీ పరిధి కుమ్మరిపేట, దివంజీపేట గ్రామాల్లో సర్పంచ్ జోగి చంద్రశేఖర్ పర్యవేక్షణలో శనివారం పారిశుధ్య పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అనారోగాల బారిన పడకుండా ఉండేందుకు గ్రామంలో మురికినీటి నిల్వలు లేకుండా పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే గ్రామంలో ఇప్పటికే వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సి జాగ్రత్తలు పాటించే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

పగడ్బందీగా ఎన్ఐవోఎస్ పరీక్షల నిర్వహణ



సమావేశంలో మాట్లాడుతున్న సూపర్‌వైజర్

పొందూరు: అక్షరాస్యతను పెంచడంలో సాక్షర భారత్ గ్రామ కోఆర్డినేటర్లదేనని కీలకపాత్రని వయోజన విద్యాకేంద్రం సూపర్‌వైజర్ సోమేశ్వరరావు అన్నారు. త్వరలో నిర్వహించనున్న ఎన్ఐవోఎస్ పరీక్షల నిర్వహణపై రెండు మండలాల గ్రామ కోఆర్డినేటర్లకు సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామ కోఆర్డినేటర్లపై ప్రభుత్వాలు గురుతర బాధ్యత ఉంచాయన్నారు. కార్యక్రమంలో మండలకోఆర్డినేటర్ చోళ్ల శ్రీనివాసరావు, పొందూరు, జి.సిగడాం మండలాల గ్రామ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

'మంచినీటి బావి పక్కన మరుగుదొడ్డా?'

హిరమండలం: మంచినీటి బావి పక్కన మరుగుదొడ్డి నిర్మాణం నిలిపివేయించాలని తంప గ్రామానికి చెందిన సిహెచ్.అమ్మాయి, బి.కాంతమ్మ, పి.చిన్నమ్మితో పాటు పలువురు మహిళలు శనివారం తహసీల్దార్ ఎం.కాళీప్రసాదరావుకు విజ్ఞప్తి చేశారు. హరిజనవీధిలోని మంచినీటి బావి పక్కన గ్రామానికి చెందిన చంద్రయ్య మరుగుదొడ్డి నిర్మిస్తున్నారని పేర్కొన్నారు. ఈ బావిపై 30 కుటుంబాలు మంచినీటి కోసం ఆధారపడి ఉన్నాయని తెలిపారు. మరుగుదొడ్డి నిర్మిస్తే బావి నీరు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున వెంటనే పనులు నిలిపివేయించాలని కోరారు.

'మట్టి తవ్వకం పనులు వేగవంతం'


ట్రాక్టర్లతో చదును చేస్తున్న దృశ్యం

హిరమండలం: వంశధార రిజర్వాయర్ పనులు వేగవంతం చేసేందుకు యంత్రాల సంఖ్యను పెంచినట్టు ఈఈ సీతారాంనాయుడు, పాలకొండ ఆర్వీఓ గున్నయ్య చెప్పారు. శనివారం వారు మండల పరిధి దుగ్గుపురం, పాడలి గ్రామాల సమీపంలో పొలం గట్లు, వరి నాట్లను చదును చేసే పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలక్టర్ ఆదేశాల మేరకు రిజర్వాయర్ పనులకు అవసరమైన మట్టిని సేకరించేందుకు పంట పొలాలను చదును చేయిస్తున్నామని చెప్పారు. ఈ పనులు వేగవంతం చేసేందుకు 8 ప్రొక్లైన్లు, సుమారు 25 ట్రాక్టర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

'చేపల పెంపకంతో ఆర్థికాభివృద్ధి'

పెద్దకొల్లివలస(ఎల్.ఎన్.పేట): చేపల పెంపకంతో మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని మత్స్య శాఖ ఏడీ(విజయవాడ కమిషనరేట్) గోపిరెడ్డి అన్నారు. శనివారం ఆయన ఎల్.ఎన్.పేట మండల పరిధి పెద్దకొల్లివలస సమీపంలోని చేపపిల్లల పెంపకం కోనేరును పరిశీలించి మాట్లాడారు. ఇటీవల కోనేరులో వేసిన చేప పిల్లలు మరో 40 రోజుల్లో అమ్మకానికి సిద్ధమవుతాయని చెప్పారు. వీటిని జిల్లాలోని వివిధ మండలాల్లో ఉన్న చేపల పెంపకందారులకు అందజేస్తామన్నారు. చేప పిల్లలు పెంచే మత్స్యకార రైతులు వీటిని సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ముందుకు రావాలని సూచించారు. ఈ చెరువులో సుమారు 10 లక్షల చేప పిల్లలు ఉంటాయన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆయన వెంట జిల్లా మత్స్య శాఖ జేడీ వి.వి.కృష్ణమూర్తి, ఏఈలు పి.శ్రీనివాసరావు, నిర్మలకుమారి, తదితరులు ఉన్నారు.

'ప్రజలు మెచ్చుకునేలా పనిచేద్దాం'


డీటీని సన్మానిస్తున్న వీఆర్వోలు

మెళియాపుట్టి: ప్రజలు మెచ్చుకునే విధంగా పనిచేద్దామని తహసీల్దార్ జె.చలమయ్య అన్నారు. శనివారం ఆయన వీఆర్ఓలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అందరం కష్టబడితేనే రెవెన్యూ శాఖకు గుర్తింపు వస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరం పనిచేయగలిగితే మన శాఖపై ఉన్న అసంతృప్తి తొలగిపోతుందన్నారురు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అవార్డు అందుకున్న డీటీ ప్రసాదరావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ గౌరీశ్వరరావు, సర్వేయర్ మహేష్, పార్థసారథి, అచ్చుతరావు పాల్గొన్నారు.

ఉపాధి ఏపీవో యుగంధర్‌కు బదిలీ

ఎల్.ఎన్.పేట: మండలంలో ఉపాధి హామీ పథకం ఏపీవోగా పనిచేస్తున్న కె.యుగంధరరావుకు బదిలీ అయింది. ఆయనను నరసన్నపేట మండలానికి బదిలీ చేసినట్లు జిల్లా అధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయని ఎంపీడీఓ సిహెచ్.మోహన్‌ప్రసాద్ తెలిపారు. వీరఘట్టం మండలంలో ఏపీఓగా పనిచేస్తున్న జి.సత్యన్నాయుడు ఇక్కడకు వస్తున్నట్లు చెప్పారు.

నేడు పెద్దమడిలో ఆటల పోటీలు

మెళియాపుట్టి: మండల పరిధి పెద్దమడి గురుకుల కళాశాల ఆవరణలో ఆదివారం జోనల్ స్థాయి ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వైకుంఠరావు తెలిపారు. గిరిజన పాఠశాలల విద్యార్థులందరూ ఈ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

హామీలే మిగిలాయి

● అందని పథకాలు

● పరిశ్రమల ఊసే లేదు

ఎల్.ఎన్.పేట: తలసరి ఆదాయంలో రాష్ట్రంలోను, జిల్లాలోనూ వెనుకబడిన పాతపట్నం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీలు ఇచ్చారు. నిధులు కూడా మంజూరయ్యాయి. ఇంకే నియోజకవర్గానికి మహర్దశ పడతుఉందని అంతా భావించారు. కానీ ఆ హామీలన్నీ నీటి మూటగానే మిగిలిపోయింది. ఒక్క పరిశ్రమ రాలేదు. ఉపాధి మెరుగుపర్చుకునేందుకు ఏ పథకమూ అందలేదు. దీంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే... రాష్ట్రంలో తలసరి ఆదాయం అతి తక్కువగా ఉన్న నియోజకవర్గాల్లో పాతపట్నం ఉందని ప్రభుత్వం ప్రకటించింది. ఈ నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాలను అభివృద్ధి చేసేందుకు జిల్లా అధికారుల ద్వారా నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు. దీంతో గత ఏడాది మే నెలలో మంత్రి అచ్చెన్నాయుడు, అప్పటి జిల్లా ఇన్‌చార్జి మంత్రి పరిటాల సునీత, ఎంపీ రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి, అప్పటి కలెక్టర్ లక్ష్మీనర్సింహం వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. చిన్న తరహా, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని, యువతీ యవకులకు స్వయం ఉపాధి కల్పిస్తామని, పశుసంపంద పెంపొందిస్తామని, వ్యవసాయాభివృద్ధికి కృషి చేస్తామని హామీలు గుప్పించారు. దీంతో మండల స్థాయి అధికారులు ఓ పది రోజులు హడావుడి చేసి జిల్లా స్థాయి అధికారులకు నివేదికలు పంపించారు. ఆ తర్వాత వాటిని ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. అయితే ఈ ఏడాది ప్రారంభంలో ప్రభుత్వం రూ.10 కోట్లు విడుదల చేయడంతో మండల ప్రజల్లో ఆశలు చిగురించాయి. ఈ నిధులతో నియోజకవర్గంలోని ఐదు మండలాలను అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే కొంత చొరవ చూపించారు. పశు సంపదను అభివృద్ధి చేసేందుకు 300 యూనిట్లు కేటాయించడంతో లబ్ధిదారులను ఎంపికచేసేందుకు అధికార పార్టీ నాయకులు, జన్మభూమి కమిటీ సభ్యులు హడావుడి చేశారు. ఒక యూనిట్ విలువ రూ.లక్ష కాగా లబ్ధిదారుడు రూ.49,500 చెల్లిస్తే మిగిలిన మొత్తం రాయితీగా లభిస్తుంది. ఆవుల యూనిట్లకు ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైనప్పటికీ లబ్ధిదారులకు చెల్లించేందుకు విధివిధానాలు లేకుండాపోయాయి. లబ్ధిదారులు రూ.49,500 డీడీ జేడీ, పశు సంవర్ధక శాఖ, శ్రీకాకుళం పేరుమీద తీయాలని చెప్పడంతో కొంతమంది తీశారు కూడా. ఈ మొత్తాన్ని జేడీ ఎస్‌టీఓ ఖాతాలో జమ చేశారని, ఆ ఖాతా నుంచి ఎంపీడీఓ ఖాతాకు బదిలీ చేయడానికి సబ్ ట్రెజరీ అధికారులు అనుమతించకపోవడంతో యూనిట్లు ఇవ్వలేకపోతున్నామని అధికారులు చెబుతున్నారు. డీడీలు తీసి నాలుగు నెలలయినా యూనిట్లు మంజూరు కాకపోవడంతో వడ్డీ పెరుగిపోతోందని దరఖాస్తుదారులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఆవుల యూనిట్లు అందించాలని వారు కోరుతున్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవో మోహన్‌ప్రసాద్ వద్ద ప్రస్తావించగా ప్రభుత్వం నుంచి నిర్ధిష్టమైన విధివిధానాలు రాకపోవడంతోనే యూనిట్లను అందించలేకపోతున్నామని చెప్పారు. ఇప్పటికే ఉన్నతాధికారులకు లేఖ రాశామని, విధివిధానాలు ఖరారయ్యాక యూనిట్లు అందజేస్తామని తెలిపారు.

'స్వీయ క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలకు'

పాతపట్నం: స్వీయ క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోగలమని మహేంద్ర డిగ్రీ కళాశాల డైరెక్టర్ శాసనపురి మధుబాబు అన్నారు. శనివారం ఈ కళాశాలలో ఫ్రెషర్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంర్భంగా ఆయన మాట్లాడుతూ సమయపాలన ఎంతో ముఖ్యమని చెప్పారు. అనంతరం విద్యార్థులు ఆట, పాటలతో హోరెత్తించారు. విద్యార్థినీ విద్యార్థులు పోటాపోటీగా సినిమా పాటలకు చేసిన నృత్యాలు ఆహూతులను అలరించాయి. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ ఎ.ఆర్.జె.ఆచార్యులు పర్యవేక్షించారు.


డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

'సక్రమంగా పనిచేస్తేనే గుర్తింపు'

పెద్దమడి(మెళియాపుట్టి): అందరూ సక్రమంగా పనిచేస్తేనే గుర్తింపు లభిస్తుందని తహసీల్దార్ జె.చలమయ్య, డిప్యూటీ తహసీల్దార్ ప్రసాదరావు అన్నారు. శనివారం వారు మెళియాపుట్టి మండలం పెద్దమడి గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీచేశారు. ఇటీవల ఈ పాఠశాలపై పలు ఆరోపణలు రావడంతో ఐటీడీఏ పీఓతో పాటు కలెక్టర్ పాఠశాలపై ఓ కన్నేసి ఉంచాలని చెప్పడంతో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రమాణాలు ఇంకా మెరుగుపడాల్సి ఉందని వారు తెలిపారు. గతం కంటే పాఠశాల పరిశుభ్రంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవల వార్డెన్ వైకుంఠరావు సస్పెండ్ కావడంతో దర్యాప్తుకు తహసీల్దార్‌ను నియమించడంతో దర్యాప్తు నిర్వహించారు. అసలు ఆ సమయంలో ఏం జరిగింది, ఎవరిది తప్పనేది నివేదికను ఐటీడీఏ పీఓ, కలెక్టర్‌కు ఇవ్వనున్నట్లు తెలిపారు. వీరి వెంట ఆర్ఐ నళిని, వీఆర్ఓ పార్థసారథి తదితరులు ఉన్నారు.


గురుకులంలో వంటలను పరిశీలిస్తున్న అధికారులు

సబ్ జైల్ ఎదుట పడిగాపులు

పాతపట్నం: స్థానిక సబ్ జైల్ ఎదుట శనివారం వంశధార నిర్వాసితుల కుటుంబ సభ్యులు పడిగాపులు కాశారు. ఇప్పటికే వివిధ కేసుల్లో ఇరుక్కున్న పది మంది ఇక్కడి సబ్ జైల్‌లో ఉన్నారు. ఈ నేపథ్యంలో మరో 28 మంది వంశధార నిర్వాసితులను కస్టడీకి పంపించినట్లు సబ్ జైల్ సూపరింటెండెంట్ చిన్నారావు తెలిపారు. జైల్లో ఉన్న తమ వారిని కలవడానికి వచ్చిన కుటుంబ సభ్యులు, బంధువులతో ఈ ప్రాంతం సందడిగా మారింది.


నిర్వాసితులను కలవడానికి వచ్చిన బంధువులు

విద్యుదాఘాతంతో మహిళకు గాయాలు


గాయపడిన పార్వతమ్మ

పాతపట్నం: స్థానిక శివశంకర్ కాలనీలో భవన నిర్మాణ పనులు చేస్తుండగా విద్యుదాఘాతంతో పి.పార్వతమ్మ అనే మహిళ తీవ్రంగా గాయపడింది. ఈ కాలనీలో బెన్న సాయిరాం భవన నిర్మాణ పనులు చేస్తుండగా శనివారం సాయంత్రం ఈ సంఘటన చోటుచేసుకుంది. పనులు జరుగుతున్న ప్రాంగణంలో 12కేవీ విద్యుత్ లైను వెళుతోంది. పనులు చేస్తున్న సమయంలో కార్మికురాలి చీర కొంగు తగిలి విద్యుత్ షాక్‌కు గురైనట్లు తోటి కార్మికులు తెలిపారు. భవనం పైనుంచి ఆమె కిందపడిపోవడంతో తీవ్రంగా గాయపడింది. వెంటనే ఆమెను చికిత్స కోసం సీహెచ్‌సీకి తరలించారు. ఈ సంఘటనపై తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

ఘనంగా ఫొటోగ్రఫీ డే

పాతపట్నం: ప్రపంచ ఫోటోగ్రఫీ డేను శనివారం పాతపట్నంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాతపట్నం, కొరసవాడ ప్రధాన రహదారుల్లో ర్యాలీలు నిర్వహించారు. అనంతరం పర్లాకిమిడిలోని ఆర్ఎంసీ ఫంక్షన్ హాలులో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్లు గేదెల ప్రవీణ్, రాము, గోపి, జగదీష్, అమర్, జోగారావు తదితరులు పాల్గొన్నారు.


పాతపట్నంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఫొటోగ్రాఫర్లు

పాతపట్నంలో సినిమాలు

ఉమామహల్: జయ జానకి నాయక

హిరమండలంలో..

వరలక్ష్మి : లై

కొత్తూరులో..

గౌరీశంకర : జయ జానకి నాయక

ఉమాశంకర: లై

లావేరు పశువైద్యాధికారిగా లావణ్య

లావేరు : లావేరు పశువైద్యాధికారిణిగా లావణ్య నియ మితులయ్యారు. ఆమె శనివారం బాధ్యతలు స్వీక రించారు. 'అందని పశువైద్యం' అనే శీర్షికతో ఇటీవల 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పం దించారు. కొంతకాలంగా ఖాళీగా ఉన్న లావేరు పశువైద్యా ధికారి పోస్టును భర్తీ చేయడంపై పాడిరైతులు హర్షం వ్యక్తం చేస్తున్నా రు. పూర్తిస్థాయిలో సిబ్బంది నియ మించి మందులు అందుబాటులో ఉంచేలా చూడాలని వారు కోరుతున్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించండి

లక్ష్మీపురం(లావేరు) : ప్రతిఒక్కరూ మొక్కలునాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఫారెస్టు అధికారి వెంకటరావు తెలిపారు. 'వనం-మనం' కార్యక్రమంలో భాగంగా శనివారం లక్ష్మీపురం, గురుగుబిల్లి గ్రామాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లకు ఇరువైపుల మొక్కలు నాటడం వల్ల పేద మహిళలకు మూడేళ్లపాటు ఉపాధి కలుగుతుందన్నారు. అన్ని గ్రామాల్లోనూ ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో, ఖాళీ స్థలాల్లో మొక్కలునాటి పచ్చదనాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాడిత రాంబాబు, కె.రమణ, ఎంపీటీసీ బి.పారోతి, టీడీపీ నేత చిట్టిబాబు, ఉపాధి సిబ్బంది రమణ, రమేష్ పాల్గొన్నారు.

టీడీపీ తీర్థం పుచ్చుకున్న మాజీ సర్పంచ్



మంత్రి కళా ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన వెంకటేష్

అల్లివలస (రణస్థలం) : అల్లివలస మాజీ సర్పంచ్, ప్రస్తుత వైసీపీ ఎంపీటీసీ ప్రతినిధి మైలపల్లి వెంకటేష్ టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక ఎంపీపీ గొర్లె విజయ్‌కుమార్, కోటపాలం సర్పంచ్ ఎస్ ధనుంజయరావు ఆధ్వర్యంలో శనివారం విజయవాడలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కిమిడి కళావెంకటరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీ అభివృద్ధికి సైనికుడిలా పనిచేస్తానని వెంకటేష్ అన్నారు. ఆయనతోపాటు వాసుపల్లి యల్లయ్య, మాగుపల్లి సోమయ్య, చిన్నయ్య, కర్రయ్యలను మంత్రి కళావెంకటరావు టీడీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ధర్మవరం(ఎచ్చెర్ల): ధర్మవరం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ ఈశ్వరరావు శనివారం తెలిపారు. విద్యుత్‌సబ్ స్టేషన్‌లో మరమ్మతు పనులు చేపడుతున్నందున ధర్మవరం, ముద్దాడ, కొంగరాం, డి.మత్స్యలేశం, భగీరథీపురం, పొన్నాడ తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని చెప్పారు.

పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుకు చర్యలు

ఎస్ఎస్ఆర్‌పురం(ఎచ్చెర్ల): ఎస్ఎస్ఆర్‌పురంలో పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. ఈ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొల్లి రామారావుకు రూ.26,640, మాజీ ఎంపీటీసీ సభ్యుడు గాలి వెంకటరెడ్డికి రూ.18,720 చెక్కులను పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుకు పశుసంవర్థక శాఖ ఏడీ డాక్టర్ ఎన్.దామోదరరావు, వెలుగు ఏరియా కోఆర్డినేటర్ ఎన్ఎస్‌బీ భూషణం శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ఆర్.అనుపమ, వెలుగు ఏపీఎం వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచండి

నడిమివలస(జి.సిగడాం): బడిఈడు, బడిబయట పిల్లలను బడిలోచేర్పించి విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని ఎంఈవో రవి అన్నారు. ఈమేరకు శనివారం నడిమివలస ప్రాథమికోన్నత పాఠశాల, గడబపాలెం ప్రాథమిక పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యనందించాలన్నారు. అలాగే ప్రణాళికాబద్ధంగా బోధించాలని సూచించారు. విధి నిర్వహణలో సమయపాలన పాటించి విద్యాభివృద్ధికి కృషిచేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల నుంచి విద్యార్థుల ప్రగతిపై ఆరా తీశారు.

భూసమస్యల పరిష్కారానికి చర్యలు

డీఆర్‌వలస(జి.సిగడాం): రైతులకు సంబంధించి భూసమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు డిప్యూటీ తహసీల్దారు ప్రసాదరావు అన్నారు. ఈమేరకు శనివారం డీఆర్‌వలసలో రైతుసేవలో రెవెన్యూశాఖ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఈ పట్టాదారు పాస్‌పుస్తకాలు, భూముల క్రయ, విక్రయాలకు సంబంధించిన వివరాల్లో సవరణలకు దరఖాస్తు చేసుకుంటే.. వాటిని సరిచేస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో భాగాంగా పలువురు రైతులకు ఈ పట్టాదారుపాస్‌పుస్తకాలను అందజేశారు.కార్యక్రమంలో ఆర్ఐలు శ్రీనివాసరావు, రామారావు, సర్పంచ్ కె.అప్పన్న, మాజీ సర్పంచ్ కె శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

రూ.16కోట్లతో సీసీ రోడ్లకు ప్రతిపాదనలు

- లావేరు మండలానికి తోటపల్లి నీరు రావడంపై మండల సభ్యుల హర్షం



మాట్లాడుతున్న ప్రత్యేక ఆహ్వానితుడు సురేష్

లావేరు: లావేరు మండలానికి తోటపల్లి కాలువద్వారా సాగునీరు రావడంపై మండలసభ్యులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మీసాల శాంతమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక ఆహ్వానితుడు ముప్పిడి సురేష్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణానికి రూ. 16 కోట్లతో ప్రభుత్వానికి ఇటీవల ప్రతిపాదనల పంపించామన్నారు. అదపాక జంక్షన్ నుంచి పైడయ్యవలస వరకు బీటీరోడ్డు నిర్మాణానికి రూ. 17కోట్లు మంజూరైనట్లు తెలిపారు. బొంతుపేడ జంక్షన్‌నుంచి కృష్ణాపురం వరకు, వెంకటాపురం నుంచి అదపాక వరకు బీటీరోడ్లు మంజూరైనట్టు చెప్పారు. వీటికోసం త్వరలో టెండర్లు కూడా వేయనున్నామన్నారు. భీమునిపాలెం పాఠశాల వద్ద మురుగునీరు పోయేందుకు ఎస్‌డీఎఫ్ నిధులు రూ. 18లక్షలు మంజూరైనట్టు తెలిపారు. మండలంలో ఇంతవరకు సహజమరణం పొందిన 36మందికి రూ. 30వేల చొప్పున, ప్రమాదవసాత్తూ మృతి చెందిన ఆరు కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ. 5లక్షల చొప్పున చంద్రన్న బీమాను అందించామన్నారు. మురపాక జడ్పీ హైస్కూల్ విద్యార్థినులకు ఇంతవరకు సైకిళ్ల మంజూరు కాకపోవడం ఏమిటని ఎంఈవో ఎల్.ఈశ్వరరావును ఆయన ప్రశ్నించారు. సాంకేతిక కారణాల వల్ల ఈ తప్పిదం జరిగిందని, దీనికోసం ఉన్నతాధికారులకు నివేదిక పంపించామని ఎంఈవో తెలిపారు. చిన్నకొత్తకోటలో లోఓల్టేజీ సమస్య, పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత సమస్య పరిష్కరించాలని ఎంపీటీసీ గుమ్మడి దుర్గారావు కోరారు. పీఆర్‌ఏఈ పోలినాయుడు మాట్లాడుతూ మండలానికి మంజూరైన 35 అంగన్‌వాడీ, 14 పంచాయతీ భవనాల నిర్మాణంపై ప్రజాప్రతినిధులు శ్రద్ధ వహించాలని కోరారు. విద్యుత్‌శాఖ ఏఈ జె.రవికుమార్ మాట్లాడుతూ చిగురుకొత్తపల్లి, రొంపివలస, కలిశెట్టిగూడెంలో జనావాసాల మధ్య ఉన్న 11కేవీ విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లను వేరేచోటుకు మార్చామన్నారు. హౌసింగ్ ఏఈ గణేష్ మాట్లాడుతూ మండలానికి వెయ్యి ఇళ్లు మంజూరయ్యాయని, వీటిని త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు జడ్పీటీసీ పి.శ్రీదేవి, ఏఎంసీ చైర్మన్ తోటయ్యదొర, ఎంపీడీవో కిరణ్‌కుమార్, తహసీల్దార్ వెంకటరావు, మండల విప్ రాంబాబు, సర్పంచ్‌లు అల్లంశెట్టి రాధ, జి.మహేశ్వరరావు, కె.హేమసుందరరావు, డి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

చిలకపాలెంలో డ్రైవింగ్ ట్రాక్



తహసీల్దార్‌తో చర్చిస్తున్న మోటారు వాహనాల అధికారులు

ఎచ్చెర్ల: చిలకపాలెం గ్రామానికి సమీపంలోని నారాయణపురం భూముల్లో రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రైవింగ్ ట్రాక్, వాహన ఫిట్‌నెస్ సెంటర్‌ను ఏర్పాటుచేస్తున్నారు. ఈ మేరకు నారాయణపురం భూముల్లో సర్వే నెంబర్ 1/2లో 10 ఎకరాలను కేటాయించారు. ఈ మేరకు శనివారం తహసీల్దార్ కిమిడి రామ్మోహనరావును మోటారు వాహనాల అధికారి జె.రామ్‌కుమార్, సహాయ మోటారు వాహనాల అధికారి వి.వెంకటరావు కలిసి చర్చించారు. మరో రెండు నెలల్లో తాత్కాలిక పద్ధతిన డ్రైవింగ్ ట్రాక్, వాహన ఫిట్‌నెస్ ఏర్పాటు చేయనున్నారు. పూర్తిస్థాయిలో డ్రైవింగ్ ట్రాక్ ఏర్పాటుచేసేందుకు మరికొంత సమయం పట్టే అవకాశముంది. జాతీయ రహదారికి అతి సమీపంలో శ్రీకాకుళం నగరానికి చేరువలో డ్రైవింగ్ ట్రాక్ ఏర్పాటుచేస్తుండడం వల్ల ప్రయోజనం ఉంటుందని భావిస్తున్నారు. ఈ సమావేశంలో మండల సర్వేయర్ ఎస్.రవి తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు

వెంకటాపురం(లావేరు) : వెంకటాపురంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను సంబంధితశాఖ అధికారులు మరమ్మతులు చేపట్టారు. 'మరమ్మతుకు గురైన ట్రాన్స్‌ఫార్మ ర్... ఇబ్బందుల్లో రైతులు' శీర్షిక ఈనెల 17న ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి విద్యుత్‌శాఖ ఏఈ రవికుమార్ స్పందించా రు. ట్రాన్స్‌పార్మర్ బాగుచేయించారు. దీం తో స్థానికులు, రైతులు హర్షం వ్యక్తం చేశారు.



బాగుచేసిన ట్రాన్స్‌ఫార్మర్ ఎదుట స్థానికులు

'సంఘం బలోపేతానికి కృషి చేయండి'

పాలఖండ్యాం(జి.సిగడాం): ఏపీటీఎఫ్ సంఘం బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఆ సంఘం మండల శాఖాధ్యక్షుడు సీహెచ్‌ఆర్‌కే రంగారావు అన్నారు. ఈమేరకు శనివారం పాలఖండ్యాం ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఏపీటీఎఫ్ సర్వసభ్యసమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘంలో ఉపాధ్యాయులు చేరేలా సంఘ నాయకులు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఏపీటీఎఫ్ ఎంతో కృషిచేస్తుందన్నారు.హక్కుల సాధనకు ఉద్యమాలు చేసి హక్కులను సాధించే ఘనత ఏపీటీఎఫ్‌కు దక్కిందన్నారు. భవిష్యత్తులో నిర్వహించే కార్యక్రమాలపై కార్యాచరణను రూపొందించారు. ఈకార్యక్రమంలో సంఘ నాయకులు డి వీరయ్య, పి సత్యారావు, బి రమణమూర్తి, యు రామారావు, ఆర్ ధర్మరాజు, ఎం మదన్‌మోహన్, ఎం సురేష్‌కుమార్ ఉన్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

ముద్దాడ(ఎచ్చెర్ల): ముద్దాడ గ్రామానికి చెందిన పిసిని భార్గవీదేవి నిప్పు అంటించుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. భర్త సత్యనారాయణతో తగాదా పడిన ఆమె శుక్రవారం రాత్రి కిరోసిన్ పోసుకుని నిప్పు అంటించుకుంది. తీవ్రంగా గాయపడిన ఆమెను శ్రీకాకుళం రిమ్స్‌కు చికిత్స నిమిత్తం తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం ఆమెను శనివారం విశాఖలోని కేజీహెచ్‌కు తరలించారు. ఈ ఘటనపై ఎచ్చెర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

27న నవరత్నాల ప్లీనరీ

రణస్థలం :లావేరు మండలంలోని సుభద్రాపురం జంక్షన్‌లో ఈనెల 27న నవరత్నాల ప్లీనరీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎచ్చెర్ల వైసీపీ కన్వీనర్ గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. టీడీపీ అవినీతిని ప్రజలకు తెలియజేయాలన్నారు. అధిక సంఖ్యలో ప్లీనరీ కార్యక్రమానికి హాజరవ్వాలని పిలునిచ్చారు. సాయికుమార్, జడ్పీటీసీ రాజగోపాలం, అప్పలనాయుడు, అప్పలనర్సనాయుడు, మీసాల రామారావు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్లు మందగించాయ్

రణస్థలం : మార్కెట్ విలువ పెరగడంతో భూముల రిజిస్ట్రేషన్లు మందగించాయలని డీఆర్‌వో సరోజిని అన్నారు. ఈమేరకు శనివారం ఆమె స్థానిక సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్ట్రార్‌తో పలు విషయాలు చర్చించారు అనంతరం రికార్డులు పరిశీలించారు. ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో సబ్‌రిజిస్ట్రార్ ఝాన్సీ రాణి తదితరులు ఉన్నారు.

స్కూల్ అసిస్టెంట్లను నియమించండి

శ్రీకాకుళం సిటీ:ప్రాథమికోన్నత పాఠశాలల్లో పూర్తి స్థాయిలో స్కూల్ అసిస్టెంట్ సబ్జెక్ట్ టీచర్లను నియమించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 4,400కు పైగా ప్రాథమికోన్నత పాఠశాలలు ఉండగా.... వీటిలో సబ్జెక్ట్ టీచర్లు పూర్తిస్థాయిలో లేనందున విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటి ప్రభావం పదోతరగతి ఫలితాల్లో కూడా కనిపిస్తోందన్నారు.



మాట్లాడుతున్న న్యాయమూర్తి జైశ్వాల్

న్యాయవ్యవస్థలో మార్పులను గమనించండి

శ్రీకాకుళం లీగల్ : చట్టాల్లో వస్తున్న మార్పులను న్యాయాధికారులు ఎప్పటికప్పుడు గమనిస్తుండాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల ఉన్నతన్యాయస్థాన న్యాయమూర్తి, శ్రీకాకుళం జిల్లా పరిపాలనా న్యాయమూర్తి జస్టిస్ ఎంఎస్‌కే జైశ్వాల్ చెప్పారు. జిల్లా కోర్టులో శనివారం న్యాయాధికారుల ఒక రోజు వర్కుషాపునకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ న్యాయవ్యవస్థలో ఉండే కీలక అంశాలపై కొత్తగా వచ్చిన జూనియర్ న్యాయాధికారులకు తెలియచేసేందుకు ఇటువంటి వర్క్‌షాపులు ఎంతగానో దోహదపడతాయన్నారు. జస్టిస్ టి.రజని మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరూ చట్టాలను, న్యాయవ్యవస్థ గురించి తెలుసుకోవాలన్నారు. అప్పుడు హక్కులతో పాటు న్యాయం పొందగలరని చెప్పారు. ఎటువంటి సమస్య పరిష్కారానికైనా న్యాయసేవాధికార సంస్థను ఆశ్రయించవచ్చన్నారు.జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీబీ నిర్మల గీతాంబ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో విశ్రాంత న్యాయమూర్తి పి.మోహనరావు రిసోర్సుపర్సన్‌గా వ్యవహరించగా... న్యాయమూర్తులు డి.రాములు, జి.గౌతమ్‌ప్రసాద్, కె.సుధామణి, గోపాలకృష్ణారావు, సి.బి.సత్యనారాయణ, కె.శ్యామలాదేవి, పీవీ ప్రసాద్, వివేక్‌ఆనంద్ శ్రీనివాస్, శోభాకుమారి, యం.సునీల్‌కుమార్, శాంతిశ్రీ, దేవిరత్నకుమారి, కృష్ణసత్యలత, షేక్‌మీరాకుమార్, పి.శ్రీనివాస్, మణి పాల్గొన్నారు.

న్యాయమూర్తిని కలిసిన న్యాయశాఖ ఉద్యోగులు

జిల్లాకు వచ్చిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల రాష్ట్రాల ఉన్నత న్యాయస్థాన న్యాయమూర్తులు జస్టిస్ ఎంఎస్‌కే జైశ్వాల్, జస్టిస్ టి.రజనీలను శ్రీకాకుళం న్యాయశాఖ ఉద్యోగులు శనివారం ఆర్ ఎండ్ బి అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఆనంద్, జోనల్ కార్యదర్శి బగ్గు వెంకటేశ్వరరావు, నరేష్, జగన్నాథరావు, గోవిందరావులు ఉన్నారు. అంతకుముందు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపు సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి కడగల రాంబాబునాయుడు, ఉపాధ్యక్షులు బెహరా తిరుమలరావు, కోశాధికారి తాలి లక్ష్మణరావు, కార్యదర్శి దామోదర్, సీనియర్ న్యాయవాదులు వాన కృష్ణచంద్, పీవీ రమణారావు, మాజీ అధ్యక్షులు ఎన్ని సూర్యారావు, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్లిబాబు, ఎన్వీ శేషగిరిరావు తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరచుకోండి

శ్రీకాకుళం లీగల్ : మహిళా న్యాయవాదులు వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలని ఉమ్మడి రాష్ట్రాల ఉన్నత న్యాయస్థానాల న్యాయమూర్తి జస్టిస్ టి.రజని సూచించారు. ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో శనివారం ఆమెను కలిసిన శ్రీకాకుళం మహిళా న్యాయవాదులతో కాసేపు ముచ్చటించారు. అన్ని రంగాల్లో ఉన్నట్టే...ఈ రంగంలో కూడా మహిళలపై వివక్ష ఉంటుందన్నారు. చట్టపరంగా మరింత నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవడం ద్వారానే దీనిని ఎదుర్కోవడం సాధ్యమవుతుందన్నారు. కేవలం సంపాదన మాత్రమే విజయానికి కొలమానంగా మహిళా న్యాయవాదులు భావించడం సరికాదని ఆమె చెప్పారు. లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. తఉనికిని కాపాడుకొంటూనే పనిలో ప్రతిభను చూపాల్సిన అవసరముందన్నారు. అంతకుముందు జిల్లా బార్ అసోసియేషన్ మహిళా ప్రతినిధి కె.సత్యవాణి, మాజీ ప్రతినిధులు కె.ఉషారాణి, జి.భాగ్యలక్ష్మి, మహిళా న్యాయవాదులు ఎస్.సంధ్యారాణి, సౌజన్యలక్ష్మి, సత్యభామ, పి.వి జయలక్ష్మిలు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.



న్యాయమూర్తి రజనీతో మహిళా న్యాయవాదులు



మొక్కలు నాటడం సామాజిక బాధ్యత

శాలిహుండం(గార) : మొక్కలు నాటి సంరక్షించడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలని ఎంపీడీవో పక్కి కాంతారావు సూచించారు. శాలిహుండం పంచాయితీ కార్యాలయం వద్ద వనం-మనం కార్యక్రమంలో భాగంగా శనివారం ఎంపీడీవో కాంతారావు, సర్పంచ్ కొంక్యాన ఆదినారాయణ మొక్కలునాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కాంతారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. మొక్కలతోనే పర్యావరణ మనుగడ సాధ్యమన్నారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న దృశ్యం

గృహ లబ్ధిదారులను గుర్తించేందుకు గ్రామసభ

గార : అర్హులైన వారికి గృహాలు మంజూరు చేస్తున్నట్టు గృహనిర్మాణ శాఖ ఏఈ శంకరరావు అన్నారు. ప్రజాసాధికార సర్వేలో గుర్తించిన గృహనిర్మాణదారుల జాబితా ఆధారంగా శనివారం గార పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభ నిర్వహించారు. గ్రామస్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. సర్పంచ్ బడగల వెంకటప్పారావు, ఎంపీడీవో కాంతారావు, అధికారులు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.



గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

చంద్రన్న బీమాతో ఆర్థిక భరోసా

శిలగాం-సింగువలస (శ్రీకాకుళం రూరల్) : చంద్రన్న బీమా నిరుపేద కుటుంబాల పాలిట వరమని సర్పంచ్ కంచు ధశరధుడు అన్నారు. శనివారం ఇటీవల మృతిచెందిన కొర్ను రామలక్ష్మీ నామిని అప్పన్నకి రూ. 5వేలు నగదును అందజేశారు. వప్పంగి పంచాయతీకి సంబంధించి బలగ నర్శింహులు నామిని ఆదిలక్ష్మీకి సర్పంచ్ యాగాటి అమ్మాజీ రూ. 5వేలు నగదును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రన్న బీమా మంచి పథకమని...సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీమా మిత్ర వెంకటమ్మ, సీఎఫ్‌లు తదితరులు ఉన్నారు.

2,016 మంది భవానీ మాలధారణ

రాజాంరూరల్: ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న నవదుర్గా అమ్మవారి ఆలయంలో శనివారం 2,016 మంది భవానీ భక్తులతో గురుస్వామి కె.వెంకటరావు ఆధ్వర్యంలో మాలధారణ చేశారు. అర్చ కులు రంప రవికిరణ్‌శర్మ వేద మంత్రోచ్చారణల మధ్య ఈ కార్య క్రమం జరిగింది. 41 రోజులు దీక్ష చేసి దుర్గాదేవి కృపకు పాత్రులు కావాలన్నారు. కార్యక్రమంలో ఈవో శ్యామలరావు, ఆలయ ధర్మకర్త వానపల్లి నర్సింగరావు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానానికి యువత ముందుకు రావాలి

రాజాంరూరల్/అర్బన్: రక్తదానం చేసేందుకు యువ త ముందుకు రావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పి. శివశంకర్ కోరారు. చిరంజీవి అభిమాన సంఘం, రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో స్థానిక అమృత ఆసుపత్రి ఆవరణలో శనివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రముఖ సినీనటుడు చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన శిబిరలో 70 మంది యువతీ, యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పీవో వారిని అభినం దించి మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలు, ప్రసవాల సమ యంలో రక్తం అవసరమవుతుండడం, రక్తనిల్వలు లేకపో వడంతో రక్తదానం చేసి ప్రాణదాతలయ్యేందుకు యువత ముందుకు రావాలన్నారు. గ్రామస్థాయిలో చైతన్యం చే సేందుకు యువత పాటుపడాలన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో తహసీల్దార్ వై.శ్రీనివాసరావు, ఇన్‌చార్జి కమిషనర్ బొడ్డేపల్లి రాము, ఎల్ఐసీ డీవో రెడ్డి చిన్నంనాయుడు, వైద్యుడు గార రవిప్రసాద్, రెడ్‌క్రాస్ ప్రతినిధులు కొత్తా సాయిప్రశాంత్‌కుమార్, పెంకి చైతన్యకుమార్, చిరంజీవి అభిమాన సంఘం ప్రతినిధులు వి.చంద్రశేఖర్, జి.కొండలరావు, వి.శ్రీనివాసరావు, కె.జనార్దన్, పి.సాయికుమార్, టి.అశోక్, ఎ.గణేష్, ఎ.కాంతారావు, బి.రమణ, ఎం.కల్యాణ్‌కుమార్, జి.త్రినాథ తదితరులు పాల్గొన్నారు.

నైరెడ్‌లో శిక్షణకు 23న ఎంపికలు

రాజాంరూరల్: నైరెడ్‌లో వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చేందుకు ఈనెల 23న ఎంపికలు నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ డి.సాయి కుమార్, పీవో సీహెచ్ నాగరాజు తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలకు చెందిన 19 నుంచి 40 ఏళ్ల లోపు ఆసక్తిగల నిరుద్యోగ యువతీ, యువకులు ఇంటర్వ్యూలకు ఉదయం 9.30 గంటలకు హాజరుకావాలన్నారు. పదో తరగతి చదివిన వారు అర్హులన్నారు. పదో తరగతి మార్కుల జాబితాతో పాటు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలు తీసుకురావాలన్నారు. పురుషులకు ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, మొబైల్‌ఫోన్ రిపేరింగ్, కార్ డ్రైవింగ్, కంప్యూటర్ డీటీపీ రంగం, జెంట్స్ టైలరింగ్‌ల్లో శిక్షణ ఇస్తామన్నారు. మహిళలకు హోం నర్సింగ్, బ్యూటీషియన్, లేడీస్‌టైలరింగ్‌ల్లో శిక్షణ ఉంటుందన్నారు.ఉచిత వసతి, భోజన సౌకర్యం కూడా కల్పిస్తామని...వివరాలకు 9989057451, 8985923142, 08941-253144 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

జెమ్స్ క్యాంపస్‌లో ఎస్టీలకు ఉచిత శిక్షణ

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళం సమీపంలోని రాగోలు జెమ్స్ ఆసుపత్రి క్యాంపస్‌లో బొల్లినేని మెడిస్కిల్స్ ఆధ్వర్యంలో నాలుగు నెలలపాటు మెడికల్ కోడింగ్ అండ్ బిల్లింగ్ కోర్సుపై శిక్షణ ఇవ్వనున్నట్టు సెంటర్ హెడ్ సీహెచ్ నాగేశ్వరరావు తెలిపారు. ఎస్టీ విద్యార్థులకు ఉచిత శిక్షణతో పాటు వసతి, భోజనం, రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్టు తెలిపారు.ఇతర వర్గాల వారికి నిర్ణీత రుసుంతో శిక్షణ ఇస్తామన్నారు. బీఎస్సీ (నర్సింగ్), బీఎస్సీ (సీబీజెడ్), బీఎస్సీ (ఎంఎల్‌టీ), బీపీటీ, బీఫార్మసీ, ఎంఫార్మసీ, ఎంఎస్సీ, వైద్యరంగంలో శిక్షణ పొందిన డిగ్రీ, పీజీ విద్యార్థులు అర్హులన్నారు. అలాగే ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థులకు బీఎస్సీ (నర్సింగ్), బీఎస్సీ (ఎంఎల్‌టీ), బీపీటీ, 12 పారామెడికల్ కోర్సులపై శిక్షణనిస్తామన్నారు. డిగ్రీ ఏ గ్రూప్ చదివినావారైనా ఒక సంవత్సరం పాటు నాలుగు రకాల డిప్లొమా కోర్సుల్లో శిక్షణ పొందవచ్చునన్నారు. మూడునెలలపాటు ఉచిత యోగా, ఆయుర్వేద శిక్షణ ఇస్తామన్నారు. కోర్సుల అనంతరం ఉపాధి అవకాశం కల్పిస్తామని, ఈ కోర్సుల్లో చేరేందుకు అభ్యర్థులు జెమ్స్ ఆసుపత్రి వద్దకు ఈ నెల 21న సర్టిఫికేట్లు, జిరాక్స్‌లతో హాజరుకావాలని సూచించారు.

న్యాయవాది సుధీర్ చిత్రపటం ఆవిష్కరణ

శ్రీకాకుళం లీగల్ : ఇటీవల మృతిచెందిన శ్రీకాకుళం నగరానికి చెందిన జూనియర్ న్యాయవాది భోగి సుధీర్‌కుమార్ చిత్రపటాన్ని శనివారంజిల్లా బార్ సమావేశమందిరంలో ఉమ్మడి రాష్ట్రాల ఉన్నత న్యాయస్థాన న్యాయమూర్తులు ఎంఎస్‌కే జైశ్వాల్, టి.రజని, జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీబీ నిర్మలగీతాంబలు ఆవిష్కరించారు. ఈ మేరకు జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతాపసభలో న్యాయవాది సుధీర్‌కుమార్‌కు నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు సుధీర్‌కుమార్‌తో గల అనుబంధాన్ని గుర్తుచేసుకొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపు సత్యన్నారాయణ,ప్రధానకార్యదర్శి రాంబాబునాయుడు, ఉపాధ్యక్షులు బెహరా తిరుమలరావు, కార్యదర్శి దామోదర్, కోశాధికారి తాలి లక్ష్మణరావు పాల్గొన్నారు.

రేషన్ డిపోలను సక్రమంగా నడపండి

శ్రీకాకుళం రూరల్ : ప్రభుత్వం సూచించిన సమయాల్లో రేషన్ డిపోలను తెరిచి ఉంచాలని సీఎస్ డీటీ ఎన్.వెంకటరావు ఆదేశించారు. శనివారం రేషన్ డిపో డీలర్లతో సమీక్షించారు. డీటీ మాట్లాడుతూ రేషన్ సరుకులను 15వ తేదీలోగా లబ్ధిదారులకు అందించాలన్నారు. రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.

గార మండల అధికారుల ఫోన్ నంబర్లు

ఎ.సింహాచలం	తహసీల్దారు	8499886055
పక్కి కాంతారావు	ఎంపీడీవో	8790007906
బి.గణేష్	సబ్ ఇన్‌స్పెక్టర్	9440795821
పైల నవీన్	వ్యవసాయాధికారి	8886612700
రామ్మోహనరావు	ఈవోపీఆర్డీ	8978914770
జి.శ్రీధర్	వెలుగు ఏపీఎం	8008803885
సీహెచ్ నారాయణరావు	ఏపీవో	8790007882
ఎం.భాస్కరరావు	ఎంఈవో	9502599890
ఫణీంద్రకుమార్	ట్రాన్స్‌కో ఏఈ	9440812431
శంకరరావు	హౌసింగ్ ఏఈ	7093930244
పి.గోవిందరావు	మండల ఇంజనీర్	9441478870
సీహెచ్ గోవిందరావు	ఆర్‌అండ్‌బీ ఏఈ	9440416921
కె.నారాయణమూర్తి	పశు వైద్యాధికారి	9985109363
డాక్టర్ పి.జగదీష్	ఆయుష్ వైద్యులు	9493764553

పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలు

పిన్నింటిపేట (పోలాకి): పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలని అరుణోదయ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ హనుమంతి శ్రీరాములు హితవు పలికారు. పాఠశాల ఆధ్వర్యంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. మట్టి వినాయకుని విగ్రహాలు తయారు చేసిన వారికి ప్రత్యేక బహుమతులు అందజేస్తామన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

విపత్తుల సమయంలో ఆదుకునేందుకు శిక్షణ

నరసన్నపేట: జిల్లా విపత్తుల నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో విపత్తుల సమయంలో తక్షణ సహాయ సహకారాలను అందించేందుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చదివే 500 మంది విద్యార్థులను సిద్ధం చేస్తున్నట్లు ఆ శాఖ జిల్లా కోఆర్డినేటర్ కె.సత్యనారాయణ అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడు రోజులుగా విద్యార్థులకు ఇచ్చే శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి 48 మంది చొప్పున ఎంపిక చేసి శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ వైద్యులు చంద్రమౌళి, కళాశాల ప్రిన్సిపాల్ దుర్యోధనరావు, ఎన్‌సీసీ అధికారి జి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం శిక్షణ పొందిన విద్యార్థులకు గుర్తింపు పత్రాలను అందజేశారు.

కిల్లిబుచ్చెన్నపేటలో దొంగల సంచారం..!

బెలమర(పోలాకి): బెలమర పంచాయతీ కిల్లిబుచ్చెన్నపేట శ్రీవెంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో మూడు రోజులుగా దొంగల ముఠా సంచరిస్తున్నట్టు అర్చకులు కిల్లి తేజోస్వామి శనివారం తెలిపారు. అపరిచిత వ్యక్తులు మూడు ద్విచక్ర వాహనాలతో రాత్రి పదిగంటల తర్వాత ఆలయం చుట్టూ సంచరిస్తున్నట్టు ఆయన మండల రెవెన్యూ సిబ్బందికి తెలియజేశారు. పోలీసులకు సమాచారం అందించగా.. వారు వంశధార నిర్వాసిత ప్రాంతంలో విధులు నిర్వర్తిస్తున్నామని సిబ్బంది కొరత ఉందని సమాధానం చెప్పారన్నారు. ఆలయంలోని బంగారు నగలు, విలువైన ఆభరణాలను పూజానంతరం భద్రంగా ఇంట్లో దాచిపెట్టాలని పోలీసులు సూచించినట్టు తెలిపారు. ఇదిలాఉండగా గతంలో పిన్నింటిపేట ఉమామహేశ్వర ఆలయం వద్ద కూడా గుర్తుతెలియని వ్యక్తులు హల్‌చల్ చేశారని పూజారులు ఆవేదన వ్యక్తం చేశారు.

రికార్డులు సక్రమంగా నిర్వహించండి

నరసన్నపేట: నిధులు విడుదల చేయకపోవడంతోనే బిల్లులు నిలిచిపోయాయని ఎన్ఆర్ఈజీఎస్ ఏపీడీ శైలజ అన్నారు. స్థానిక డ్వామా కార్యాలయంలో అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించారు. క్లస్టర్ పరిధిలోగల మండలాల్లో వివిధ స్థాయిల్లో రూ.38లక్షలు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కేంద్ర బృందం పరిశీలించనున్న నేపథ్యంలో రికార్డులు సక్రమంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీవో త్రినాథరావు, నాగమణి, అప్పలరాజు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడండి

సుసరాం(పోలాకి): రహదారికి ఇరువైపులా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని మండల పరిషత్ సలహాదారు తమ్మినాన భూషణరావు అన్నారు. సుసరాం గ్రామం నుంచి దుర్గాలయం వరకూ రహదారికి ఇరువైపులా అటవీశాఖ బీట్ అధికారి శ్రీనివాసరావు అందజేసిన పలు రకాల మొక్కలను శనివారం నాటారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకూ సుమారు 50వేల మొక్కలను సరఫరా చేశామన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ పథక సాంకేతిక సహాయకులు ధర్మాన కళ్యాణి, సురేష్, క్షేత్రసహాయకుడు వరదరాజు తదితరులు పాల్గొన్నారు.

దస్త్రాల నిర్వహణ సరిగా ఉండాలి

పోలాకి: క్షేత్రసహాయకులు విధుల నిర్వహణలో నిబద్ధత పాటించాలని ఏపీవో కె.సీతారాం అన్నారు. ఉపాధిహామీ పథక కార్యాలయ ప్రాంగణంలో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మస్తర్లు, ఎంబుక్స్, ఈ సంవత్సరం నిర్వహించే పనుల వివరాలను అంతర్జాలంలో పాటు దస్త్రాల్లో పొందుపరచాలని సూచించారు. ఈసంవత్సరం రూ.10కోట్ల విలువగల పనులు చేపట్టామని తెలిపారు. సమావేశంలో సిబ్బంది జనార్దనరావు, అమరేష్, కోటేశ్వరరావు, మాధవరావు, లింగన్న శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీదేవి, గాంధీ విగ్రహాల ఆవిష్కరణ

జలుమూరు: కత్తిరివానిపేట పాఠశాల ఆవరణలో దాతల విరాళాలతో ఏర్పాటుచేసిన సరస్వతీదేవి, మహాత్మాగాంధీ విగ్రహాలను ఎంఈవో బమ్మిడి మాధవరావు శనివారం ఆవిష్కరించారు.

సేవాభావం అలవరచుకోండి

జలుమూరు: విద్యార్థి దశలోనే ప్రతిఒక్కరూ విద్యతోపాటు సేవాభావం అలవరచుకోవాలని ప్రిన్సిపాల్ జి.మోహనరావు తెలిపారు. చల్లవానిపేట వంశధార డిగ్రీకళాశాలలో శనివారం నిర్వహించిన జాతీయసేవాపథకం విద్యార్థుల ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సమావేశంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు సీహెచ్ దుర్గాప్రసాద్, వి.కృష్ణారావు పాల్గొన్నారు.

దివ్యదర్శనానికి 160 మంది..

జలుమూరు: మండలం నుంచి ఈనెల 21న 160 మంది భక్తులు దివ్యదర్శనానికి బయలుదేరుతున్నట్లు శ్రీముఖలింగం ఆలయ ఈవో వీవీ సూర్యనారాయణ తెలిపారు.

పాస్‌లు ఇచ్చారు సరే...

- కళాశాల సమయాల్లో రాని ఆర్టీసీ బస్సులు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు
- ఆటోలను ఆశ్రయిస్తున్న వైనం



బస్సు ఎక్కడానికి ఇక్కట్లు పడుతున్న విద్యార్థులు (ఫైల్)

నరసన్నపేట: కళాశాలలు తెరచి రెండు నెలలు పూర్తయ్యింది.. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరికీ ఆర్టీసీ వారు బస్సు పాస్‌లు మంజూరు చేశారు. కానీ కళాశాలలకు వెళ్లి వచ్చే సమయంలో తగినన్ని బస్సులు వేయకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సారవకోట మొదలు చాలా గ్రామాలనుంచి వందలకొలది విద్యార్థులు నరసన్నపేట, చల్లవానిపేట కళాశాలలకు వెళ్తున్నారు. సారవకోట నుంచి నరసన్నపేటకు ఉదయం ఏడున్నరకు ఆర్టీసీ బస్సు వెళ్లిన తరువాత 9 గంటలవరకు బస్సులేదు. దీంతో పాస్ ఉండి కూడా ఆటోలను ఆశ్రయించాల్సి వస్తోందని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. అలాగే శ్రీముఖలింగం, బుడితి నుంచి వచ్చే విద్యార్థుల పరిస్థితి ఆగమ్యగోచరం. బస్సు విడిచి పెడితే కళాశాలకు తెగించి బస్‌టాప్ పైన, పక్కన వేలాడుతూ ప్రయాణిస్తున్నారు. అయినా ఆర్టీసీ అధికారులు పట్టించుకోరు. సాయంత్రం కళాశాలలు విడిచి పెట్టేటప్పుడు ఇదే పరిస్థితి. ఆర్టీసీ అధికారులు స్పందించి విద్యార్థులు ఉదయం కళాశాలలకు వెళ్లే సమయంలోను సాయంత్రం విడిచిపెట్టే సమయంలోను సారవకోట నుంచి నరసన్నపేట వరకు, బుడితి నుంచి నరసన్నపేట వరకు ప్రత్యేక బస్సు వేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

డెయిరీ యూనిట్ల పంపిణీ లోపభూయిష్టం

- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బగ్గు

జలుమూరు: ఎస్సీలకు సబ్సిడీపై అందిస్తున్న డెయిరీ యూనిట్ల పంపిణీలో లోపభూయిష్టత ఉందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. జలుమూరులో రూ.5 లక్షలతో నిర్మించిన పశువైద్య భవనాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎస్సీలకు అందించే డెయిరీ యూనిట్ ధర రూ.60 వేలు కాగా లబ్ధిదారు వాటాగా రూ.15 వేలు చెల్లిస్తే మిగతా రూ.45 వేలు ప్రభుత్వం సబ్సిడీ కింద అందజేస్తున్నట్లు తెలిపారు. అయితే పాడిపశువులను స్థానికంగానో, లేక మనరాష్ట్రంలో కొనుగోలు చేయకుండా తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో ఆవులను కొనుగోలు చేసి లబ్ధిదారులకు అందించడంతో తీవ్రనష్టం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాది ఎస్సీలకు సబ్సిడీపై చూడి పశువుల డైరీయూనిట్లు అందించినపుడు విధివిధానాలు మార్పు చేయాలని పశుసంవర్ధకశాఖ జేడీ మెట్ట వేంకటేశ్వర్లుకు సూచించారు. జేడీ మాట్లాడుతూ జిల్లాలో ఈఏడాది 650 మంది ఎస్సీ లబ్ధిదారులకు సబ్సిడీపై డెయిరీ యూనిట్లు అందించినట్లు తెలిపారు. అయితే తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లోనే ఆవులను కొనుగోలుచేసి లబ్ధిదారులకు అందించినట్లు చెప్పారు. ఎమ్మెల్యే గారి అభిప్రాయాన్ని రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. సమావేశంలో పశుసంవర్ధకశాఖ ఏడీ మంచు కరుణాకరరావు, ఎంపీడీవో పి.వాసుదేవరావు, తహసీల్దారు కె.ప్రవల్లికప్రియ, వ్యవసాయాధికారి విజయభాస్కరరావు, పశువైద్యాధికారి తిరుపతిరావు ఏఎంసీ చైర్మన్ వెలమల చంద్రభూషణరావు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమ అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



పశువుల ఆస్పత్రి భవన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

జలుమూరు: పాడి పరిశ్రమను అభివృద్ధిచేసి రైతులను ఆదుకోవడమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కొనియాడారు. జలుమూరులో నూతనంగా నిర్మించిన పశువుల ఆసుపత్రి భవనాన్ని శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎయిడ్స్ రోగులకు మంజూరైన కాయగూరల యూనిట్లను లబ్ధిదారులకు అందజేశారు. సమావేశంలో పశుసంవర్ధకశాఖ జేడీ మెట్ట వేంకటేశ్వర్లు, టెక్కలి ఏడీ మంచు కరుణాకరరావు, పాతపట్నం ఏడీ మంద లోకనాథం, పశువైద్యాధికారి తిరుపతిరావు, తహసీల్దారు కె.ప్రవల్లికప్రియ, ఎంపీడీవో పి.వాసుదేవరావు, ఏవో డి.విజయభాస్కరరావు, ఏపీఈడబ్ల్యూఐడీసీ డీఈ డీవీవీన్ మూర్తి, ఏఈ నాగభూషణరావు, స్థలదాత నామాన పార్వతీశం, సర్పంచ్ ప్రతినిధి కోన దామోదరరావు, ఏఎంసీ చైర్మన్ వెలమల చంద్రభూషణరావు, జిల్లా తెలుగుదేశం ప్రతినిధి కత్తిరి వెంకటరమణ, తెలుగుదేశం నాయకులు, రాణ గ్రామీణ పశువైద్యాధికారి ఫ్రెడరిక్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నరసన్నపేట: ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే సమయం ఆసన్నమైందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం శనివారం జరిగింది. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషిచేసేలా నాయకులు సమన్వయం చేయాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే బగ్గు లక్ష్మణరావు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాధు కృష్ణారావు, జడ్పీటీసీ సభ్యుడు గొండ రామన్న, శిమ్మ పాపినాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్లు బైరి భాస్కరరావు, వెలమల చంద్రభూషణరావు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బలగ నాగేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్, కిల్లి వేణుగోపాలస్వామి, వరదు రామవరావు, మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, తెలుగు నాగేశ్వరరావు, మేజర్ పంచాయతీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు, చింతు పాపారావు, రోణంకి కృష్ణంనాయుడు పాల్గొన్నారు.

యువతలో నైపుణ్యాలు పెంపొందించేందుకు శిక్షణ

నరసన్నపేట: యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు యువజన సర్వీసు శాఖ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను చేపడుతోందని సెట్‌శ్రీ సీఈవో బీవీ ప్రసాదరావు అన్నారు. స్థానిక డిగ్రీ కళాశాల ప్రాంగణంలో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే నెల 1, 2 తేదీల్లో ఆర్మీ రిక్రూట్‌మెంట్ నిర్వహించనున్న నేపథ్యంలో యువతకు శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణం సమీపంలో రెండు ఎకరాల్లో రూ.5కోట్లు నిధులతో యువజన భవనం నిర్మాణం చేస్తున్నట్లు చెప్పారు.

జంక్షన్ల వద్ద ఎల్ఈడీ వెలుగులు

నరసన్నపేట: స్థానిక జమ్ము జంక్షన్ నుంచి సత్యవరం జంక్షన్ వరకు జాతీయ రహదారిపై ప్రమాదాలు నివారణకు ప్రధాన జంక్షన్ల వద్ద ఎల్ఈడీ వెలుగులను ఏర్పాటు చేస్తున్నట్లు పంచాయతీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు అన్నారు. స్థానిక జమ్ము జంక్షన్ వద్ద శనివారం విద్యుత్ లైట్లను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. జమ్ము, హనుమాన్, కంబకాయి, సత్యవరం జంక్షన్ల వద్ద 4.5లక్షలతో సౌర విద్యుత్ లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు.

లోకనాథం సేవలు చిరస్మరణీయం

జలుమూరు: పశువైద్యాధికారిగా మంద లోకనాథం మండలానికి అందించిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కొనియాడారు. అల్లాడ పశువైద్యాధికారిగా పనిచేస్తూ పదోన్నతిపై పాతపట్నం ఏడీగా బదిలీపై వెళ్లిన మంద లోకనాథంను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ జేడీ మెట్ట వేంకటేశ్వర్లు, టెక్కలి ఏడీ ఎం.కరుణాకరరావు, ఎంపీడీవో పి.వాసుదేవరావు, తహసీల్దారు కె.ప్రవల్లికప్రియ, పశువైద్యాధికారులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

నరసన్నపేట: స్థానిక హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులు ఈనెల 16న బుక్‌చేసిన వారికి, ఈనెల 15న బుక్ చేసిన ఇండియన్ గ్యాస్ వినియోగదారులకు శనివారం గ్యాస్ పంపిణీ చేయనున్నారు.

నరసన్నపేటలో సినిమాలు

శ్రీదేవి - నేనే రాజు.. నేనే మంత్రి
రాజేశ్వరి - లై
శ్రీవెంకటేశ్వర - జయ జానకి నాయక

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

వీరఘట్టం: స్థానిక సబ్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామాలకు ఆదివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు ట్రాన్స్‌కో ఏఈ హరికృష్ణ తెలిపారు. సబ్ స్టేషన్‌లో మెయింటినెన్స్ పనులతో పాటు కడకెళ్ల ఫీడర్ విడదీసే పనులు చేపట్టాల్సి ఉందన్నారు. దీనివల్ల విద్యుత్ సరఫరాలో ఆటంకం కలుగుతుందని, దీన్ని వినియోగ దారులు గమనించాలని సూచించారు.

'చంద్రన్న బీమా'పై అవగాహన ఏదీ?

● సీతంపేట మండల సమావేశంలో సభ్యుల అసంతృప్తి

సీతంపేట: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చంద్రన్న బీమా తదితర పథకాలపై క్షేత్రస్థాయిలో వెలుగు సిబ్బంది అవగాహన కలిగించకపోవడంపై పలువురు సభ్యులు అసంతృప్తి వ్యక్తంచేశారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ఎంపీపీ సవర లక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగు ఏపీఎం ఉషశ్రీ మాట్లాడు తూ.. వెలుగు సంస్థ ద్వారా చేపడుతున్న పలు కార్యక్రమాలను వివరించారు. ఈసందర్భంగా హడ్డ బంగి ఎంపీటీసీ సభ్యులు బిడ్డిక దమయంతినాయుడు, సర్పంచ్‌లు బిడ్డిక హేమలత, జయలక్ష్మి, సాయికుమార్ కలుగజేసుకొని చంద్రన్న బీమాపై గ్రామస్థాయిలో ప్రచారం చేయడంలో అధికారులు విఫలమయ్యారని విమర్శించారు. క్షేత్రస్థాయిలో మహిళా సంఘాలు, వారి కుటుంబ సభ్యుల్లో ఎవరైనా చనిపోతే ప్రభుత్వం ప్రకటించిన రూ.5 లక్షల బీమా కుటుంబ సభ్యులకు అందించే అవకాశం ఉందని, అయితే దానిపై అవగాహన ఎందుకు కలిగించడం లేదని ప్రశ్నించారు. దీనిపై ఏపీఎం స్పందిస్తూ.. చంద్రన్న బీమా పథకం వర్తింపజేసేందుకు అన్నివిధాలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో సభ్యులు శాంతించారు. గడ్డి క్షేత్రాల సాగుకు రైతులు ముందుకు వస్తే వెలుగు ద్వారా అవసరమైన సాయం అందజేస్తామన్నారు. పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు క్షేత్రస్థాయిలో వెలుగు సీసీలు పర్యటించడం లేదని సభ్యులు ఆగ్రహం వ్యక్తంచేశారు. పనిచేయని సీసీలపై చర్యలు తీసు కుంటామని ఏపీఎం హామీ ఇచ్చారు. తహసీల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మీసేవ కేంద్రాల ద్వారా ప్రజలకు అవసరమైన అన్ని రకాల ధ్రువపత్రాలు అందజేస్తున్నామన్నారు. కొండపోడు పట్టాలకు అడంగల్, తదితర ధ్రువపత్రాలు మీసేవ ద్వారా అందడం లేదని పలువురు సభ్యులు ఆయన దృష్టికి తీసుకురాగా కొండపోడు పట్టాలు అందించేందుకు 20 రోజుల నుంచి గ్రామాల్లో ప్రత్యేక సర్వే చేపడుతున్నామని, దానికి అవసరమైన 10 (1) అడంగల్ కాపీలను తయారు చేస్తున్నామని, త్వరలో మీసేవ ద్వారా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.



మండల సమావేశం నిర్వహిస్తున్న ఎంపీపీ లక్ష్మి

విద్యుత్ సమస్యలు పరిష్కారం కావడంలేదు

గిరిజన గ్రామాల్లో విద్యుత్ సమ స్యలు తలెత్తినప్పుడు సిబ్బంది అందుబాటులో లేకపో వడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని మర్రిపాడు, కడగండి సర్పంచ్‌లు బిడ్డిక హేమలత, రాము, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు సవరతోట మొఖలింగం, సవర బావన్న తదితరులు ఏఈ హరిబాబును నిలదీశారు. వర్షాకాలంలో ఎక్కువగా సమ స్యలు తలెత్తుతాయని, సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఏఈ పేర్కొన్నారు. 2006 నుంచి వివిధ దశల్లో నిర్మించిన ఇళ్లకు నేటి వరకు బిల్లులు చెల్లించ లేదని సభ్యులు జయలక్ష్మి, రాము, సాయికుమార్, గేదెల కోటేశ్వరరావు తదిత రులు ప్రశ్నించారు. దీనిపై గృహనిర్మాణశాఖ అధికారి సంగమేశ్వరరావు స్పందిస్తూ... వివిధ పథకాల కింద నిర్మించిన గృహాలకు కొన్నిచోట్ల బిల్లులు చెల్లించకపోవడంతో నిర్మాణాలు నిలిచిపోయాయని చెప్పారు. వాటిని పునర్నిర్మించేందుకు ప్రస్తుత ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. మండలంలో అర్ధంతరంగా నిలిచి పోయిన ఇళ్లకు జియో ట్యాగింగ్ చేసి నిర్మాణాలు వేగవంతం చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్‌డబ్ల్యూ ఎస్ ఏఈ ఎస్ఎస్ఆర్‌మూర్తి మాట్లాడుతూ.. జీవో నెం 12 ప్రకారం ఎస్‌డీపీ నిధుల నుంచి రూ.11.70 కోట్లతో మండలంలో 75 రక్షిత నీటి పథకాల నిర్మాణా నికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కుసిమి పీహెచ్‌సీ వైద్యాధికారి గణపతిరావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించిందన్నారు. సబ్‌సెంటర్ల పరిధిలో పని చేస్తున్న ఏఎన్ఎంల వద్ద ఉన్న ట్యాబ్‌లలో గిరిజనులకు తలెత్తుతున్న ఆరోగ్య సమస్యలను వైద్య ఆరోగ్య శాఖ దృష్టికి తీసుకువస్తారని, వాటిని పరిశీ లించి సమస్యలను పరిష్కరించేందుకు వైద్యశాఖ అధికారులు సిద్ధంగా ఉన్నారన్నారు. సమా వేశంలో జడ్పీటీసీ సభ్యుడు పాలక రాజ బాబు, ఎం పీడీవో రాధాకృష్ణన్, ఐసీడీఎస్ సీడీ పీవో నాగరాణి, ఎంఈవో ఎం. ఆనందరావు, పీఆర్ ఏఈ కల్యాణదుర్గ, కె.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

డీఆర్ డిపోలు సక్రమంగా తెరవడం లేదని, నిత్యావసర సరుకులు అందించేందుకు ఏజెన్సీలో ఎన్ని రోజులు డిపోలు తెరవాల్సి ఉందని హడ్డుబంగి సర్పంచ్ సవర సూర్యారావు, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు సవరతోట మొఖలింగం, సవర సాయికుమార్ ప్రశ్నించారు. దీనిపై తహసీల్దార్ స్పందిస్తూ.. ప్రతి నెల ఒకటవ తేదీ నుంచి 15 వరకు డీఆర్ డిపోల్లో సరుకుల విక్రయించాల్సి ఉందని, ఆ దిశగా చర్యలు చేపడతామన్నారు.

మొక్కలను నాటి సంరక్షించండి

బుక్కూరు (పాలకొండ రూరల్): ప్రతి విద్యార్థి ఒక మొ క్క నాటి దానిని సంర క్షించాలని ఇన్‌చార్జి ఎంపీడీవో ఆర్.తిరుపతి రావు కోరారు. శనివారం బుక్కూ రు, చింతాడ ప్రభుత్వ పాఠశాల ఆవర ణలో మొక్కలు నాటారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ.. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం బి.రమేష్, జి.బానోజీరావు, బీఎల్‌నాయుడు, సూర్యనారాయణ, అటవీ శాఖాధికారులు పాల్గొన్నారు.


పాలకొండలో..

పర్యావరణ పరిరక్షణకు దోహదం


వీరఘట్టంలో...

వీరఘట్టం: పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదం చేస్తాయని, వాటిని నాటి సంర క్షించేందుకు చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ ఏపీవో జి. సత్యనారాయణ అన్నారు. శనివారం బిటివాడ పీహెచ్‌సీ ఆవరణలో 'వనం-మనం' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో వై.శివప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యు డు లింగాల అప్పన్న, గ్రామ కార్యదర్శి రామకృష్ణ, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

రహదారిపై సాగునీటి ప్రవాహం

పాలకొండ టౌన్: పాలకొండలో రహదారిపైనే సాగునీరు ప్రవహిస్తుండడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. తోటపల్లి ఎడమ ప్రధాన కాలువ శివారు ప్రాంత మైన పాలకొండ, వడమకు సాగునీరందించేందుకు వీలుగా బ్రిటీష్‌కాలంలో అండర్ టర్నల్ ఏర్పాటు చేశారు. అది కొంతకాలంగా పూడికలతో నిండిపోవడంతో కాలువల నుంచి వచ్చే సాగునీటితోపాటు వరదనీరు ప్రధాన రహ దారిపైకి వస్తుండడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురౌతున్నారు. దీనివల్ల రోడ్డు పాడవుతోంది. అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పలువురు పట్టణ ప్రజలు కోరుతున్నారు.


ఏలాం జంక్షన్ వద్ద రహదారిపై ప్రవహిస్తున్న సాగునీరు

పశుగ్రాస క్షేత్రాల అభివృద్ధికి చర్యలు

జీవనోపాధి డీపీఎం రవికుమార్

వీరఘట్టం: జిల్లాలో పశుగ్రాస క్షేత్రాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెలుగు జీవనోపాధి శాఖ డీపీఎం రవికుమార్ పేర్కొన్నారు. స్థాని క వెలుగు కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ.. పశుసంవర్ధకశాఖ సహకారంతో చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా రైతుల నుంచి భూములు లీజుకు తీసుకుంటామన్నారు. కనీసం ఎకరా విస్తీర్ణంతో పాటు నీటి వసతి సౌకర్యం ఉండాలన్నారు. ఈ భూముల యజమాను లకు ఎకరా ఒక్కంటికి ఏడాదికి రూ.18 వేలు వంతున రెండు దఫాలు చెల్లించడం జరుగుతుందన్నారు. పశుగ్రాసం పెంచే దుకు ముందుకు వచ్చిన వారికి భూమిని ఉచితంగా అందించడంతో పాటు ఖర్చుల నిమిత్తం రుణం కింద ఎకరాకు రూ.77 వేలు ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. ఈ గ్రాసం ఎకరాకు లక్ష కిలోల వంతున పెరుగుతుందని, దీన్ని కిలో రూపాయికి విక్రయిస్తే లక్ష రూపాయల ఆదాయం సమకూరుతుందన్నారు. జిల్లాలో 1,686 ఎకరాలు లీజుకు తీసుకునేందుకు గుర్తించామని, ఇప్పటి వరకు 985 ఎకరాలకు పరిపాలనా ఆమోదం లభించిందన్నారు.

మహిళా హక్కుల కోసం పనిచేయండి

పాలకొండ రూరల్: ప్రభుత్వాలు మహిళల హక్కుల పురోగతి కోసం పనిచేయాలని బెజ్జిపురం యూత్‌క్లబ్ డైరెక్టర్ ఎం.ప్రసాదరావు అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జండర్ రెస్పాన్సివ్ గవర్నెన్స్‌పై పాలకొండ, భామిని, సీతంపేట, వీరఘట్టం మండలాల ఎంఎంఎస్ సభ్యులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, సీఆర్పీ లు, ఎంపీటీసీ సభ్యులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న జండర్ సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. రిసోర్స్‌పర్సన్ పద్మ మాట్లాడుతూ మహిళల రాజకీయ భాగస్వామ్యం, మహిళా సాధికారిత తదితర హక్కులపై వివరించారు. రాజకీయ రంగంలో మహిళలను చైతన్యవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో రమణమూర్తి, స్వీప్ ఎన్జీవో శశిభూషణ్‌చౌదరి, సన్యాసప్పారావు, అర్చన తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పనిచేయని సిబ్బందిపై చర్యలు

● ఐటీడీఏ పీవో శివశంకర్

సీతంపేట: క్షేత్రస్థాయిలో సక్రమంగా పనిచేయని సిబ్బందిపై చర్యలు తప్పవని ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్ హెచ్చరించారు. శనివారం సమావేశ మందిరంలో ఐటీ డీఏ పరిధిలోని వెలుగు ఏపీడీలు, వెలుగు ఏపీఎంలు, సీసీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదరిక నిర్మూలనకు వెలుగు సంస్థ ద్వారా చేపడుతున్న వివిధ ఆర్థిక చేయూత కార్యక్రమాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడంలో సిబ్బంది విఫలమయ్యారన్నారు. క్షేత్రస్థాయిలో తాను సం దర్శించినపుడు వెలుగు సిబ్బంది పనితీరును గమనిస్తున్నానన్నారు. హార్టికల్చర్‌లో ఎవెన్యూ ప్లాంటేషన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వర్షాకాలంలోనే మొక్కలు నాటితే ఆ మొక్కలు వాడిపోకుండా ఉంటాయన్నారు. బ్యాంకుల్లో తీసుకున్న రుణా లపై అవగాహన కల్పించాలని, వాటిని సకాలంలో చెల్లించే విధంగా చర్యలు తీసుకో వాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యాలను చేరుకోకపోవడంపై పీవో అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి మండలంలో ప్రయోగాత్మకంగా గడ్డి క్షేత్రాలను మూడు ఎకరాల్లో సాగు చేసేవిధంగా రైతుల్లో చైతన్యం చేయాలని సూచించారు. సమావేశంలో వెలుగు ఏపీడీ విజయ్‌కుమార్, ఏపీజీవీబీ ఆర్ఎం రామారావు, వెలుగు ఏపీఎంలు, డీపీఎంలు, సీసీలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో

పక్కాగా 'గిరి అనురాగహస్తం' అమలు చేయండి

గిరి అనురాగహస్తం పథకాన్ని క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేయాలి పీవో ఎల్.శివశంకర్ ఆదేశించారు. శనివారం సమావేశ మందిరంలో వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గిరి అనురాగ హస్తం పథకం కింద చికిత్సల నిమిత్తం ప్రతి నెల రెండో మంగళవారం ఆసుపత్రులకు వచ్చే రోగులకు చికిత్సలు అందించాలన్నారు. క్షయవ్యాధిగ్రస్తులకు ప్రత్యేక పౌష్టికాహారం అందించాలన్నారు. ప్రసవాల నిమిత్తం గర్భిణికి సహాయకులుగా వచ్చే వారికి మూడు రోజుల పాటు భోజనం ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో అడిషనల్ డీఎంహెచ్‌వో కామేశ్వరరావు, డిప్యూటీ డీఎంహెచ్‌వో ఈఎన్‌వీ నరేష్ కుమార్, వైద్యాధికారులు పాల్గొన్నారు.


హాజరైన వైద్యాధికారులు